సాహితీ ... (వారం నుంచి)
ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల
ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ
పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో
ఒక పూర్తి పేజీ



తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
రాజమహేంద్రవరం : fb.com/vaartha
Published from Rajahmundry, Vijayawada, Hyderabad, Visakhapatnam, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem,Srikakulam
6-6-2024 గురువారం సంపుటి: 30 సంచిక: 127 పేజీలు: 12 వెల: 6.50


సిఎం పదవికి నవీన్ పట్నాయక్ రాజీనామా

సిక్కిం కొత్త సిఎంగా ప్రేమ్‌సింగ్ తమాంగ్

5లో

# మోడీకే మద్దతు

## ఎన్‌డిఎ మిత్రపక్షాల భేటీలో లిఖితపూర్వక మద్దతు తెలిపిన నేతలు

**హాజరైన చంద్రబాబు, నితీశ్ కుమార్, షిండే, పవన్ మరికొందరు**

**రాష్ట్రపతిని కలిసి లేఖ ఇచ్చేందుకు నిర్ణయం**

**ప్రధాని పదవికి రాజీనామా చేసిన మోడీ**



బుధవారం ఎన్డీఎ మిత్రపక్షాల సమావేశంలో ప్రధాని మోడీ, చంద్రబాబు

**న్యూఢిల్లీ, జూన్ 5:** ఎన్డీయే ప్రభుత్వం ఏర్పాటుకు ఆహ్వానించాలని కోరుతూ రాష్ట్రపతి ద్రౌపది ముర్మును కలిసి లేఖను ఇవ్వాలని ఎన్డీయే మిత్రపక్షాలు నిర్ణయించాయి. బుధవారం ప్రధానిమోడీ నివాసంలో జరిగిన ఎన్డీయే పక్షాల సమావేశంలో ఎన్నికలఫలితాలపై సమీక్ష నిర్వహించారు. కాగా ఇదే సమావేశంలో ఆంధ్రప్రదేశ్‌నుంచి హాజరయిన టిడిపి అధ్యక్షుడు చంద్రబాబు ప్రధానిమోడీకి లిఖితపూర్వకంగా మద్దతు తెలుపుతూ లేఖ అందచేసారు. అలాగే బీహార్‌నుంచి జెడియు నేత నితీష్‌కుమార్ కూడా ఇదేవిధంగా ప్రధానిమోడీకి లేఖను అందచేసారు. దీనితో శుక్రవారం రాష్ట్రపతి ముర్మును కలిసి ప్రభుత్వం ఏర్పాటుకు ఆహ్వానించాల్సిందిగా ఎన్డీయేమిత్రపక్షాల ప్రజాప్రతినిధులతో కలిసి వెళ్లి విజ్ఞప్తి చేసేందుకు నిర్ణయించారు. ఈనెల 8వ తేదీ కర్తవ్యపథ్‌లో ప్రధాని మోడీ ప్రమాణ స్వీకారంచేయాలని, అంతకుముందు బిజెపి, ఎన్డీయే కూటమి పార్టీలనుంచి గెలిచిన ఎంపిలతో మరోసారి సమావేశం కావాలని నిర్ణయించారు. బిజెపి విక్టరీకి తోడు ఇతర మిత్రపక్షాలనుంచి మద్దతు కూడా ఉండటంతో నరేంద్రమోడీని ప్రధాని అభ్యర్థిగా ఎంపికచేస్తూ మిత్రపక్షాలు కూడా లేఖలు ఇచ్చాయి. బిజెపికి చెందిన సీనియర్ నాయకులతోపాటు ఎన్డీయేలోని టాప్ నాయకులు కూడా >>2

# పాలకులం కాదు.. సేవకులం

## అదే మా విధానం..



**కూటమికి పట్టంకట్టిన ప్రజలకు శిరసు వంచి నమస్కరిస్తున్నా**

**మాకు ఇచ్చింది అధికారం కాదు.. ఉన్నతమైన బాధ్యత**

**పాలకుడు ఎలా ఉండకూడదో జగన్ ఒక కేస్ స్టడీ**

**ఎన్డీయేతోనే ఉన్నాం, ఉంటాం**

**మీడియాతో టిడిపి జాతీయ అధ్యక్షుడు చంద్రబాబు**

**అమరావతి, జూన్ 5, ప్రభాతవార్త ప్రతినిధి:** సార్వత్రిక ఎన్నికల్లో టిడిపి-జనసేన-బిజెపి కూటమికి ఘన విజయాన్ని అందించిన రాష్ట్ర ప్రజలకు శిరసువంచి నమస్కరిస్తున్నాని టిడిపి జాతీయ అధ్యక్షుడు చంద్రబాబునాయుడు అన్నారు. 'ప్రజలు గెలవాలి... రాష్ట్రం నిలవాలి' అనే మా పిలుపునందుకున్నప్రజలు అనూహ్య మద్దతిచ్చారని చెప్పారు. కూటమి నేతలు, కార్యకర్తల సమష్టి కృషివల్లే ఈవిజయం దక్కిందని చంద్రబాబు పేర్కొన్నారు. కూటమి విజయం అనంతరం తొలిసారిగా బుధవారం ఉండవల్లిలోని తన నివాసంలో చంద్రబాబు మీడియాతో మాట్లాడారు. ప్రజలు ఇచ్చింది అధికారం మాత్రమే కాదని, ఇది ఒక ఉన్నతమైన బాధ్యత అని స్పష్టం చేశారు. నా సుదీర్ఘ రాజకీయ యాత్రలో వైఎస్సార్సీ లాంటి ప్రభుత్వాన్ని ఎపుడూ చూడలేదని, అన్నిరంగాలు , ప్రజాస్వామ్య వ్యవస్థలన్నింటినీ జగన్ నిర్వీరనయంచేశారన్నారు. మా ధ్యేయం ఒక్కటే ప్రజలు గెలవాలి.. రాష్ట్రం నిలబడాలి అని అన్నారు. ఎన్ని త్యాగాలు చేసేనా భవిషనయత్ తరాల కోసం ముందుకెళ్లాలని నిర్ణయించుకున్నామని తెలిపారు. నేను ఇప్పటికి 10 ఎన్నికలు చూశానని, ఎన్నో సమీక్షలు నిర్వహించి ఎన్నికలకు వెళ్లామని తెలిపారు. భూమ్మీద ఎవరూ శాశ్వతం కాదని, దేశం, ప్రజాస్వామ్యం, పార్టీలు శాశ్వతం అని అన్నారు. పంథాలేని పార్టీలు ఎన్నోకనుమరుగు అయ్యాయని తెలిపారు. ఈ తీర్పుతో రాష్ట్రంలో అందరికీ స్వాతంత్ర్యం వచ్చిందని వ్యాఖ్యానించారు.

**పొట్టకూటి కోసం పక్కరాష్ట్రాలకు వెళ్లిన వారూ..వచ్చి ఓట్లేశారు:**

ఇంతటి చారిత్రాత్మక ఎన్నికలు నా జీవితంలో చూడలేదన్నారు. ఈఎన్నికల్లో ఎక్కడో విదేశాల్లో ఉండే వ్యక్తులు లక్షలు ఖర్చుపెట్టుకుని వచ్చి మరీ ఓటు వేశారని అన్నారు. >>2

# మంత్రుల పేషీలన్నీ జిఏడి స్వాధీనం

**విజయవాడ,జూన్5,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీ సచివాలయ పరిధిలోని మంత్రుల పేషీలన్నింటి సాధారణ పరిపాలనా విభాగం (జిఏడి) స్వాధీనం చేసుకుంది.ఆయా కార్యాలయాల వద్ద పేర్లులన్నింటిని మార్చివేసింది.నేమ్ బోర్డులను తీసివేసింది. ఇప్పటికే వీటిని ఖాళీ చేయాలని,అధికృత సమాచారం లేకుండా ఏ వస్తువు తరలించకూడదని జిఏడి ప్రకటించింది. ఈ క్రమంలో త్వరలో కొత్త ప్రభుత్వం ఏర్పడుతుండగా జిఏడి ఈ నిర్ణయం తీసుకుంది. ఇక గత ప్రభుత్వంలో మంత్రులకు కేటాయించిన భవనాలు ఖాళీచేయాలని ఆదేశించింది.

**ఐటీ కమ్యూనికేషన్ విభాగంలో ప్రత్యేక సోదాలు**

పోలీసు అధికారులు తనిఖీలు, డేటా బయటికి వెళ్లకుండా ప్రత్యేక సోదాలు, ఎస్పీ ప్రకాష్, డిఎస్పి అశోక్ ఆధ్వర్యంలో సోదాలు జరుగుతున్నాయి.పలు అభియోగాలు, అనుమానాల నడుమ ఈ సోదాలను జరుగుతున్నాయంటున్నారు. ప్రభుత్వ పాలనా విధానాలకు సంబంధించి డేటా చోరీ తదితరంశాలు తలెత్త కుండా ఆయావిభాగాల సమక్షంలో ఈతనిఖీలు జరుగుతున్నాయి. ప్రతి అంశాన్ని పోలీసులు క్షుణంగా పరిశీలిస్తూ ఈ తనిఖీలు సాగిస్తున్నారు

**రెవెన్యూ శాఖలో కీలక డాక్యుమెంట్లు ప్రాసెస్ చేయవద్దు**

రెవెన్యూశాఖ పరిధిలోని కీలకమైన డాక్యుమెంట్లును ప్రాసెస్ చేయవద్దని ఆ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రజత్ బార్గవ ఆదేశాలు జారీ చేసారు.రెవెన్యూ మంత్రి పెషీలోని రికార్డులు,డాక్యుమెంట్లును జాగ్రత్త పరచాలని సిబ్బందికి సూచించారు. కాంట్రాక్టర్లుకు నిధుల విడుదల, భూ కేటాయింపు. నిలిపివేయాలని ఆదేశించారు. బదిలీలు, సెలవులపై కుడా నిర్ణయాలు తీసుకోవద్దని స్పష్టం చేసారు.

# ఆ అధికారుల గుండెల్లో గుబులు

**పరిధికి మించిన విధులు నిర్వహించి భవిష్యత్తుపై ఆందోళన చెందుతున్నవారు**

**విపక్ష నేతలపై థర్డ్ డిగ్రీని ప్రయోగించిన వారు కొందరు**

**దిక్కుతోచని స్థితిలో మరికొందరు**




**ప్రభాతవార్త / న్యూస్ నెట్‌వర్క్**

వైఎస్ జగన్మోహన్‌రెడ్డి హయాంలో ఆయన మెప్పుకోసం పరిధికి మించి దిగజారి విధులు నిర్వహించిన కొందరు అధికారులు ప్రస్తుతం తమ భవిష్యత్తుపై ఆందోళన చెందుతున్నారు. ముఖ్యంగా ఐపిఎస్, ఐఎఎస్ అధికారులు కొందరు హోదాను మరిచి నిబంధనలు పక్కన పెట్టి వ్యవహరించారు. అరెస్ట్‌ల విషయంలోను, అక్రమంగా నిర్భంధించడం, ఇష్టారాజ్యంగా కేసులు నమోదు చేయడం ద్వారా తమ అతి విశ్వాసాన్ని ప్రకటించే ప్రయత్నం చేశారు. కొందరు ప్రతిపక్ష నేతలపై థర్డ్ డిగ్రీని కూడా ప్రయోగించి వేధింపులకు గురి చేశారు. ప్రస్తుతం పరిస్థితులు తారుమారు అయ్యాయి. తాము వేధించిన వారు ప్రస్తుతం అధికారంలోకి వచ్చారు. కొందరు ఐఎఎస్‌లు కూడా ఇదే విధంగా వ్యవహరించారు. ఏకపక్షంగా ఫైళ్లను తయారుచేశారు. ఇది అన్యాయం అని తెలిసినా పట్టించుకోకుండా ప్రభుత్వం ముందు దాసోహం అన్నట్లు ప్రవర్తించారు.

ప్రస్తుతం ఉండి నుంచి ఎంపికైన రఘురామకృష్ణంరాజును అరెస్ట్ చేసే సమయంలో ఏమాత్రం దయాదాక్షిణ్యం లేకుండా థర్డ్ డిగ్రీని ప్రయోగించారు. రకరకాలుగా హింసించారు. అచ్చెనాయుడిని ఒక కేసులో అరెస్ట్ చేయడానికి ఆయన ఇంటికి తెల్లవారుజామున నాలుగు గంటలకు భారీగా పోలీసులను మోహరింపచేశారు. గోడలు దూకి ఆయన ఇంట్లోకి ప్రవేశించారు. కనీసం కాలకృత్యాలు తీర్చుకుంటానన్న పట్టించుకోకుండా లాక్కెళ్లారు. ముందు రోజే శస్త్రచికిత్స చేసుకున్న అచ్చెనాయుడు తుని సమీపంలోకి వచ్చే సరికి రక్తస్రావం అయితే అక్కడి ప్రభుత్వ ఆసుపత్రిలో మళ్లీ డ్రెస్సింగ్ చేసి తీసుకువచ్చారు. చంద్రబాబునాయుడిని కర్నూలు జిల్లాలో అరెస్ట్ చేసిన సమయంలో పోలీసులు ఏకపక్షంగా వ్యవహరించారు. బస్సులో విశ్రాంతి తీసుకుంటున్న ఆయనను అర్థరాత్రి అరెస్ట్ చేసి తరలించేందుకు సిద్దపడ్డారు. కనీసం తనను ఎందుకు అరెస్ట్ చేస్తున్నారో చెప్పాలని కోరినా ఏమాత్రం పట్టించుకోకుండా సుమారు 12 గంటల పాటు ఆయనను పోలీసు జీపులో ఎక్కించుకుని విజయవాడకు తరలించారు. తెలుగుదేశం పార్టీ నాయకులు పట్టాభి విషయంలో కూడా ఇదే విధమైన చేదు అనుభవం ఎదురైంది. అప్పటి ఎస్పీ ఆయనను పోలీసు స్టేషన్‌కు తరలించాలని ఆదేశించి రాత్రంతా థర్డ్ డిగ్రీని ఉపయోగించారు. ప్రస్తుతం తెలుగుదేశం పార్టీ విజయం సాధించడంతోనే పట్టాభి బుధవారం ఉదయం ఆయన ఇంటికి వెళ్లారు. శాలువా, మిఠాయిలు, పూల బొకేతో వెళ్లి ఆయనను కలిసేందుకు ప్రయత్నించారు. తనకుచేసిన పోలీసు ట్రీట్‌మెంటు మరవలేకపోతున్నానని చెప్పాలని ఆయన అక్కడికి వెళ్లారు. అయితే ఆయన ఇంట్లో లేకపోవడంతో భద్రతా సిబ్బందికి పూలబొకే, శాలువ ఇచ్చి తాను మళ్లీ వచ్చి కలుస్తానని చెప్పండని తిరిగి వచ్చారు.

అయితే తాను పోలీసులు తనకు ఇచ్చిన స్థాయిలో ట్రీట్‌మెంటు అయితే ఇవ్వనని కూడా ఎస్పీకి చెప్పాలని భద్రత సిబ్బందితో అన్నారు. పల్నాడులో పిన్నమనేని దాడి సమయంలో కూడా పోలీసులు ఏకపక్షంగా వ్యవహరించారన్న ఆరోపణలు ఉన్నాయి. తిరుపతిలో నాని విషయంలో కూడా ఇదే వైఖరిని పోలీసులు అవలంభించారు. దాడి చేసిన వారిపై కనీసం కేసులు కూడా పెట్టలేదు. ఈ ఘటనలపై ఎన్నికల కమీషన్ స్పంధించి ఆయా పోలీసు అధికారులను బదిలీ చేయడమే కాకుండా ఎస్పీలను సస్పెండ్ కూడా చేసింది. ఇక రెవెన్యూ శాఖలో బాధ్యతాయుతంగా వ్యవహరించాల్సిన సీనియర్ ఐఎఎస్ అధికారులు కూడా ఏకపక్షంగా వ్యవహరించిన తీరు తెలుగుదేశం వర్గాలు మరచిపోలేక పోతున్నాయి. ఏకంగా రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి జవహర్‌రెడ్డిపైనే పార్టీ నేతలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఎన్నికల కమిషన్ జోక్యం చేసుకుని కొందరు >>2

# ఎన్నికల తుది ఫలితాలు

**విజయవాడ,జూన్5, ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీ అసెంబ్లీ ఎన్నికల ఫలితాలపై పూర్తి స్పష్టత వచ్చింది. ఈ ఎన్నికల్లో 175 అసెంబ్లీ స్థానాల్లో ఏ పార్టీకి ఎన్ని సీట్లు అన్నదానిపై ఎన్నికల సంఘం అధికారికంగా బుధవారం ప్రకటన చేసింది. ఎన్డీయే కూటమిలోని టిడిపి 144 సీట్లలో పోటీ చేసి 135 స్థానాల్లో గెలిచింది. జనసేన 21 స్థానాల్లో పోటీ చేయగా 21 సీట్లను కైవసం చేసుకుంది. ఇక, బిజెపి 10 సీట్లలో పోటీ చేయగా..8 చోట్ల గెలుపొందింది. గత ఎన్నికల్లో 151 సీట్లు గెలిచిన వైకాంగ్రెస్ పార్టీ ఈసారి 11 సీట్లకే పరిమితమైంది. మొత్తం 175 అసెంబ్లీ స్థానాలకుగాను ఎన్డీఏ కూటమి 164 సీట్ల అఖండ మెజారిటీతో అధికారాన్ని దక్కించుకుంది. వైకాంగ్రెస్‌పార్టీ గెలిచిన అసెంబ్లీ స్థానాలు పులివెందుల - జగన్, పుంగనూరు-పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, బద్వేల్- దాసరి సుధ, మంత్రాలయం- బాలనాగిరెడ్డి, ఆలూరు- బూసినే విరూపాక్షి, దర్శి- శివప్రసాద్, యర్రగొండపాలెం - తాటిపర్తి చంద్రశేఖర్, అరకు-రేగం మత్స్యలింగం, పాడేరు - మత్స్యరాస విశేశ్వర రాజు, రాజంపేట - ఆకేపాటి అమర్‌నాథ్ రెడ్డి, తంబళ్లపల్లి- పెద్దిరెడ్డి ద్వారకానాథ్‌రెడ్డి. పార్లమెంట్ తుది ఫలితాలు గమనిస్తే 25 పార్లమెంట్ నియోజక వర్గాలకుగానే టిడిపి 16, వైకాంగ్రెస్ పార్టీ >>2



బుధవారం ఖర్గే నివాసంలో జరిగిన ఇండియా కూటమి నేతల సమావేశం

# చెల్లని బిజెపి

**ఈ ఎన్నికలు మోడీకి రాజకీయ పరాజయమే**

**రాజ్యాంగ పరిరక్షణకు అన్ని పార్టీలు కలిసి రావాలి**

**ఇండియా కూటమి భేటీలో మల్లికార్జున్ ఖర్గే**

**హాజరైనవారిలో సోనియా గాంధీ, రాహుల్, స్టాలిన్**

**న్యూఢిల్లీ, జూన్ 5:** సార్వత్రిక ఎన్నికల్లో బిజెపి ప్రచారంచేసిన అబ్‌కీబార్ చార్‌సౌపార్ నినాదం చెల్లుబాటుకాలేదని, ప్రజలు మోడీని ఆయన ప్రభుత్వాన్ని కూడా పెద్ద పెట్టున తిరస్కరించారని ఎఐసిసి అధ్యక్షుడు మల్లిఖార్జున్‌ఖర్గే అన్నారు. రాజ్యాంగపరిరక్షణకు ఇండియా కూటమి చేస్తున్న పోరాటంలో ఇతర రాజకీయ పార్టీలు కూడా వచ్చి చేరాలని, కూటమిలో భాగస్వాములయి రాజ్యాంగ సవరణను అడ్డుకోవాలని పిలుపునిచ్చారు. సార్వత్రిక ఎన్నికలు ఒక విధంగా రాజకీయంగా మోడీ ఓటమి పాలయినట్లేనని, నైతికంగా ఓటమిని అంగీకరించాలని ఆయన సూచించారు. ఎన్డీయేకు ధీటుగా పార్లమెంటులో ప్రజల పక్షాన నిలిచి బలమైన వాణిని వినిపించేందుకు ఇండియా కూటమి కంకణబద్ధులై ఉందని అందుకు నిదర్శనం కూటమి ఆధ్వర్యంలో గెలిచిన స్థానాలేనని అన్నారు.

ఈతీర్పు మోడీకి వ్యతిరేకంగా వచ్చిందేనని ఆయన తరహా రాజకీయాలనుప్రజలు అంగీకరించలేదని అన్నారు. వ్యక్తిగతంగా ఆయనకు ఎంతో రాజకీయ నష్టమని ఖర్గే అన్నారు. ఈ ఎన్నికల్లో మోడీ నైతికంగా ఓడినట్లేనని అన్నారు. ప్రజల ఆలోచనను సైతం మళ్లించే యత్నాలను ఓటర్లు అంగీకరించలేదన్నారు. ఎన్నికల్లో ఇండియా కూటమి భాగస్వామ్య పార్టీలు సమిష్టిగా పోరాటంచేసి గెలిచాయని భాగస్వామ్య పార్టీలను అభినందించారు. కాంగ్రెస్ పార్లమెంటరీపార్టీచైర్‌పర్సన్ సోనియా గాంధీ, రాహుల్; ప్రియాంక >>2



# పేరు మార్చుకున్న ముద్రగడ

**సవాల్‌ను అమలు చేసిన నేత**

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, కిర్లంపూడి / గండేపల్లి, జూన్ 5, ప్రభాతవార్త :** గతంలో పవన్ కల్యాణ్ గురించి ఒక సవాల్ విసిరానండీ. పిఠాపురంలో ఓడించి పంపుతాం.. ఓడించకపోతే నాపేరు పద్మనాభరెడ్డిగా మార్చుకుంటానని చెప్పడం జరిగిందని.. నేను ఓటమి చెందాను అన్నమాట ప్రకారంగా నాపేరు పద్మనాభరెడ్డిగా మార్చమని చెప్పేసేసి గెజిట్ అప్లికేషన్ పెట్టుకుంటున్నానని మాజీ మంత్రి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు ముద్రగడ పద్మ >>2

# 'కూటమి' విజయంతో నిరసనదీక్షల ముగింపు

**ఐదేళ్లుగా వివిధ ప్రాంతాల రైతుల నిరసన దీక్షలు**

**ఉవ్వెత్తున ఎగసిన మహిళా రైతుల ఉద్యమం**

**రాష్ట్ర చరిత్రలో మహోద్యమం... 'సేవ్ అమరావతి'**

**ఉద్యమం అణచివేతకు గడిచిన ప్రభుత్వం తీవ్ర యత్నం**




అమరావతిలో జరిగిన రైతుదీక్షలో పాల్గొన్న మహిళా రైతులు (ఫైల్)

**అమరావతి, జూన్ 5, ప్రభాతవార్త:** అయిదేళ్లుగా 'సేవ్ అమరావతి, సేవ్ ఆంధ్రప్రదేశ్' నినాదాలతో రైతులు చేపట్టిన మహాఉద్యమం ఎన్నికల్లో 'కూటమి' విజయంతో చల్లబడనుంది. పలు దీక్షా శిబిరాలను ఎత్తివేస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. అప్పట్లో సిఎం జగన్ మూడు రాజధానుల ప్రకటన చేయటంతో అమరావతి రైతులు ఉద్యమం చేపట్టిన సంగతి తెలిసిందే.

అప్పటి నుంచి అమరావతి గ్రామాల్లో దీక్షాశిబిరాలు కొనసాగుతూనేఉన్నాయి. కాగా, తాజా ఎన్నికల ఫలితాల్లో టిడిపి కూటమి విజయంతో అమరావతికి ఉజ్వల భవిష్యత్ రానుందని అమరావతి పరిరక్షణ సమితి భావిస్తూ, ఆందోళన, నిరసన శిబిరాలను ఎత్తివేయబోతున్నారు. ఇదిలాఉండగా, రాష్ట్రానికి ఒకటే రాజధాని అదే అమరావతి.. ప్రజారాజధాని >>2

# చరిత్ర సృష్టించిన వంశీ కృష్ణ శ్రీనివాస్

**వైఎస్సార్సీ ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్‌పై 64,594 మెజారిటీ**

**70.24 ఓట్ల శాతంతో రాష్ట్రంలో ప్రథమ స్థానం**

6లో



బుధవారం ఎన్డీఏ మిత్రపక్షాల సమావేశంలో పాల్గొన్న ప్రధాని మోడీ, జెపి నడ్డా, రాజ్‌నాథ్, అమిత్‌షా, చంద్రబాబు, నితీశ్, షిండే, పవన్, తదితరులు

# మోడీకే మద్దతు

>> రాష్ట్రపతిద్రౌపది ముర్మును కలిసి లేఖ ఇవ్వాలని భేటీలో నిర్ణయించారు. ప్రధాని మోడీతోపాటు హోంమంత్రి అమిత్‌షా, పార్టీ అధ్యక్షుడు జెపినడ్డా ఇతర మిత్రపక్షాల సీనియర్ నాయకులు టిడిపి అధ్యక్షుడు ఎన్ చంద్రబాబునాయుడు, జనతాదళ్ యునైటెడ్ అధ్యక్షుడు నితీష్‌కుమార్‌లు ఈ బృందంలో ఉంటారని నిర్ణయించారు. ఆంధ్రప్రదేశ్‌లో చంద్రబాబునాయుడు టిడిపి 16లోక్‌సభ స్థానాలు గెలుచుకున్నాయి. అలాగే నితీష్ కుమార్ జెడియు 12 స్థానాలు గెలిచింది. ఈ మొత్తం 28 స్థానాలు ఇపుడు మోడీకి కీలకం కానున్నాయి. ఇండియా కూటమి కూడా వీరిద్దరికీ గేలం వేస్తున్నదన్న అంచనాలతో ఎన్డీయే కూటమి నేతలు ఇపుడు వీరిద్దరిపైనా ఫోకస్ పెట్టారు. అందులోనూ ఈ ఇద్దరు నాయకులు సంకీర్ణ రాజకీయాలు నెరపడంలో అందెవేసిన వారు కావడంతో ఎన్డీయే కూడా వీరికి ప్రాధాన్యం ఇస్తున్నదని అంచనా. దీనితోడు సమావేశంలో ప్రధానిమోడీ పక్కనే చంద్రబాబు, జెడియు నేత నితీశ్‌కుమార్‌లు ఆశీనులు కావడం కూడా ఎన్డీయే శ్రేణుల్లో చర్చనీయాంశంగా మారింది. సమావేశంలో వీరు ప్రత్యేక హోదా డిమాండ్‌తోపాటు గోదావరి ప్రాజెక్టుకు నిధులు, అలాగే కేంద్రకేబినెట్‌లో తమకు తగినంత ప్రాతినిధ్యం కోరనున్నట్లు సమాచారం. అదే అయితేఎన్డీయే కూడా వీరి డిమాండ్లను సునాయాసంగానే పరిగణనలోనికి తీసుకుంటుందని బిజెపి నేతలు చెపుతున్నారు. ఇక ఎన్డీయే సమావేశంలో పార్టీపరంగా జయాపజయాలపై బిజెపి అధ్యక్షుడు వివరించారు. మూడోసారి ఎన్డీయే ప్రభుత్వం ఏర్పాటుకావడం ప్రపంచ దేశాల ప్రజాస్వామ్య చరిత్రలో రికార్డు అని అన్నారు.

**రాష్ట్రపతిని కలిసిన మోడీ**

అంతకుముందు బుధవారం ప్రధానిమోడీ రాష్ట్రపతి ద్రౌపది ముర్ముని కలిసి ప్రభుత్వాన్ని రద్దుచేస్తున్నట్లు లేఖను ఇచ్చారు.తన రాజీనామాతోపాటు కేబినెట్ రద్దు అంశం కూడా ఆయన వివరించారు. కొత్తప్రభుత్వం ఏర్పాటయ్యేంతవరకూ ఆపద్ధర్మ ప్రధానిగా కొనసాగాలని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఈసందర్భంగా ప్రధానిని కోరారు. ఉదయమే చివరిసారికేబినెట్ సమావేశం నిర్వహించారు. పార్టీ పనితీరుపై కొందరు నేతలతో ఆయన చర్చించారు. గతం కంటేమెజార్టీ తగ్గడంపైనా కేబినెట్‌లోచర్చకు వచ్చిందని సమాచారం. గెలుపు ఓటములు రాజకీయాల్లో సర్వసాధారణమని, జయాపజయాలు బేరీజువేసుకుంటూ ముందుకుపోదామని ప్రధానిమోడీ సందర్భంగా తన కేబినెట్ సహచరులతో అన్నట్లు తెలిసింది. గడచిన పదేళ్లుగా మనం ఎన్నో మంచిపనులుచేసామని, అదే తీరు, అదేఅభివృద్ధి పథంతో మళ్లీముందుకు పోదామని కేబినెట్ సహచరులకు మోడీ సూచించినట్లు సమాచారం.

# తుది ఫలితాలు

>> 4, బిజెపి 3, జనసేన 2 సీట్లను కైవసం చేసుకున్నాయి. గత ఎన్నికల్లో 22 సీట్లు గెలుచుకున్న వైకాంగ్రెస్ ఈ సారి కూటమి ప్రభంజనంలో కొట్టుకుపోయింది. కడప, రాజంపేట, తిరుపతి, అరకు లోక్‌సభ నియోజక వర్గాల్లో మాత్రమే వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ గెలుపొందింది.అరకు - గుమ్మ తనుజా రాణి, కడప - వైఎస్ అవినాశ్ రెడ్డి, తిరుపతి - గురుమూర్తి, రాజంపేట - మిథున్ రెడ్డి. టిడిపి ఎంపీ అభ్యర్థులుశ్రీకాకుళం - రామ్మోహన్ నాయుడు, విజయనగరం - అప్పలనాయుడు కలిశెట్టి, విశాఖ-శ్రీ భరత్, అమలాపురం - హరీశ్, ఏలూరు - పుట్టా మహేశ్ కుమార్, విజయవాడ - కేశినేని చిన్ని, గుంటూరు - పెమ్మసాని చంద్రశేఖర్, నరసరావుపేట - లావు శ్రీ కృష్ణ దేవరాయలు, బాపట్ల - కృష్ణ ప్రసాద్ తెన్నేటి, ఒంగోలు - మాగుంట శ్రీనివాసులు రెడ్డి, నంద్యాల-భైరెడ్డి శబరి, కర్నూలు - నాగరాజు పంచలింగాల అనంతపురం - అంబికా లక్ష్మీనారాయణ, హిందూపురం - పార్థసారథి, నెల్లూరు - వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, చిత్తూరు - దగ్గుమళ్ల ప్రసాద్ రావ్. జనసేన ఎంపీ అభ్యర్థులుగా కాకినాడ - ఉదయ్ శ్రీనివాస్, మచిలీపట్నం - బాలశౌరి వల్లభనేని.బీజేపీ ఎంపీ అభ్యర్థులు అనకాపల్లి - సీఎం రమేశ్, రాజమండ్రి - దగ్గుబాటి పురంధేశ్వరి, నర్సాపురం - భూపతి రాజు శ్రీనివాస వర్మ గెలుపొందారు.

# చెల్లని బిజెపి

>>గాంధీ వాద్రాలతోపాటుగా తమిళనాడు సీఎం ఎంకె స్టాలిన్, టిఆర్ బాలు, జార్ఖండ్ సీఎం చంపైసోరెన్; కల్పనాసోరెన్, శరద్‌పవార్; సుప్రియా సూలే, సమాజ్‌వాదిపార్టీనుంచి అఖిలేష్ యాదవ్; రామ్‌గోపాల్ యాదవ్‌లు హాజరయ్యారు. వారితో పాటే టిఎంసినుంచి అభిషేక్ బెనర్జీ, ఆర్జేడినుంచి తేజస్వి యాదవ్,థాకరే శివసేననుంచి సంజయ్‌రౌత్; అరవింద్‌సావంత్; జెకెఎన్సీ నుంచి ఒమర్ అబ్దుల్లా, సీపిఎం నుంచి సీతారామ్ ఏచూరి, సిపిఐనుంచి డిరాజా, ఆప్‌నుంచి సంజయ్‌సింగ్; రాఘవ్‌ఛడ్డా, ఆర్ఎస్‌పినుంచి ఎన్‌కే ప్రేమ్ చంద్రన్‌లు సమావేశంలో పాల్గొని భవిష్యత్ కార్యాచరణను నిర్ణయించారు.

**SINGAM KUIL RED WEDNESDAY**
DrawDate on:05/06/24

DAY - SINGAM SERIES Dr No:242
1st Prize Rs.100000/- 664991
2nd Prize Rs.7000/- 55363
3rd Prize Rs.3500/-
00101 10086 22487 59524 62006
73428 75479 76051 77289 79585
4th Prize Rs.200/-
0067 0363 1140 1689 2014 2068 4366
5508 5855 6495
5th Prize Rs.100/-
0774 0797 0952 1766 3189 3543 5756
7382 8730 9616
6th Prize Rs.50/-
0214 1401 2391 3493 5007 6946 8897
0251 1455 2399 3532 5368 7228 8988
0256 1515 2413 3647 5415 7491 9118
0308 1558 2429 3694 5792 7572 9305
0410 1579 2576 3856 5822 7709 9365
0421 1611 2602 3919 6038 8040 9480
0453 1675 2713 3954 6057 8053 9494
0648 1789 2938 4175 6159 8083 9716
0690 1801 2962 4279 6478 8300 9719
0733 1812 3149 4426 6585 8315 9879
0903 1865 3177 4664 6733 8332
1028 2020 3307 4670 6785 8467
1096 2195 3370 4713 6811 8591
1128 2244 3392 4922 6936 8704
1156 2317 3452 5002 6943 8861

DAY - KUIL SERIES Dr No:242
1st Prize Rs.100000/- 621521
2nd Prize Rs.7000/- 89719
3rd Prize Rs.3500/-
04969 08223 25439 26065 29971
45709 59064 75308 88715 95472
4th Prize Rs.200/-
0517 3606 4063 4459 5223 5723 6756
7003 7439 9377
5th Prize Rs.100/-
0615 0798 1170 2867 4199 5047 5492
6333 7070 9733
6th Prize Rs.50/-
0101 1767 3000 4603 6345 7730 9048
0108 1889 3036 4847 6520 7779 9150
0231 1897 3164 4975 6665 7952 9157
0311 1936 3379 5002 6707 8167 9171
0357 1937 3403 5317 6781 8230 9292
0631 2235 3661 5533 7035 8254 9573
0663 2236 3771 5540 7090 8271 9601
0951 2345 3939 5580 7184 8584 9666
1168 2451 3973 5586 7282 8633 9811
1440 2636 4132 5745 7303 8639 9815
1441 2702 4194 5765 7362 8709
1574 2763 4231 5766 7381 8736
1670 2869 4267 5853 7492 8885
1699 2871 4438 5948 7649 8993
1724 2962 4492 6060 7707 9016

**THANGAM VAIRAM FORTUNE WEDNESDAY**
DrawDate on:05/06/24

DAY - THANGAM SERIES Dr No:242
1st Prize Rs.100000/- 557684
2nd Prize Rs.7000/- 42300
3rd Prize Rs.3500/-
17374 26937 39074 44653 61541
67967 79636 87532 88356 89528
4th Prize Rs.200/-
0570 0631 1477 6296 7064 7213 7870
8786 9494 9530
5th Prize Rs.100/-
0412 0474 0912 1713 3810 3957 4674
5671 7893 8487
6th Prize Rs.50/-
0272 1517 3411 4638 6091 7183 8911
0301 1817 3421 4837 6179 7222 8965
0351 1841 3501 4948 6181 7571 8990
0354 2000 3557 4952 6236 7745 9021
0374 2006 3644 4998 6249 7828 9155
0578 2098 3806 5089 6312 7889 9241
0589 2179 3879 5107 6358 7978 9256
0736 2238 4097 5194 6451 8128 9292
0863 2455 4180 5378 6577 8144 9439
0867 2523 4223 5388 6783 8393 9978
1099 2682 4238 5410 6880 8396
1148 2813 4323 5546 6891 8476
1300 2863 4414 5866 6896 8571
1376 3305 4491 5920 7005 8737
1395 3309 4529 6085 7083 8886

DAY - VAIRAM SERIES Dr No:101
1st Prize Rs.50000/- 831486
2nd Prize Rs.7000/- 05145
3rd Prize Rs.3500/-
02129 21322 32089 53354 57389
66227 67500 72390 75331 89446
4th Prize Rs.200/-
0073 0206 1084 1295 2225 3802 4478
6496 9221 9342
5th Prize Rs.100/-
1217 1525 1558 2514 3995 5676 6440
7812 8310 8813
6th Prize Rs.50/-
0081 1348 2339 3927 6232 7605 9612
0092 1406 2402 4512 6279 7656 9644
0113 1503 2412 4741 6283 7662 9696
0127 1528 2567 4800 6304 7665 9706
0193 1542 2978 4816 6309 7732 9746
0425 1664 3154 4819 6375 7786 9803
0521 1768 3155 4950 6464 7929 9896
0530 1781 3281 5061 6605 8070 9902
0570 1793 3375 5347 6635 8074 9927
0688 2007 3434 5721 6743 8096 9972
0718 2058 3623 5941 6758 8587
0977 2182 3633 6005 6783 8848
1001 2187 3709 6014 7031 8897
1100 2243 3767 6040 7056 9165
1148 2303 3925 6067 7423 9415

**KUMARAN VISHNU STAR WEDNESDAY**
DrawDate on:05/06/24

DAY - KUMARAN SERIES Dr No:242
1st Prize Rs.50000/- 346865
2nd Prize Rs.7000/- 34369
3rd Prize Rs.3500/-
02399 13138 38758 41052 46659
47091 55861 59356 72084 92546
4th Prize Rs.200/-
0243 3180 3300 3617 3991 4789 5002
7910 9685 9840
5th Prize Rs.100/-
3094 3831 3965 4068 6395 6689 7769
7933 8130 8754
6th Prize Rs.50/-
0141 1270 2895 4887 6612 8064 9295
0229 1352 3038 5029 6645 8177 9340
0519 1409 3103 5447 6646 8236 9427
0574 1567 3266 5532 6798 8333 9551
0630 1681 3331 5533 7176 8334 9623
0685 1733 3337 5766 7201 8366 9652
0849 1756 3679 5811 7246 8501 9847
0889 2086 3768 5906 7312 8508 9871
0907 2252 3953 5974 7357 8686 9886
0953 2397 3972 5977 7595 8740 9992
0964 2604 4004 5991 7665 8794
1061 2655 4047 6100 7873 9130
1106 2692 4289 6300 7882 9132
1204 2860 4390 6319 7997 9228
1209 2862 4402 6535 8002 9256

DAY - VISHNU SERIES Dr No:242
1st Prize Rs.50000/- 736291
2nd Prize Rs.7000/- 56860
3rd Prize Rs.3500/-
05267 20417 24772 32306 35248
47224 54999 67350 72116 89277
4th Prize Rs.200/-
0116 0507 2691 2960 4849 5021 5342
7806 9477 9867
5th Prize Rs.100/-
0111 0425 2393 4165 4547 4582 5271
6662 7079 9216
6th Prize Rs.50/-
0147 1474 2822 4679 5840 7673 9542
0149 1493 3328 4684 6014 7697 9641
0170 1561 3378 4763 6066 7731 9693
0280 1752 3560 4777 6182 7797 9750
0454 1756 3777 4934 6358 7809 9764
0616 1863 3987 4976 6569 7916 9828
0644 1924 4076 5003 6601 7993 9843
0662 2144 4109 5029 6623 8127 9910
0716 2231 4333 5176 6810 8461 9959
0803 2253 4406 5191 6883 8613 9995
1067 2591 4421 5270 6901 9075
1155 2593 4588 5273 7083 9136
1172 2729 4596 5767 7237 9192
1394 2804 4637 5769 7261 9302
1460 2811 4652 5830 7534 9342

**ROSA DEAR PEARL WEDNESDAY**
DrawDate on:05/06/24

DAY - ROSA SERIES Dr No:242
1st Prize Rs.100000/- 586345
2nd Prize Rs.7000/- 62125
3rd Prize Rs.3500/-
01773 11157 12657 12947 18945
37330 51799 61159 93799 97205
4th Prize Rs.200/-
0213 0861 1526 1595 1949 2066 3542
6594 7258 9711
5th Prize Rs.100/-
1948 2199 2400 3122 3650 3761 5262
5602 7858 7871
6th Prize Rs.50/-
0091 1377 2480 3581 4963 6997 8844
0140 1463 2583 3662 4967 7026 9050
0155 1485 2684 3674 5462 7155 9256
0263 1506 2735 3797 5585 7159 9261
0329 1589 2835 3851 5606 7230 9313
0424 1683 2875 4118 5612 7269 9400
0508 1704 3020 4188 5628 7290 9572
0541 1811 3036 4287 5909 7523 9626
0748 1868 3057 4455 5999 7773 9767
0846 1869 3064 4503 6210 7998 9897
0946 2069 3318 4692 6220 8049
1175 2287 3343 4779 6517 8339
1218 2289 3440 4825 6530 8657
1225 2361 3492 4894 6564 8665
1348 2375 3535 4936 6760 8699

DAY - DEAR SERIES Dr No:242
1st Prize Rs.100000/- 164223
2nd Prize Rs.7000/- 02291
3rd Prize Rs.3500/-
11246 13097 26095 28231 29139
33312 45661 47530 73425 90358
4th Prize Rs.200/-
0219 0789 1262 1630 4687 5953 6158
6178 8019 8870
5th Prize Rs.100/-
0419 1002 1026 1129 1705 2347 3360
3758 4165 8064
6th Prize Rs.50/-
0022 1429 2982 4164 6035 7330 9405
0289 1482 3001 4479 6220 7501 9586
0391 1521 3095 4593 6256 7560 9611
0478 1744 3110 4676 6268 7739 9682
0549 1772 3135 4732 6321 7763 9685
0568 1876 3180 4900 6333 7865 9725
0594 1976 3314 5216 6547 7941 9799
0762 2184 3444 5278 6880 8067 9960
0769 2206 3502 5583 6948 8291 9965
0853 2282 3534 5672 6949 8714 9995
0930 2393 3605 5706 7049 8825
1187 2502 3688 5708 7071 8949
1217 2708 3828 5715 7222 8957
1240 2778 4051 5760 7228 9177
1427 2906 4103 5813 7320 9213

**NALLANERAM MANI FORTUNE WEDNESDAY**
DrawDate on:05/06/24

DAY - NALLANERAM SERIES Dr No:242
1st Prize Rs.50000/- 267168
2nd Prize Rs.7000/- 32915
3rd Prize Rs.3500/-
33801 39806 44876 56418 58663
70418 87762 89216 89957 97635
4th Prize Rs.200/-
2350 3007 3321 4171 4233 5222 7362
8279 8300 8688
5th Prize Rs.100/-
2697 2959 3742 5054 7092 7428 8059
8555 9068 9792
6th Prize Rs.50/-
0098 1805 3313 5251 6814 8334 9396
0140 1883 3331 5425 6834 8488 9497
0171 2048 3428 5469 6999 8542 9647
0269 2199 3575 5598 7134 8610 9666
0360 2314 3783 5708 7249 8785 9674
0578 2335 3795 5877 7272 8829 9714
0682 2343 3833 5880 7385 8854 9749
0793 2577 4087 5889 7502 8922 9919
0929 2589 4204 5946 7507 8955 9938
0930 2772 4306 5953 7764 9012 9998
1021 2791 4519 5986 7788 9072
1429 2877 4624 6095 7802 9091
1446 2971 4843 6147 7962 9104
1604 3039 4925 6321 8109 9321
1700 3099 5062 6419 8211 9389

DAY - MANI SERIES Dr No:101
1st Prize Rs.50000/- 218291
2nd Prize Rs.7000/- 27104
3rd Prize Rs.3500/-
02692 11870 13016 24453 38990
51955 56105 61088 66212 72114
4th Prize Rs.200/-
0662 1423 2057 2359 4711 4752 4838
8013 9448 9937
5th Prize Rs.100/-
1236 1587 3232 4005 4306 5015 5027
7219 8830 9006
6th Prize Rs.50/-
0019 1885 3488 4882 6174 7208 8684
0040 1970 3896 4953 6198 7733 8822
0135 2080 3935 5287 6287 7771 8829
0427 2184 4041 5298 6293 7800 9085
0436 2460 4204 5438 6541 7816 9189
0479 2641 4408 5474 6593 7868 9190
0695 2908 4454 5542 6668 7870 9432
0756 2951 4522 5596 6683 7906 9463
0778 2984 4587 5604 6693 8201 9471
0795 3042 4636 5624 6795 8253 9921
0921 3128 4759 5780 6815 8254
0929 3360 4764 5844 7001 8296
1342 3430 4794 5935 7051 8456
1843 3440 4852 6061 7078 8488
1852 3444 4854 6087 7115 8653

**SWARNALAXMI LION EMERALD WEDNESDAY**
DrawDate on:05/06/24

SWARNALAXMI SERIES Dr No:242
1st Prize Rs.50000/- 187826
2nd Prize Rs.7000/- 98816
3rd Prize Rs.3500/-
19838 21776 32366 43523 43925
54815 65918 76625 87234 98566
4th Prize Rs.200/-
0251 0417 0703 0892 1299 1476 4161
4493 6872 9831
5th Prize Rs.100/-
0114 0696 0891 2862 5578 6050 7529
8773 9484 9619
6th Prize Rs.50/-
0107 1955 3294 4138 5427 7818 9025
0352 2024 3332 4167 5451 7905 9102
0386 2095 3390 4295 5700 7922 9179
0434 2253 3403 4398 6314 8012 9194
0617 2403 3450 4460 6567 8185 9219
0647 2404 3556 4490 6629 8294 9458
0765 2605 3568 4654 6727 8465 9515
0874 2809 3634 4825 6863 8702 9676
0894 2942 3683 4896 6962 8764 9797
0956 2944 3701 5000 6964 8856 9809
0974 2955 3758 5091 6979 8881
1312 3075 3856 5109 6980 8920
1616 3151 4030 5167 7254 8957
1650 3241 4039 5188 7445 8975
1694 3272 4050 5221 7761 9010

DAY - LION SERIES Dr No:101
1st Prize Rs.50000/- 475949
2nd Prize Rs.7000/- 64814
3rd Prize Rs.3500/-
18369 29238 31616 42663 53664
64558 75474 86622 97152 97703
4th Prize Rs.200/-
1830 2168 2183 3185 3625 4374 5692
6883 8207 8651
5th Prize Rs.100/-
0485 1153 2783 2849 3715 6969 7572
9145 9492 9852
6th Prize Rs.50/-
0053 1637 3264 4907 6407 7908 9352
0247 1882 3359 4982 6413 7959 9406
0309 1895 3455 5016 6688 8067 9461
0447 1994 3557 5144 6864 8082 9463
0584 2141 3653 5256 6917 8189 9484
0755 2202 3704 5298 6971 8250 9485
0827 2569 3866 5525 7054 8371 9571
1067 2594 3885 5773 7363 8378 9853
1158 2605 4011 5848 7365 8641 9930
1160 2650 4032 6073 7391 8839 9981
1164 2724 4256 6130 7397 8938
1183 2867 4353 6144 7586 9000
1210 2911 4443 6162 7696 9125
1285 3153 4655 6204 7843 9251
1480 3257 4895 6358 7891 9288

# గుండెల్లో గుబులు

>> అధికారులను మార్చాలని కోరినా నిర్లక్ష్యం ప్రదర్శించేందుకు ఆయన ప్రయత్నించారని ఆరో పణలు ఉన్నాయి. ప్రస్తుతం తెలుగుదేశం పార్టీ కూటమి అధికారంలోకి రావడంతో ఐపిఎస్, ఐఎఎస్ అధికారులమార్పులు చేర్పులు ఉంటాయి. గత ప్రభుత్వం హయాంలో అప్రాధాన్యత స్థానాల్లో ఉన్న కొందరు కీలక స్థానాలకు మారే అవకాశం ఉంటుంది. ఇది సాధారణ ప్రక్రియ అయినప్పటికీ ఉద్దేశ్యపూర్వకంగా తమను వేధించి అధికారుల విషయంలో కొత్త ప్రభుత్వం ఏ విధంగా చర్య తీసుకుంటుందన్న అంశం ఆసక్తికరంగా మారింది. కొందరు అధికారులు ముందుగానే కేంద్ర సర్వీసులకు వెళ్లడానికి సిద్ధపడుతున్నట్లు తెలు స్తోంది. సిఐడి చీఫ్ సంజయ్ సెలవుపై విదేశాలకు వెళుతున్నట్లు ప్రచారం జరిగింది. అయితే అందులో వాస్తవం లేదని తెలిసింది. ఈ హడావిడి అంతా పూర్తయి సాధారణ పరిపాలనపై దృష్టి సారించేందుకు మరో రెండు రోజులుపట్టవచ్చు. ఆ తరువాత అధికారుల బదిలీవిషయంలోచర్యలుతీసుకునే అవకాశముంది.



బుధవారం మర్యాదపూర్వకంగా చంద్రబాబును కలిసి పుష్పగుచ్ఛం అందిస్తున్న సిఎస్ జవహర్ రెడ్డి

# పాలకులం కాదు.. సేవకులం

>> పక్క రాష్ట్రాలకు పొట్టకూటి కోసం వెళ్లిన వారు కూడా సొంత డబ్బులు పెట్టుకుని వచ్చి ఓట్లు వేశారని తెలిపారు. ప్రజల నిబద్ధతను ఎలా అభినందించాలో? ఎలా వర్ణించాలో? అర్థం కావటం లేదన్నారు. ఇప్పటి వరకు జరిగిన అన్ని ఎన్నికలకంటే టిడిపి ఏపి చరిత్రలో ఈ విజయం సువర్ణాక్షరాలతో లిఖించదగిందని అన్నారు. టిడిపి స్థాపించినపుడు జరిగిన ఎన్నికల్లో ఉమ్మడి రాష్ట్రంలో 200 సీట్లు వచ్చాయని, 1994లో ప్రతిపక్షానికి కొన్ని చోట్ల డిపాజిట్ రాలేదన్నారు. వాటన్నింటినీ కూడా ఇపుడు అధిగమించి నేడు ఈవిజయం చేకూరడానికి కారణం ప్రజలు అనుభవించిన బాధలు, ఐదేళ్ల ప్రజలు స్వేచ్ఛను కోల్పోయారన్నారు. బతకడంపై ఆశలు కోల్పోయారని అన్నారు.

**కార్యకర్తలు కంటి నిండా నిద్రలేని పరిస్థితులు చూశారు:**

అహంకారం, నియంతృత్వం, విచ్చలవిడితనంను ప్రజలు క్షమించరన్నదానికి ఈ ఫలితాలే నిదర్శమని చంద్రబాబు పేర్కొన్నారు. ప్రజలు చెప్పిన గుణపాఠం పాలకులకు కాదు. అవినీతి అహంకారంతో ముందుకు వెళ్లే విధ్వంసకారులకు ఇదే జరుగుతుందని అన్నారు. ప్రజలు ఇచ్చిన తీర్పును మనస్ఫూర్తిగా గౌరవిస్తున్నానని, మా కార్యకర్తలు ఎన్నో ఇబ్బందులు పడ్డారని అన్నారు. కంటినిండానిద్రలేని పరిస్థితులు చూశారని అన్నారు. మనిషిని హింసిస్తూ, ప్రాణంతో బతకాలంటే జైజగన్ అనమంటే జై తెలుగుదేశం . జైచంద్రబాబు అని నినదించిన చంద్రయ్యలాంటి త్యాగాలు ఉన్నాయని అన్నారు. ఆ త్యాగాల ఫలితమే ఇపుడు ప్రజాస్వామ్యాన్ని కాపాడుకోగలిగా మని చెప్పారు. పవన్‌కల్యాణ్‌ను కూడా స్వేచ్ఛగా ఉండనివ్వలేదన్నారు. విశాఖ పర్యటనకు వెళ్తే నగర బహిష్కరణ చేయాలని చెప్పారని అన్నారు. కేసులు పెడితే ఎందుకు కేసు పెట్టావని అడిగితే సమాధానం చెప్పకుండా అరెస్టు చేసి తర్వాత చెప్తామని అన్నారని చంద్రబాబు పేర్కొన్నారు.

**పాలకులం కాదు..సేవకులం .. అనే నినాదానికి శ్రీకారం చుడతాం:**

ప్రజలు మాకు ఇచ్చింది అధికారం అని అనుకోవటం లేదని, బాధ్యతగా తీసుకుంటు న్నామని చంద్రబాబు పేర్కొన్నారు. పాలకులం కాదు. సేవకులం అనే నినాదానికి శ్రీకారం చుడుతున్నామని అన్నారు. సూపర్-6, ప్రజాగళం మేనిఫెస్టో ప్రజల్లోకి బాగా వెళ్లాయని, ప్రభుత్వ వ్యతిరేక ఓటు చీలకూడదని పవన్‌కల్యాణ్ ముందుకు వచ్చి కూటమికి బీజం వేసినందుకు మనస్ఫూర్తిగా అభినందిస్తున్నానని అన్నారు. బిజెపి కూడా కూటమిలో భాగమైందని, మూడు పార్టీలు ఎక్కువ తక్కువ కాకుండా భేషజాలు లేకుండా పనిచేశాయని చెప్పారు. కేంద్ర నాయకత్వంతో కలిసి గట్టిగా పనిచేశామని, 5 ఏళ్ల జగన్ పాలనలో 30ఏళ్ల విధ్వంసం జరిగిందన్నారు. అప్పులు ఎంత చేశారో తెలీదని, సహజ సంపదలైన ఇసుక, మైన్, గనులు అన్నింటినీ ఇష్టానుసారంగా దోచేశారని అన్నారు. గాడితప్పిన వ్యవస్థలను పునరుద్ధరిస్తా మని చంద్రబాబు పేర్కొన్నారు.

**నేను చేసిన ప్రతిజ్ఞను ప్రజలు నిజం చేశారు:**

అసెంబ్లీలో నన్ను, నా కుటుంబసభ్యులను అవమా నించారని, నా జీవితంలో ఎపుడూ అంతలా బాధపడలేదని చంద్రబాబు చెప్పుకొ చ్చారు. నాపై బాంబు దాడి జరిగినా వీరోచితంగా ఎదుర్కొన్నా తప్ప భయపడలేదన్నారు. కౌరవ సభలో ఉండనని ఆనాడు చెప్పానని, అదిచెప్పటానికి కూడా కనీసం అసెంబ్లీలో నాకు మైకు ఇవ్వలేదని, గౌరవ సభగా మార్చిన తర్వాతే సభకు వస్తానని చెప్పానని అన్నారు. నేను చేసిన ప్రతిజ్ఞను ప్రజలు నిజం చేశారని అన్నారు. ఎన్నికల్లో ఓడిపోయినపుడు నేను ఎపుడూ కుంగిపోలేదని, గెలిచినపుడు ఎగిరిపడలేదన్నారు. ఓడిపోయినపుడు బాధ్యతగా ప్రతిపక్ష పాత్ర పోషించామని, గెలిచినపుడు ప్రజలకు మెరుగైన సేవలు అందించామని అన్నారు. మేం ఎపుడూ ప్రజలపక్షానే ఉన్నామని అన్నారు. నామాటను, గౌరవాన్ని నిలబెట్టిన ప్రజల రుణం తీర్చుకుని ప్రజల ఆశలమేరకు పనిచేస్తామని వెల్లడించారు. నేడు ఓట్లు వేసిన ప్రజలు.. రేపు కూడా సహకరించాలని కోరుతున్నానని, ప్రజల సహకారం, భాగస్వామ్యంతో పాలన సాగిస్తా మన్నారు.

**పాలకుడు ఎలా ఉండకూడదో జగన్ పాలన ఒక కేస్ స్టడీ:**

పాలకుడు ఎలా ఉండకూడదో..ఎలాంటి వ్యక్తి రాజకీయాలకు అనర్హుడో జగన్ చరిత్ర ఒక కేస్ స్టడీ అని చంద్రబాబు వ్యాఖ్యానించారు. పాలకులంటే ఎలా ఉండాలో చాలా మంది పనిచేశారని, పాలకుడు, ఎలా ఉండకూడదో జగన్ చేసి చూపించాడని అన్నారు. ప్రజలు ఎన్నికల్లో చాలా సందర్భాల్లో.. చాలా మందిని ఓడించారని, కానీ జగన్ విషయంలో 'ఇక నువ్వు వద్దే వద్దు..' అని ప్రజలు బలమైన తీర్పునిచ్చారని అన్నారు. కూటమి విజయంపై భాగస్వామ్య పక్షాలకు శుభాకాంక్షలు, ధన్యవాదాలు తెలుపుతున్నానని చంద్రబాబు అన్నారు. జనసేన అధినేత పవన కల్యాణ్, బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలు పురందేశ్వరిని మనస్ఫూర్తిగా అభినందిస్తున్నానని అన్నారు. ప్రధాని మోడీ, కేంద్ర నాయకత్వానికి ధన్యవా దాలు అనిచెప్పారు.మూడు పార్టీలు తీసుకున్న నిర్ణయం మేరకు ప్రతికార్యకర్త బ్రహ్మాండంగా పని చేశారని, మా విజయం మూడు పార్టీ కార్యకర్తల సమష్టి కృషి అన్నారు. తాను ఎన్డీయే సమావేశం కోసం ఢిల్లీ వెళ్తున్నానని, మేం ఎన్డీయేతోనే ఉన్నా మని, ఉంటామని చంద్రబాబు స్పష్టం చేశారు.

# మార్చుకున్న ముద్రగడ

>> నాథం తెలిపారు. కాకినాడ జిల్లా కిర్లంపూడిలో ఆయన స్వగృహంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లా డారు. కూటమి నాయకులు గెలిచినందుకు వారందరికీ శుభాకాంక్షలు తెలియ జేసు న్నానన్నారు. ఇటీవల జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో ప్రజలు ఎందుకు రిసీవ్ చేసుకోలేదు అన్నది నాకు పెద్ద ప్రశ్న అని సంక్షేమం కన్నా అభివృద్ధి మీద ఇంట్రెస్ట్ లేకపోతే మీరు పెట్టి న సంక్షేమ పథకాలు మించిపోయి ఎదుటివారు పెట్టడం వల్ల అటు మొగ్గారా సంక్షేమ పథకాలకు ప్రజలు ఓటు వేయనప్పుడు రాబోయే రోజుల్లో ఏ ముఖ్యమంత్రి సంక్షేమ పథకాలు జోలికి వెళ్లకుండా ప్రజలు కల్పించారని అనుకుంటున్నానని ముద్రగడ అన్నారు.

# అసెంబ్లీని రద్దు చేస్తూ గవర్నర్ నోటిఫికేషన్

**విజయవాడ,జూన్5,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీ అసెంబ్లీని రద్దు చేస్తూ గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్ గెజిట్ నోటిఫికేషన్ జారీ చేసారు.ఏపీ అసెంబ్లీకి ఎన్నికల నోటిఫికేషన్ వెలువడంతో గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్ ప్రోరోగ్ చేసారు.గత నెల 13న అసెంబ్లీ ఎన్నికలు జరిగాయి.ఫలితాలు నిన్న విడుదలయ్యాయి.ఈ దశలో నూతన అసెంబ్లీ ఏర్పాటు కావాల్సివుంది.ఈ క్రమంలో నూతన అసెంబ్లీ సమావేశం వచ్చే వారం జరిగే అవకాశం ఉంది. పాత అసెంబ్లీని గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్ రద్దు చేసారు.నూతన అసెంబ్లీ ఏర్పాటు,సమావేశాల నిర్వహణ. ప్రోటెర్మమ్ స్పీకరు ఇతరంశాలపై గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్ నోటిఫికేషన్ ఇవ్వాల్సి ఉంది.ఈ క్రమంలో సీఎంగా చంద్రబాబు ఈ నెల 9న అమరావతిలో ప్రమాణ స్వీకారం చేస్తారని సమాచారం.

## వారం - వర్జ్యం

తేది : 06-06-2024, గురువారం,
శ్రీ క్రోధి నామ సంవత్సరం,
వైశాఖమాసం, ఉత్తరాయనం,
వసంత ఋతువు, కృష్ణ పక్షం
అమావాస్య సా.6.08,
రోహిణి రా.8.16,
వర్జ్యం మ.12.36-2.08,
2) రా.1.44-3.18,
దు.ఉ.10.03-10.55,
2) మ.3.18-4.10
రాహుకాలం - మ.1.30-3.00

## వార్తాఫలం

**మేషం :** వృత్తి, వ్యాపారాలలో పురోగతి సాధిస్తారు. ఆకస్మిక ధనలబ్ధి పొందుతారు.

**వృషభం :** కుటుంబ సభ్యులను కలిసి ఆనందంగా గడుపుతారు. సంఘంలో గౌరవం పెరుగుతుంది.

**మిథునం:** దీర్ఘకాలిక ఋణాలు తీరి ఊరట చెందుతారు. చేపట్టిన పనుల్లో విజయం సాధిస్తారు.

**కర్కాటకం :** శ్రమాధికం పనులలో తొందరపాటు వద్దు. కుటుంబ సమస్యలు తీరి ఊరట చెందుతారు.

**సింహం:** నూతన ప్రయత్నాలు అనుకూలిస్తాయి. వృత్తి, వ్యాపారాలు లాభసాటిగా ఉంటాయి.

**కన్య :** సోదరులతో ఏర్పడిన తగాదాలు పరిష్కార మవుతాయి. అనుకోని అతిథుల నుండి శుభవార్తలు వింటారు.

**తుల :** నూతన మిత్రులు పరిచయమై సహాయం అందిస్తారు. వాహన యోగం, ఉద్యోగ, విలువైన వస్తువులు, ఆభరణాలు కొనుగోలు.

**వృశ్చికం:** దూరప్రయాణాలు లాభిస్తాయి. మిత్రులతో ఏర్పడిన తగాదాలు పరిష్కరించుకుంటారు.

**ధనుస్సు:** తీర్థయాత్రలు. వృత్తి, వ్యాపారాలలో లాభాలు పొందు తారు.ఆర్థిక పరిస్థితి మెరుగుపడుతుంది.

**మకరం:** నూతన కార్యక్రమాలలో చేపట్టి సకాలంలో పూర్తి చేస్తారు. భాగస్వామ్య వ్యాపారాలలో అభివృద్ధి సాధిస్తారు.

**కుంభం :** ప్రయాణాలలో తొందరపాటు వద్దు. మిత్రుల సహాయంతో ముఖ్యమైన పనులలో సకాలంలో పూర్తి చేస్తారు.

**మీనం :** ముఖ్యమైన పనులు విజయవంతంగా పూర్తి చేస్తారు. ఇతరుల విషయాలలో జోక్యం వద్దు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# నిరసనదీక్షల ముగింపు

>> నిర్మాణం జరుగుతుందని టిడిపి కూటమి వెల్లడించిన సంగతి తెలిసిందే.

**దేశంలో ఎక్కడా లేనివిధంగా రాజధాని ఉద్యమం**

స్వాతంత్ర్యానంతరం దేశంలో ఎన్నో ఉద్యమాలు చోటుచేసుకున్నాయి. వ్యవస్థల్లో అవినీతి, లంచగొండితనం, నిరుద్యోగం, ధరల పెరుగుదల, వంటిని నిర్మూలించాలని పలు ఉద్యమాలు జరిగాయి. అయితే దేశంలో తొలిసారిగా.. కొత్తగా పురుడుపోసుకున్న రాష్ట్రానికి గొప్ప రాజధాని అవసరం గుర్తించి ప్రభుత్వం స్థలాన్వేషణకు చేయూతనిచ్చి రాష్ట్ర చరిత్రలో తొలిసారిగా పంటలు పండించేరైతులు తమభూములు దాదాపు 33 వేల ఎకరాలను రాజధాని నిర్మాణానికి అందిం చారు అమరావతి ప్రాంత రైతులు.. తదుపరి.. ప్రభుత్వం మారగానే సీన్ మారిపోయింది.. 2019 డిసెంబర్ 18, అప్పటి అసెంబ్లీ సమావేశాల్లో వైఎస్సార్సీ ప్రభుత్వం 3 రాజధానుల మాటతో అమరావతి ప్రాంతంలో రైతుల 'మహాఉద్యమం'కు బీజం పడింది. ప్రభుత్వ దాష్టీ కాలు, ఒకింత దమనకాండను తట్టుకుని అప్పటి నుంచి తాజాగా సార్వత్రిక ఎన్నికల ఫలితాలు వెలువడే దాకా సాగి చరిత్రలో నిలిచిపోయింది. అప్పట్లో ప్రతిపక్షనేతగా అమరావతిని ఆహ్వానించిన జగన్, అధికారంలోకి వచ్చాక మాటతప్పేశారు. అమరావతిపై అనుక్షణం విషం చిమ్మటమే పనిగా పెట్టుకుంది అప్పటిసర్కారు. అంతేకాదు అమరా వతి నిర్మాణ పనులను ఎక్కడికక్కడ నిలిపివేసింది.

**ఉవ్వెత్తున్న ఎగిసిన మహిళా రైతుల ఉద్యమం**

మూడు రాజధానుల ప్రతిపాదన, కోసాంధ్రలో అమరావతి శాసన సభతో శాసన రాజధానిగా, ఉత్తరాంధ్రలోని విశాఖపట్నం రాష్ట్రసచివాలయంతో పురిపాలనా రాజధానిగా, రాయలసీమలోని కర్నూలు హైకోర్టుతో న్యాయరాజధానిగా మూడు రాజధానులు ఉంటాయని అప్పటి సిఎం జగన్ ప్రకటనతో అమరాతిని త్వరితగతిన అభివృద్ధి చేసేందుకు కృషిచేస్తున్న విదేశీ పెట్టుబడుదారులతో సహా ప్రతిఒక్కరినీ గందరగోళానికి గురిచేసింది. ఆంధ్రప్రదేశ్ రాజధాని ప్రాంతంలోని రైతులు, స్థానికులు జగన్‌వ్యాఖ్యలను ఖండిస్తూ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నిరసనలకు దిగారు. రైతులు రాష్ట్రవ్యాప్తంగా మహా పాదయాత్ర మొదలు పెట్టారు. అమరావతిలో మొదలైన నిరసన యాత్రం 2022 నవరంబర్ 11న అరసవిల్లి సూర్యనారాయణ దేవాలయంలో ముగించేందుకు సంసిద్ధులయ్యారు. కాగా 2019 డిసెంబర్ 18న జగన్ ప్రకటన వెలువడిన కొన్ని గంటలకే అమరావతి, ముఖ్యంగా తుళ్లూరు, రాజధాని ప్రాంతంలోని ఇతర ప్రాంతాల్లో హింసాత్మక ప్రదర్శనలు జరిగాయి. జగన్ తన నిర్ణయాన్ని ఉపసంహరించుకోకుంటే ఆత్మహత్యలు చేసుకుంటా మని రైతులు పురుగుల మందుల డబ్బాలతో రోడ్లపై బైఠాయించారు. మరుసటి రోజునే వేలాది మంది రైతులు, కార్మిక సంఘాల నాయకులు బంద్‌కు పిలుపునిచ్చారు. పలు ప్రభుత్వ, ప్రైవేటు విభాగాలు, దుకాణాలు బంద్‌కు మద్దతు నిచ్చాయి. నిరసనకారులు రోడ్లపై గుమిగూడటంతో భారీగా ట్రాఫిక్ నిలిచిపోయింది కూడా. అనేక ప్రభుత్వ వాహనాల రాకపోకలకు అంతరాయం ఏర్పడింది.

**ఐదేళ్లలో 3వేల మంది రైతులు, ఉద్యమ మద్దతుదారులపై 720కిపైగా కేసులు:**

అమరావతి పరిరక్షణ ఉద్యమ ప్రస్థానంలో ప్రభుత్వం అనేక దాష్టీకాలకు పాల్పడిందని ఉద్యమకారులు, మద్దతుదారులు మండిపడ్డారు. సుమారు 3వేల మంది రైతులు, మహిళలు, రైతుకూలీలు, ఉద్యమ మద్దతుదారులపై ప్రభుత్వం 720కిపైగా కేసులు నమోదు చేసింది. ఎన్నో కష్టాలు, బెదిరింపులను, అక్రమకేసుల్ని ఎదు ర్కొంటూ రాజధాని రైతులు మొక్కవోని దీక్షతో ఉద్యమాన్ని ఎన్నికల ఫలితాల వెలువడే ముందు వరకుకొనసాగించారు. అసాధారణ బలం, బలగం కలిగిఉన్న ప్రభుత్వాన్ని ఢీకొట్టి నిలబడిన సాధారణ రైతులకు అప్పటి అధికార పార్టీ నేతలు మినహా అన్ని రాజకీయ పార్టీలు, ప్రజాసంఘాలు మద్దతుగా నిలిచారు.



## చంద్రబాబును కలిసిన 'పెమ్మసాని' దంపతులు

**అమరావతి, జూన్5, ప్రభాతవార్త ప్రతినిధి:** టిడిపి జాతీయ అధ్యక్షుడు చంద్రబాబును గుంటూరు ఎంపిగా విజయం సాధించిన డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ దంపతులు బుధవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈసందర్భంగా చంద్రబాబుకు పుష్పగుచ్ఛం అందించి అభినందనలు తెలిపారు. ఈసందర్భంగా పెమ్మసాని మాట్లాడుతూ, రాష్ట్రంలో ప్రజాతీర్పు ఒక ప్రభంజనంలా వ్యక్తమైందన్నారు. అభివృద్ధిని సాధించగలరన్న నమ్మకంతోనే రాష్ట్ర ప్రజలు చంద్రబాబుకు ఇంతటి ఘనవిజయాన్ని అందించారని తెలిపారు. అనంతరం గుంటూరు పార్లమెంట్ పరిధిలో భారీ మెజారిటీతో విజయం సాధించిన పెమ్మసానిని చంద్రబాబు అభినందించారు. అలాగే ఓటర్లకు, ప్రజలకు అవగాహన కల్పించటంలోనూ ఓటర్లను తమ బాధ్యత తెలుసుకునేలా చేయటంలోనూ పెమ్మసాని చేసిన కృషిని చంద్రబాబు అభినందించారు. అనంతరం చంద్రబాబుతో కలిసి డాక్టర్ పెమ్మసాని ఢిల్లీకి బయలుదేరారు.



## ప్రవాసాంధ్రులు పోరాటయోధులు

### -'కూటమి' విజయంలో భాగస్వాములైన ఎన్నారైలకు ధన్యవాదాలు

**- టిడిపి ఎన్నారై కో-ఆర్డినేటర్ కోమటి జయరాం**

**అమరావతి, జూన్5, ప్రభాతవార్త ప్రతినిధి:** టిడిపి పార్టీ 'కూటమి'కి ఓటేసిన ప్రవాసాంధ్రులందరికీ ధన్యవాదాలు తెలుపుతున్నానని టిడిపి ఎన్నారై కో-ఆర్డినేటర్ కోమటి జయరాం తెలిపారు. సొంత గడ్డపై మమకారంతో దేశ,విదేశాల నుంచి వచ్చి 'కూటమి'కి ఓటేశారని అన్నారు. తెలుగు దేశంతోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యమని నమ్మ 'కూటమి'ని గెలిపించారని అన్నారు. ప్రవాసాంధ్రులు గొప్ప పోరాటయోధులని అన్నారు. వారి త్యాగనిరతి వెలకట్టలేదని తెలిపారు. కూటమి విజయంలో ప్రవా సాంధ్రులు అందించిన సహకారం మరువలేదని తెలిపారు. టిడిపిఅఖండ విజయంలో భాగస్వాములయ్యాని అన్నారు. పలువురు ఎనానరైలు జీతాన్ని సైతం వదులుకుని రెండు, మూడు నెలలు ముందే సొంతూళ్లకు వచ్చి, ఎన్డీయే కూటమి గెలుపునకు పాటుపడ్డారని అన్నారు. వారి రుణం తీర్చుకోలేదని చెప్పారు. పార్టీ ఆవిర్భావం నుంచి టిడిపికి విదేశాల్లో స్థిరపడిన తెలుగువారు అండగా నిలబడుతున్నారని తెలిపారు. కచ్చితంగా ప్రవాసాంధ్రుల సంక్షేమానికి టిడిపి కట్టుబడి ఉందని పేర్కొన్నారు. అభివృద్ధిలో అగ్రపథంలో నిలబెడతామన్నారు.

# జగన్ వ్యాఖ్యలు సిగ్గుమాలిన చర్య

### విజ్ఞతతో ఓటేస్తే వారిని ప్రశ్నించేలా, నిందించేలా మాట్లాడటం హేయం



## ప్రజలిచ్చిన తీర్పు 5 కోట్ల ఆంధ్రుల విజయం

### ~~టిడిపి ఎమ్మెల్యే నిమ్మల రామానాయుడు~~

**అమరావతి, జూన్ 5, ప్రభాత వార్త ప్రతినిధి:** రాష్ట్రంలో ప్రజలే తనను మోసం చేశా రంటూ జగన్ రెడ్డి మాట్లాడటం సిగ్గు మాలిన, హేయ మైన చర్య ఇం కోటి లేదని టిడిపి ఎమ్మెల్యే నిమ్మల రామానాయుడు వ్యాఖ్యానించారు. ప్రజాతీర్పుపై ఆత్మవిమర్శ చేసుకోకుండా , ప్రజలపై నెపాన్ని నెట్టటం సిగ్గుచేటని ఆయన పేర్కొన్నారు. బుధవారం పార్టీ కేంద్ర కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడారు. జగన్ అరాచక, నిరంకుశ, నియంతృత్వ పాలనను కూకటి వేళ్లతో ప్రజలు పెకిలించారని అన్నారు. జగన్ చెప్పినట్టే ఎపి ఫలితాలు చూసి దేశం ఆశ్చర్య పోయిందన్నారు. ప్రజలు ఇచ్చిన తీర్పు 5 కోట్ల ఆంధ్రుల విజయమని అన్నారు. నీతిలేని రాజకీయ నాయకుడు ఎవరైనా ఉన్నారంటే అది జగన్‌రెడ్డి అని అన్నారు. అమ్మఒడి ఇచ్చిన అమ్మలు, అవ్వతాతలు మోసం చేశారనటం దారుణమని వ్యాఖ్యానించారు. గడిచిన ఐదేళ్లలో వైఎస్సార్సీ ప్రత్యేక హోదా సాధించలేదని, సిపిఎస్ రద్దు చేయలేదని అన్నారు. జాబ్ క్యాలెండర్ విడుదల కాలేదన్నారు. మెగా డిఎస్సీ ఊసేలేదన్నారు. అందుకే ప్రజలు సరైన తీర్పు ఇచ్చారని అన్నారు. ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనార్టీలను జగన్‌రెడ్డి మోసం చేసినందుకే ఈ తీర్పు ఇచ్చారన్నారు. ఎస్సీ,ఎస్టీ, బిసి, మైనార్టీలపై హత్యలు అత్యాచారాలు, అరాచకాలు జరుగుతున్నా జగన్‌రెడ్డి నోరు మెదపనందుకే ఈ జగన్ పాలనను ప్రజలు ఓట్లతో అథ:పాతాళానికి తొక్కారని అన్నారు. రాజధాని పేరుతో మూడుముక్కలాట ఆడి రాజధానికి ఒక్క ఇటుక రాయి కూడా వేయకుండా రాష్ట్రానికి రాజధాని లేకుండా చేసినందుకే జగన్‌రెడ్డిని ఘోరంగా ఓడించారని అన్నారు. ఎపికి జీవనాడిగా మారే పోలవరంను ముంచినందుకే వైకాపాను పాతిపెట్టారని అన్నారు. పాలకులు యజమానులు కాదు సేవకులు అనే వాస్తవాన్ని మర్చిపోయి జగన్‌రెడ్డి ఒక హిట్లర్, ముసోలిని, ముషారఫ్‌లను మంచినటువంటి నిరంకుశ, నియంతృత్వ పాలన సాగించారని మండిపడ్డారు. అందుకే ప్రజాగ్రహంలో జగన్‌రెడ్డి కొట్టుకపోయారన్నారు. మళ్లీ ప్రజల తీర్పును అపహాస్యం చేసేలా మాట్లాడటం సిగ్గుచేటని అన్నారు. ప్రజలు విజ్ఞ తతో ఓట్లు వేస్తే ఆ విజ్ఞతను ప్రశ్నించేలా, నిందలు వేసేలా మాట్లాడటం దారుణ మని అన్నారు. తన తప్పిదాలు, తన చేతగానితనాన్ని ప్రజ లపై నెడుతున్న ఏకైక వ్యక్తి జగన్‌రెడ్డి అని అన్నారు. 99 శాతం మేనిఫెస్టో అమలు చేశానని పదేపేద అబద్ధం చెబితే అది నిజం కాదని జగన్‌రెడ్డి గుర్తు పెట్టు కోవాలని విజ్ఞప్తి చేశారు. అధికారంలోకి వచ్చిన వారంలో ప్రజా వేదికను కూల్చి రాష్ట్రం లో అరాచకాన్ని ప్రారం భించారని అన్నారు. ఎస్సీ,ఎస్టీ,మైనార్టీల 138 సంక్షేమ పథకాలను రద్దుచేశారని, సబ్‌ప్లాన్ నిధులు దారిమళ్లించి దోచుకున్నారన్నారు. అన్న క్యాంటీన్లను రద్దుచేసి పేదల పొట్టకొట్టారని ధ్వజమెత్తారు. పెళ్లికానుకను రద్దుచేసి ఆడబిడ్డలకు అన్యాయం చేశారన్నారు. మద్యపాననిషేధం అని బ్రాందీ షాప్‌లను సొంతం చేసుకుని కల్తీమద్యం, నాసిరకం మద్యంతో ప్రజల ప్రాణాలు తీశారన్నారు. వ్యక్తుల ఆస్తులను కొల్లగొట్టటానికి ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ తీసుకొచ్చారన్నారు. రోడ్లు అధ్వానంగా ఉన్నా గుంతలు కూడ పూడ్చలేదన్నారు. జగన్‌రెడ్డి రాజకీయాల్లోకి వచ్చింది డబ్బులు కూడబెట్టుకోవటానికేనని, ప్రజలకు సేవ చేయటానికి కాదన్నారు. నాయకుడు ఎపుడూ ప్రజలతో మమేకం కావాలని, ప్రజల సమస్యలను పట్టించుకోవాలని ప్రజల్లో ఉండాలని దాన్ని జగన్‌రెడ్డి మరిచారన్నారు. ఇటీవల ఈవిఎంల తీర్పుపై వైఎస్సార్సీ నేతల మాటలు ప్రజాస్వామ్య తీర్పును కించపరచటమేనని అన్నారు. ప్రజలు చాలా కసితోఓట్లు వేశారన్నారు.

## మామ కళ్లలో ఆనందం నింపిన అల్లుళ్లు

### - బాలయ్య ఇద్దరు అల్లుళ్లకు రికార్డు స్థాయి మెజారిటీ
### - హ్యాట్రిక్ సాధించిన బాలయ్య


ఎం.శ్రీభరత్


నందమూరి బాలకృష్ణ


నారా లోకేష్

**(ప్రభాతవార్త న్యూస్ నెట్‌వర్క్)** :ఈసారి ఆంధ్రప్రదేశ్ ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ కూటమి ప్రభంజనం సృష్టిస్తే బాలయ్య కుటుంబంలో ఏకంగా ముగ్గురు ప్రజాప్రతినిధులుగా ఎన్నికయ్యారు. నందమూరి బాలకృష్ణ అనంతపురం జిల్లా హిందూపూర్ నుంచి మూడవ సారి ఎమ్మెల్యేగా గెలిచి హ్యాట్రిక్ సాధించారు. ఆయన పెద్ద అల్లుడు నారా లోకేష్ మంగళగిరి నుంచి ఎమ్మెల్యేగా విజయం సాధించారు. ఇక చిన్న అల్లుడు ఎం.శ్రీభరత్ విశాఖపట్నం నుంచి పార్లమెంటు సభ్యుడిగా గెలుపొందారు. ఈ గెలుపులు కూడా ఆషామాషిగా కాకుండా రికార్డులను సృష్టించారు. నారా లోకేష్ మంగళగిరి నుంచి ఏకంగా 91 వేల 413 ఓట్ల మెజారిటీతో విజయం సాధించారు. 1985 తరువాత మంగళగిరిలో తెలుగుదేశం పార్టీ ఇప్పటి వరకు విజయం సాధించలేదు. 85 తరువాత జరిగిన ఎన్నికల్లో మిత్రపక్షాలకు ఈ స్థానాన్ని కేటాయిస్తూ వచ్చారు. అయితే 2014, 2019లలో తెలుగుదేశం పార్టీ పోటీ చేసి పరాజయం చవిచూసింది. 2019లో నారా లోకేష్ ఈ స్థానం నుంచి పోటీ చేసి ఓడిపోయారు. ప్రస్తుతం అదే స్థానం నుంచి రికార్డు స్థాయిలో విజయం సాధించి తన సత్తాను నిరూపించుకున్నారు. ఇక బాలకృష్ణ చిన్న అల్లుడు ఎం.శ్రీభరత్ విశాఖపట్నం పార్లమెంటు స్థానం నుంచి పోటీ చేసి ఏకంఆ 5 లక్షల 4 వేల 247 ఓట్లతో విజయం సాధించారు. విశాఖపట్నం పార్లమెంటు స్థానానికి ఇప్పటి వరకు 18 సార్లు ఎన్నికలు జరగ్గా కేవలం మూడు సార్లు మాత్రమే తెలుగుదేశం పార్టీ విజయం సాధించింది. 2019 ఎన్నికల సమయంలో భరత్ ఈ స్థానం నుంచి పోటీ చేసి కేవలం సుమారు నాలుగు వేల ఓట్లతో పరాజయం పొందారు. అప్పటి నుంచి విశాఖపట్నంపై మరింతగా దృష్టి సారించి ప్రజలకు చేరువయ్యారు.

దీనితో ఈసారి ఎన్నికల్లో ఘన విజయం సాధించారు. అదే విధంగా బాలకృష్ణ కూడా హిందూపురం నుంచి హ్యాట్రిక్ సాధించారు. బాలకృష్ణకు 32 వేల 597 ఓట్ల మెజారిటీ వచ్చింది.

## లోకో పైలట్‌ల అప్రమత్తతతోనే ప్రమాదాల నివారణ..


**- డిఆర్ఎం వినీత్‌సింగ్**

**గుంతకల్లు రైల్వే, జూన్ 5 ప్రభాతవార్త** రాయలసీమలో నైరుతి రుతుపవనాల ప్రభావంతో వర్షాలు ప్రారంభం అయినందున రైల్వే లోకో రన్నింగ్, రైలు మార్గాల నిర్వహణ సిబ ంది నిత్యం అప్రమత్తంగా ఉంటూ విధులు నిర్వర్తించాలని దక్షిణ మధ్య రైల్వే గుంతకల్లు డిఆర్ఎం వినిత్‌సింగ్ పేర్కొన్నారు. బుధవారంస్థానిక చీఫ్ క్ర్యూ కంట్రోలర్, రైల్వే మజ్దూర్ యూనియన్ డివిజనల్ కార్యాలయాల్లో ఏరాపటు చేసిన భద్రతా సస్సులు జరిగాయి. ఈ సందర్భంగా డిఆర్ఎం వినిత్‌సింగ్ మాట్లాడుతూ.. విధుల నిర్వహణలో లోకో రన్నింగ్ సిబ్బంది ఎంతో అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఏ మాత్రం ఆలస్యం వహించిన ఘోర ప్రమాదాలు సంభవించే ప్రమాదం ఉందని హెచ్చరించారు. తద్వారా రైల్వేతోపాటు, సిబ ్బంది క ఉటుంబాలు సైతం సమస్యలు ఫేస్ చేయాల్సి ఉంటుందన్నారు. అనంతరం మజ్దూర్ యూనియన్ డివిజనల్ కార్యాలయంలో ఇంజినీరింగ్ విభాగం ఏర్పాటు చేసిన భద్రతా సదస్సు జరిగింది. ఈ సందర్భంగా సీనియర్ డిఇఎన్(స్వయం) ఉన్నం అక్కిరెడ్డి మాట్లాడుతూ.. ప్రస్తుత వర్షాకలంలో రైలు మార్గాల నిర్వహణ విభాగం చాలా అప్రతమత ంగా ఉండాలన్నారు. వర్షాకాలంలో రైలు మార్గం పటిష్టంగా ఉండేలా తగు చర్యలు తీసుకోవాలని, రాత్రి వేళల్లో పెట్రోలింగ్ వ్యవస్థను బలోపేతం చేయడానికి ప్లాన్ రూపొందించి అమలు చేయాలని కోరారు. వంతెనల వద్ద గరిష్ట స్థాయికి మించి నీటి ప్రవాహం ఉండే తక్షణమే పై అధికారుల దృష్టికి తీసుకెళ్లాలన్నారు.

# అప్పుడు తగ్గాడు.. ఇప్పుడు నెగ్గాడు

### ఎపి రాజకీయాల్లో కీలక పాత్ర పోషిస్తున్న పవన్

**విజయవాడ,జూన్5,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్ర రాజకీయాల్లో అతనో సంచలనం.అధికారానికి అతీతంగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి పోరాటం సాగిస్తున్న నేత.అతనే పవన్ కల్యాణ్,గత పదేళ్ళగా ఏపీ రాజకీయాల్లో ప్రభుత్వ వ్యతిరేక విధానాలపై పోరాటం సాగిస్తున్నాడు.2014లో జనసేన రాజకీయ పార్టీని స్థాపించి,వార్తల్లో నిలిచిన ఆయన ఏపీలో టీడీపీ,బిజెపీకూటమికి మద్దతుగా నిలిచాడు.2014 నుంచి 2019 నడుమ ఆయన రాష్ట్ర రాజకీయాల్లో కీలకంగానే వ్యవహరించారు.ఒక పక్క సినిమాల్లో నటిస్తునే తన జనసేన పార్టీ ఉనికిని చాటే ప్రయత్నం చేసాడు.తాను మద్దతుగా నిలిచిన ఎన్టీఏ కూటమి ప్రభుత్వం రాష్ట్రంలో అనుసరిస్తున్న విధానాలను వ్యతిరేకించారు.2019 సార్వత్రిక ఎన్నికల్లో ఆయన బహుజన సమితి,సీపీఐ.సీపీఎం పార్టీలతో కలిసి ఆయన పోటీ చేసారు.దాదాపు 160 సీట్లుకు ఆ ఎన్నికల్లో ఆయన ఆధ్వర్యంలో కూటమి పోటీ చేసినా,ఒక్క రాజోలు ఆయన పార్టీ గెలిచింది.ఆయన గాజువాక,భీమవరంలో పోటీ చేసి ఒడిపోయారు.అధికార పార్టీ నుంచి ఆయన అనంతర కాలంలో అనేక అభియోగాలు, ఆరోపణలు,వెక్కిరింతలు ఎదుర్కొన్నారు.ఎట్టి పరిస్థితుల్లో అధికారంలో ఉన్న వైకాంగ్రెస్ పార్టీని ఒడించి తీరతామని బీష్మ ప్రతిజ్ఞ చేసారు.ఇందుకోసం ఆయన ప్రభుత్వ వ్యతిరేక ఓటు చీలకుండా టీడీపీతో కలిసి పోటీ చేస్తామని నిర్ణయించారు.బీజెపీతోను జట్టుకట్టారు. పరస్పర విరుద్ధభావాలున్న టీడీపీ,బిజెపీల మధ్య సఖ్యతను కుదిరించారు.ఈ ఎన్నికల్లో ఆయన



టీడీపీతో సర్దుబాటులో 75సీట్లు వరకు ఆశించినా,బిజెపితో పొత్తు నిలవాలంటే కొన్ని త్యాగాలు తప్పవని భావించారు.అందుకే ఆయన 21 అసెంబ్లీ సిగ్మెంటు సీట్లు.రెండు ఎంపీ సీట్లుకు పొత్తుకు అంగీకరించారు.ఇది ఆయన సామాజిక వర్గపరంగా తీవ్ర వ్యతిరేకతను దారి తీసినా,వారిని చివరికి తన బాటలోకి తీసుకుని వచ్చారు.వారహీ యాత్ర, ప్రజాగళం సభలో జనం దగ్గరికి వెళ్ళారు.ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో విరుచుకుని పడ్డారు.సీఎం జగన్ వైఫల్యాలను ఎండ గట్టారు.తూర్పుగోదావరి జిల్లా పిఠాపురం నుంచి రాజకీయ అనుభవం ఉన్న వంగగీతపై ఆయన పోటీ చేసి భారీ విజయం సాధించారు.ఆయన జనసేన తరపున నిలిపిన అభ్యర్దులంతా దాదాపు గెలిచారు.సంఖ్యాపరంగా జనసేన అసెంబ్లీ టీడీపీ తరువాత రెండవ అతిపెద్దపార్టీగా నిలిచారు.అధికార పక్షం నుంచి కనీసం ప్రతిపక్ష హోదా రాని స్దితికి వైకాంగ్రెస్ పార్టీని తోసేసారు.నిజానికి తన 10 ఏళ్ళ సుదీర్ఘ రాజకీయాల్లో పవన్ సాగించిన పోరాటమంతా అటుపోట్లుతోనే సాగింది.కేవలం అభిమానులు, సామాజకీయ వర్గీయుల మద్దతుతోనే అడుగుల వేసిన పవన్ వ్యూహం ఫలిచింది.రెండు ప్రధాన సామాజిక వర్గాలు మధ్య సఖ్యతను కుదిర్చగలిగారు.అందులో 1989 నుంచి దాదాపు 34 ఏళ్ళు వర్గరాజకీయాలతో పచ్చగడివేస్తే మండే స్దితిలో ఉన్న కమ్మ,కాపు వర్గాలను ఆయన సమన్వయ పరిచిన తీరు ప్రశంసనీయంగా నిలిచింది.ఈ వర్గాలు కడుపులో కత్తులు పెట్టుకుని కలిసి పోటీలో నిలిచాయనే వాదనలను పవన్ పటాపంచలు చేసారు.ప్రధాని నరేంద్రమోడీతో అనేక విషయాల్లో విబేధించిన చంద్రబాబును ఆయనతో జట్టు కలిపించడంలో పవన్ విజయవంతం అయ్యారు.జనసేన జెండా పీకేస్తుందనే స్దితి నుంచి విజయకేతనం ఎగుర వేసి,తన దక్షతను నిరూపించుకున్నాడు, ఏ పార్టీనైతే అధఃపాతాళానికి తొక్కుతానన్న పవన్ అదే మాటను నిలుపుకున్నారు.రాష్ట్రం చంద్రబాబు అరెస్ట్‌తో కుదేలైన టీడీపీ వర్గాల్లో పవన్ కల్యాణ్ మంచి జోష్ నిలిపారు.అధికార పార్టీకి వ్యతిరేకంగా ఆయన టీడీపీతో కలిసి నడిపిన ఉద్యమం,చివరికి వైకాంగ్రెస్‌కు ఘోర ఓటమిని ఇచ్చింది.ఆయన హిట్ సినిమాలో ట్రెండ్ డైలాగ్ ' ఆయనకు ఎక్కడ తగ్గాల్లో తెలుసు" అన్నట్లు ఎన్నికల సంగ్రామంలో తగ్గించుకున్నాడు,.పంతం నెగ్గించుకున్నాడు. పవన్ సాధించిన విజయం ఆయన కుటుంబాల్లో ఉత్సాహన్ని నింపింది.ముఖ్యంగా గతంలో ప్రజా రాజ్యం పార్టీ ఏర్పాటు చేసి,అనుకున ఫలితాలను సాధించిన మెగాస్టార్ చిరంజీవి తమ్ముడు విజయంతో సంబురపడుతున్నారు.

## రాష్ట్రంలో ఫోన్ ట్యాపింగ్ జరిగింది

**టిడిపి అధినేత డొక్కా మాణిక్యవరప్రసాద్**

**విజయవాడ,జూన్ 5,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీలోను తెలంగాణా మాదిరిగ ఫోన్ ట్యాపింగ్ జరిగిందని మాజీ మంత్రి,టీడీపీ అధినేత డొక్కా మాణిక్యవరప్రసాద్ ఆరోపించారు.ఆయన బుధవారం మీడియాతో మాట్లాడుతూ ఏపీ ప్రభుత్వ సలహదారుడు సజ్జల రామకృష్ణారెడ్డి ఆధ్వర్యంలో ప్రముఖ నాయకుల ఫోన్ ట్యాపింగ్ జరిగిందన్నారు.ప్రజాప్రతినిధుల ఫోన్లు,వారి వ్యక్తిగత సంభాషణలను రికార్డు చేసారని చెప్పారు.దీని ఆధారంగానే ప్రభుత్వం బెదిరింపులకు పాల్పడిందన్నారు. వైకాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం చేసిన ఈ ట్యాపింగ్‌పై విచారణ జ ం ా ల న ్ న ం ్ . జ గ ్ న ్ అహంభావం.ఎస్టీ,ఎస్సీ.బీసీ వర్గాల పట్ల అతిని చులన భావం ప్రజలకు స్పష్టంగా అర్ధమైందన్నారు.అందుకే అతని కపట ప్రేమకు అదే రీతిలో బడుగు,బలహీనవర్గాలు బ్యాలెట్‌తో బదులు చెప్పారన్నారు.జగన్ వాళ్ళ ప్రేమ ఏమైందంటున్నారని,మీకు లాగే వారికి మీ పట్ల ప్రేమ చూపించారన్నారు.ప్రచారం తప్ప ఎంత మందికి జగన్ ప్రభుత్వం నిజంగా సంక్షేమం అందించో చెప్పాలన్నారు.ఒక ఎంఎల్‌సీ స్దాయి లో తాను సీఎం జగన్‌ను కలువాల నుకుంటే అవకాశం లభించలేదన్నారు. ఇంత కన్నా దళిత ప్రజాప్రతినిధుల పట్ల ఆయన వైఖరికి నిదర్శనం ఏమీ కావాలన్నారు. అన్నింటికి సజ్జల బదులు చెప్పిన పరిస్దితులు న్నాయన్నారు. ఉద్యోగులను, ఉపాధ్యా యులను. అంగన్‌వాడీలను సజ్జల బెదిం చాడన్నారు. కనీసం వారి గోడు జగన్ విని లేదన్నారు. అందుకు తగిన మూల్యం చెల్లిం చారన్నారు. జగన్ రాజకీయ చరిత్ర ముగిసిందన్నారు.

# తిరుమల సమాచారం

## కూటమి విజయంతో అభిమానుల మొక్కులు



**తిరుమల,జూన్ 5ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో టిడిపి,జనసేన, బిజెపి కూటమి అభ్యర్థులు విజయం సాధించడంతో అభిమానులు ఏడుకొండల వేంకటేశ్వరస్వామికి మొక్కులు తీర్చుకున్నారు. ముఖ్యంగా టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు సొంత జిల్లాలో తిరుపతి, చిత్తూరు జిల్లాల్లో దాదాపు 12మంది ఎమ్మెల్యేలు, ఒక ఎంపి గెలుపోందడంతో తిరుపతి రూరల్ టిడిపి నాయకులు బుధవారం ఉదయం తిరుమలకు చేరుకున్నారు.

ఆలయం ఎదురుగా అఖిలాండం వద్ద కొబ్బరికాయలు కొట్టి మొక్కులు చెల్లించుకున్నారు. నూతనంగా ఏర్పాటయ్యే టిడిపి ప్రభుత్వం ప్రజల సంక్షేమానికి, మెరుగైన పాలన సాగిస్తుందని, అందుకు వెంకన్న ఆశీస్సులు ఇవ్వమని వేడుకున్నామన్నారు.

## సింధూరార్చనతో కాంతులీనిన బాలాంజనేయుడు

### - ముగిసిన హనుమత్ జయంతి ఉత్సవాలు

**తిరుమల, జూన్ 5ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగవైకుంఠం తిరుమలలోని ఆకాశగంగ ప్రాంతం అంజనాద్రిపర్వతాల్లో జన్మించిన బాలాంజనేయునికి బుధవారం సింధూరార్చన అభిషేకం నిర్వహించారు. ఐదురోజుల హనుమత్ జయంతోత్సవాల్లో భాగంగా చివరిరోజు బుధవారం ఉదయం అంజనాద్రిలో బాలాంజనేయునికి, అంజనాదేవికి ఎంతో ప్రీతిపాత్రమైన సింధూరంతో విశేష అభిషేకాలు, అర్చన చేశారు. శ్రీరామచంద్ర మూర్తికి, బాలాంజనేయునికి పుష్ప, తులసీ అర్చన చేశారు. టిటిడి వైఖానస ఆగమ సలహాదారుడు మోహనరంగాచార్యులు మాట్లాడుతూ సింధూరం ధరించిన వారికి ఆయురారోగ్యాలు, అష్టయిశ్వర్యాలు, కీర్తి గడిస్తారని తెలిపారు. సింధూరార్చన విశిష్టత, హనుమత్ వైభవం, అంజనాద్రి పర్వతం



గురించి వివరించారు. బాలాంజనేయస్వామికి, సుదర్శనచక్రానికి పంచామృత స్నపన తిరుమంజనం ఆలయ అర్చకులు శాస్త్రోక్తంగా నిర్వహించారు.

## కూటమి ప్రభుత్వం ఏర్పడక ముందే టిటిడి పాలకమండలిపై ఆశావహులు

**తిరుమల,జూన్ 5ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగ ప్రత్యక్షదైవమ్ ఏడుకొండల వేంకటేశ్వరస్వామి ఆలయ పాలన వ్యవహారాలు, భక్తులకు సౌకర్యాలు కల్పనపై పనిచేసే ధర్మకర్తల మండలి నియామకంపై పలువురు కూటమి పార్టీల ప్రజాప్రతినిదులు దృష్టి సారిస్తున్నారు. మంగళవారం కూటమి పార్టీల్లోని టిడిపి, జనసేన, బిజెపి పార్టీలు భారీగా విజయం సాధించడంతో ఆంధ్రప్రదేశ్‌లో 9వతేదీ కూటమి ప్రభుత్వం ఏర్పాటుకానుంది. అయితే ఇప్పటికే ఎంతో ప్రతిష్టాత్మకమైన టిటిడి ధర్మకర్తలమండలి ఛైర్మన్ పదవికోసం పలువురు ఆశావహులు తమ పేర్లు అధినేత వద్దకు చేరవేసిరనట్లు తెలుస్తోంది. ప్రస్తుతం ఆపద్ధర్మంగా ఉన్న వైసిపి ప్రభుత్వంలోని టిటిడి ధర్మకర్తలమండలి ఛైర్మన్ పదవికి తిరుపతి మాజీ ఎమ్మెల్యే భూమన కరుణాకర్‌రెడ్డి రాజీనామా చేసిన విషయం విదితమే. దీంతో టిటిడి ఛైర్మన్ పదవికోసం పోటీలో ఉన్న వారిలో కృష్ణాజిల్లా పెడన నియోజకవర్గం బూరగడ్డ వేదవ్యాస్ పేరు పరిశీలనలో ఉన్నట్లు తిరుమలలో చర్చ మొదలైంది.

మరీ ప్రభుత్వం ఏర్పాటు తరువాత ఎన్ని రోజులుకు నామినేటెడ్ పోస్టుల భర్తీ చేపడతారనేది చంద్రబాబునాయుడు, పవన్‌కల్యాణ్, లోకేశ్‌ల నిర్ణయంపై ఆధారపడనుంది.

## మళ్లీ ప్రజలకు సేవచేసే అవకాశం టిడిపి ఎంపి వేమిరెడ్డి, ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి



**తిరుమల,జూన్ 5ప్రభాతవార్తప్రతినిధి:** ప్రజా సేవలో, సామాజిక సేవలో కొనసాగుతున్న ఇద్దరు ప్రజాప్రతినిధులు మరోసారి ప్రజలకు సేవచేసుకునే భాగ్యం కలిగింది. ఇప్పటివరకు ఎంపిగా కొనసాగిన వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి మళ్ళీ నెల్లూరు ఎంపిగా గెలిచారు. ఈ సారి టిడిపి తరఫున ఆయన విజయం సాధించాడు. ఆయన సతీమణి వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి ఎమ్మెల్యేగా గెలిచారు. ఇద్దరూ బుధవారం ఉదయం తిరుమలకు చేరుకుని విఐపి బ్రేక్ దర్శనంలో స్వామివారిని దర్శించుకున్నారు. కానుకలు సమర్పించారు.

రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. టిటిడి ఆలయ అధికారులు స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు. ప్రజాసేవలో నిరంతరం ఉండేలా స్వామివారు ఆశీర్వదించారని విశ్వాసం వ్యక్తం చేశారు.

## కరుణించిన రుతుపవనాలు తిరుమల, తిరుపతిలో జోరువర్షం

**తిరుమల,జూన్ 5ప్రభాతవార్తప్రతినిధి:** ఈశాన్య రుతుపవనాల ప్రభావంతో బుధవారం ఉదయం నుండి మేఘావతమైన ఆకాశం ఒక్కసారిగా మధ్యాహ్నం చల్లబడి వర్షించడంతో బలమైన వర్షం కురిసింది. రెండురోజులుగా ఆకాశంలో వాతావరణంలో మార్పులు రావడంతో బుధవారానికి వర్ష రూపంలో ప్రభావం చూపింది. తిరుమల కొండపై, తిరుపతిలోనూ సుమారు 20 నిమిషాలు పాటు బలమైన వర్షం కురిసింది. వర్షంతో వాతావరణం మారిపోయి చల్లటిగాలులు వీస్తున్నాయి. ఆలయం పరిసరాల్లో వాననీరు నిలిచింది. మధ్యాహ్నం కురిసిన వర్షంతో



భక్తులు ఆలయంలోపలకు, వెలుపలకు తడుస్తూ సేదదీరారు. రెండురోజులు వరుసగా కురుస్తున్న వానలకు తిరుమలకొండ బాగా చల్లబడింది. సాయంత్రం తిరుమలలో, తిరుమలఘాట్‌లో పొగమంచు కమ్మేసింది. ఆలయం ముందువైపుకు భక్తులను కూడా అనుమతించలేదు.

వార్త

ఈ ప్రపంచం మార్పును ద్వేషిస్తుంది. కాని మార్పు మాత్రమే అభివృద్ధి కనపరచగల ఏకైక సాధనం.

-ఛార్లెస్ కాథరింగ్

# పటిష్టమైన చట్టమే పరిష్కారం

రైతులను నిలువునా దగా చేస్తూ వారి ఆత్మహత్యలకు కారణమవుతున్న నకిలీ,నాసిరకం విత్తనాలను అరికట్టడంలో అధికార యంత్రాంగం విఫలమవుతున్నది. ఫలితంగా కావలిసిన నాణ్యమైన విత్తనాలు లభించక అన్నదాతలు పడుతున్న ఇబ్బందులు వర్ణనాతీతంగా ఉన్నాయి. ఈసారి ఒకపక్క వాతావరణ శాఖ అంచనాల కంటే ముందుగానే నైరుతీ రుతుపవనాలు తెలుగు రాష్ట్రాల్లో ప్రవేశించాయి.దీంతో రైతులు సాగుకు అవసరమైన విత్తనాలు, ఎరువులు, క్రిమిసంహారక మందులు లాంటివాటి కొరకు క్యూలు కడుతున్నారు. అంతర్జాతీయ మార్కెట్‌ను దృష్టిలో ఉంచుకొని ఈసారి పత్తికి మంచి ధర వస్తుందనే అంచనాలతో తెలంగాణలో భారీ ఎత్తున పత్తిసాగుకు రైతులు సమాయత్తం అవుతున్నారు.అయితే ఇందుకు అనుగుణంగా విత్తనాలు సరఫరా చేయడంలో అధికార యంత్రాంగం సమర్థవంతంగా పని చేయలేకపోతున్నది.నకిలీ, నాసిరకం విత్తనాలను సరఫరా చేసి రైతులను మోసం చేసే వారిని ఏ పరిస్థితుల్లోనూ వదిలిపెట్టేదిలేదని పిడి చట్టాన్ని ప్రయోగించి కటకటాల వెనక్కి పంపేందుకు కూడా వెనుకాడమని పాలకులు హెచ్చరికల మీద హెచ్చరికలు చేస్తున్నా ఈ నకిలీ విత్తన వ్యాపారులు అవేమీ పట్టించుకునే పరిస్థితుల్లో లేరు. ఈ యేడాది తెలంగాణలో వానాకాలం కోటిముప్పైనాలుగు లక్షల ఎకరాల విస్తీర్ణంలో వరి,పత్తి,మొక్కజొన్న, సోయాబీన్ కంది పెసర్లు లాంటి పంటలను సాగు చేయాలని ప్రభుత్వం ప్రణాళికను సిద్ధం చేసింది. రైతులకు ఇందుకు అవసరమైన విత్తనాల సరఫరా చేయాలని నిర్ణయించింది. గత యేడాది దాదాపు నలభైఐదు లక్షల ఎకరాల్లో పత్తి పంట సాగుకాగా,ఈసారి దాన్ని యాభైఆరు లక్షల వరకు విస్తరించాలని ప్రభుత్వం అంచనా వేసింది.అయితే ఇందుకు సరిపడ విత్తనాల ప్యాకెట్లను అందుబాటులో ఉంచుతామని ప్రభుత్వం ప్రకటించినా క్షేత్రస్థాయిలో పరిస్థితులు భిన్నంగా ఉన్నాయి. అయితే రైతులు కొన్ని కంపెనీల బ్రాండ్ ఉన్న విత్తనాలకే ప్రాధాన్యత ఇవ్వడం వల్ల ఈ కొరత ఏర్పడుతున్నదని ప్రభుత్వమే సరఫరా చేస్తున్నా మిగిలిన కంపెనీల విత్తనాలు రైతులు కొనుగోలు చేయడానికి ఇష్టపడకపోవడంతో సమస్య వస్తున్నదని అధికార వర్గాలు వివరిస్తున్నాయి. మొత్తం మీద విత్తనాల కొరతను ఆసరాగా తీసుకొని నకిలీ విత్తనాల వ్యాపారులు విజృంభిస్తున్నారు.ఈ సీజన్‌లో ఇప్పటికే దాదాపు రెండున్నర కోట్ల రూపాయల విలువైన నకిలీ పత్తి విత్తనాలు టాస్క్‌ఫోర్స్ సిబ్బందికి పట్టుబడింది. ఈ సందర్భంగా ముప్పైమూడు మందికిపైగా అరెస్టుచేశారు. ప్రతి యేడాది ఇలాగే పెద్దఎత్తున నకిలీ విత్తనాలు సరఫరా చేసే వ్యాపారులు పట్టుబడుతూనే ఉన్నారు,కేసులు పెడుతూనే ఉన్నారు. వారు తిరిగి వచ్చి అదే వ్యాపారంలో ఏదోవిధంగా కొనసాగుతూనే ఉన్నారు. అయితే సరఫరా అవు తున్న నకిలీవిత్తనాల్లో పట్టుబడుతున్నది పదిశాతం కూడాఉండకపోవచ్చునని వ్యవసాయరంగ నిపుణులు అభిప్రాయపడుతున్నారు. ఇక కూరగాయలకు సంబంధించిన నకిలీ విత్తనాలకు అదుపే లేకుండాపోతున్నది. రసీదులు, బిల్లులు ఎలాంటి ఆధారాలు లేకుండా వేలాది క్వింటాళ్ల కూరగాయలు ఇతర రాష్ట్రాల నుంచి వివిధ మార్గాల ద్వారా తెలుగురాష్ట్రాలకు తెప్పించి ఇష్టానుసారంగా అమ్ముకుంటున్నారు. రైతులు అడిగినా ఎలాంటి రసీదులు కానీ, ఆధారాలు లేకుండా చర్యలు తీసుకుంటున్నారు. ఈ వ్యాపారం బాహాటంగా జరుగుతున్నా, అధికార వర్గాలకు తెలిసినా మౌనంగా ఉండిపోతున్నారు. రైతులు ఎవరైనా ఫిర్యాదు చేసినప్పుడు రైతులను సముదాయించి రాజీ మార్గాలను అన్వేషిస్తున్నారే తప్ప నిర్దిష్టమైన చర్యలవైపు అడుగులు వేయలేకపోతున్నారు. విత్తనాల కొరత అనేక జిల్లాల్లో స్పష్టంగా కన్పిస్తున్నది. ఈ వ్యాపారాన్ని అడ్డుకునేందుకు గత రెండు, మూడు దశాబ్దాలుగా పాలకులు చేస్తున్న ప్రయత్నాలు సఫలీకృతం కావడం లేదు. పోలీసులన్నా, చట్టాలన్నా, వ్యవసాయ శాఖ అధికారులన్నా భయభక్తులు లేకుండాపోయాయి. అసలు విత్తనచట్టం రైతుల కంటే నల్లబజారు వ్యాపారులకే ఎక్కువగా ఉపయోగకరంగా ఉండడంతో ఈ పరిస్థితి దాపురిస్తున్నది. కొత్త,పటిష్టమైన చట్టం కావాలని రైతులు ఏనాటి నుంచో కోరుతున్నా కార్యరూపం దాల్చడం లేదు. ప్రస్తుతం అమలులో ఉన్న నిబంధనలు అంత కఠినంగా లేకపోవడం కొన్ని కంపెనీలు అధికారులను ప్రభావితం చేస్తూ కొద్ది పాటి జరిమానాలతో తప్పించుకుంటున్నారు. పెద్దసంఖ్యలో రైతులు నష్టపోయినప్పుడు లైసెన్సులు రద్దు చేస్తే ఆ కంపెనీలు మారుపేరుతో అవే విత్తనాలను ప్యాకెట్లు మార్చి రైతులను బురిడీ కొట్టిస్తున్నారు. ఐరోపా దేశాల్లో విత్తన కంపెనీలు తాము తయారు చేసే విత్తనాలకు ప్రభుత్వ ఏజెన్సీల నుంచి ధ్రువీకరణ పత్రం (సర్టిఫికేషన్) తప్పనిసరిగా పొందాలి. కానీ భారత్‌లో ఇందుకు భిన్నంగా ఉంది. ఆ కంపెనీలు తయారు చేసిన విత్తనాలు నాణ్యమైనవేనని తయారు చేసిన కంపెనీలే సొంతంగా ధ్రువీకరించుకొని 'ట్రూత్‌ఫుల్ లేబుల్' అతికించి విక్రయించుకునే అవకాశం చట్టం కల్పిస్తున్నది.ఇలాట్రూత్‌ఫుల్ లేబుల్ అతికించి అమ్ముతున్న వాటిల్లో కూడా నాసిరకం విత్తనాలు ఉండడంతో రైతులు పెద్దఎత్తున నష్టపోతున్నారు. విదేశాల్లో విత్తనాల మోసాలను పకడ్బందీగా నిరోధించడమేకాక రైతులను మోసగిస్తే తీవ్రమైన శిక్షలను అమలు చేస్తున్నారు. భారత్‌లో జరుగుతున్న రైతుల ఆత్మహత్యల్లో అధికశాతం విత్తనాల్లో మోసపోయినవారే. దిగుబడులపై కూడా నాసిరకం విత్తనాలుప్రభావం చూపుతున్నాయి. ప్రజల జీవన ప్రమాణాలు ఆశించిన మేరకు పెరగకపోవడానికి కారణం వ్యవసాయాన్ని నిర్లక్ష్యం చేయడమే.మనదేశానికి సేద్యమే జీవనాధారం అన్న వాస్తవాన్ని గ్రహించి ఆ మేరకు పాలకులు అడుగులు వేయాలి. పటిష్టమైన విత్తన చట్టమే ఈ సమస్యకు పరిష్కారం.

ఉపన్యాసకుడైనా, రచయిత అయినా తన భావాల్ని సంక్షిప్తీకరించడం నేర్చుకోగలిగేంత వరకూ విజయం సాధించలేడు.



ఎమర్సన్

ఎన్నో కష్టనష్టాలు అనుభవించిన తర్వాత కానీ, మనిషికి వినయం, వివేకం రాదు.



ఫ్రాంక్లిన్

# విత్తనంపై ప్రైవేటు పెత్తనం తొలగించాలి

**క్రమంగా ప్రభుత్వాలు దానిని నిర్వీర్యపరిచి, ప్రైవేట్ విత్తన కంపెనీలకు ఉపయోగపడే నిర్ణయాలు తీసుకొంటూ వచ్చారు.విత్తన రంగాన్ని మొత్తంగా దేశ విదేశీ ప్రైవేట్ శక్తులకు అప్పగించేశారు. నేడు, దేశంలో విత్తన రంగాన్ని వారే శాసిస్తున్నారు. వంట చేలో పోగొట్టు కొని వంటింట్లో వెతికితే పరిష్కారం లభించదు. కార్పొరేట్ శక్తుల కబంధహస్తాల నుండి మన విత్తనాలను రక్షించుకోవా లంటే విత్తన రంగంలో ప్రైవేట్ భాగస్వామ్యాన్ని పూర్తిగా నిషేధించాలి. ఐసిఎఆర్‌ను బలోపేతం చేసి వ్యవసాయానికి అవసరమైన అన్ని రకాల నాణ్యమైన విత్తనాలను ప్రభుత్వ మే తయారు చేసి రైతాంగానికి సబ్సిడీపై అందించాలి. ఈ కనీస కర్తవ్యాన్ని పూర్తి చేయకుండా రైతులను ప్రైవేట్ కంపెనీల దయాదాక్షిణ్యాలకు వదిలేసి రైతే రాజని ఎంత జపం చేసినా అర్థం ఉండదు.**

గౌని ఐలయ్య

ఈ సారి వ్యవసాయ సీజన్ ముందస్తుగానే ప్రారంభమైంది. ఇప్పటికే వర్షాలు పడటంతో రైతులు దుక్కులు తయారు చేసుకుని విత్తనాల వెతుకులాటలో పడ్డారు. ఈ ఖరీఫ్ సీజన్లో 1.60 కోట్ల ఎకరాల్లో వ్యవసాయ, ఉద్యానపంటలు సాగవుతాయనీ, ఇందులో వరి 65లక్షల ఎకరాలు, పత్తి తదితర పంటలు 60.53 లక్షల ఎకరాల్లో సాగవుతాయనీ రాష్ట్ర వ్యవసాయ శాఖ ప్రకటించింది. వీటికి వరి విత్తనాలు 16.50లక్షల క్వింటాళ్లు. పత్తి విత్తనాలు 54 వేల క్వింటాళ్లు, మొక్కజొన్నలు 48వేల క్వింటాళ్లు అవసరం అవుతాయని అంచనా. రైతాంగానికి విత్తన కొరత రాకుండా చూస్తామని ప్రభుత్వం ప్రకటిస్తున్నప్పటికీ నిర్దిష్టమైన విత్తన సరఫరా ప్రణాళికేదీ వారి వద్ద లేదు. రాష్ట్రంలో ప్రైవేటు కంపెనీలు విచ్చలవిడిగా నకిలీ విత్తనాలను మార్కెట్లో ప్రవేశపెట్టి రైతాంగానికి అంటకడుతున్నారు. లాభాపేక్షే లక్ష్యంగా పనిచేసే ప్రైవేట్ విత్తన సంస్థల ప్రచార ఉచ్చులో పడి వారి పుచ్చు విత్తనాలతో ప్రతి సంవత్సరం రైతులు తీవ్రంగా నష్టపోతున్న విషయం తెలిసిందే. ఇప్పటికే అనేక జిల్లాల్లో విత్తనాల దుకాణాలపై విజిలెన్స్ దాడులు జరిగి కేసులు నమోదు చేస్తున్నవార్తలు కూడా వస్తున్నాయి. ఇదంతా కూడా గొంగట్లో అన్నం తింటూ వెంట్రుకలు ఏరుకోవడం లాంటిదే. విత్తనాల మీద పెత్తనమంతా ప్రైవేట్ శక్తులకు కట్టబెట్టి వాళ్లను నకిలీ విత్తనాలు సరఫరా చేయకుండా కట్టడి చేస్తామనటం జరిగే పనికాదు. నకిలీ విత్తనాల వలన పైర్లకు అనేక రకాల చీడపీడలు, చెప్పలేని కొత్త కొత్త వైరస్‌లు సోకి పంట చేతికి రాని స్థితిని రైతులు ఎదుర్కొంటున్నారు.ప్రధానంగా పత్తి,మిర్చి,తదితర వాణిజ్య పంటలను సాగుచేస్తున్న రైతులు లక్షల రూపాయలు పెట్టుబడి పెట్టి నకిలీ విత్తనాల వలన చీడపీడల బారిన పడి కోలుకోకుండా నష్టపోయి బతుకు భరోసా లేని స్థితిలో ఆత్మహత్యల బారిన పడుతున్నారు. ప్రతి సంవత్సరం ఇదే తంతు రొటీన్‌గా జరుగుతున్నా తగిన విత్తన ప్రణాళికను రూపొందించి నాణ్యమైన విత్తనాలను రైతులకు అందించడంలో పాలకులు విఫలమవుతున్నారు. వ్యవసాయంలో విత్తనాల సేకరణ అత్యంత ప్రధానమైనది. కానీ నేడు విత్తనాలు రైతుల చేతుల్లో నుండి బహుళ జాతి సంస్థ చేతుల్లోకి వెళ్లాయి. భారత వ్యవసాయ పరిశోధనా మండలి ఎంతోకృషి చేసి సాధించిన విత్తనాభివృద్ధి టెక్నాలజీని కూడా ప్రైవేట్‌కంపెనీలు కాపీ కొట్టి లాభాలు దండుకొంటున్నాయి. దేశంలో మొత్తం ప్రైవేట్ విత్తన కంపెనీలు 540 ఉండగా వాటిలో 80 మాత్రమే విత్తన పరిశోధన, అభివృద్ధి ప్రయోగశాలలను కలిగి ఉన్నాయని పార్లమెంటరీ స్థాయి సంఘం నివేదికలో వెల్లడించింది. ప్రభుత్వ సంస్థల విత్తనాలనే ఉత్పత్తి చేసి తమ బ్రాండ్లతో విడుదల చేస్తున్న ఈ ప్రైవేట్ కంపెనీల విత్తనాలే 2020 నాటికి మొత్తం విక్రయంలో 64.46 శాతానికి చేరాయి. నయా ఉదారవాద విధానాలు అమలులోకి వచ్చిన తర్వాత 1991 నుండి విత్తన పరిశ్రమలోకి 100 శాతం విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులనుప్రభుత్వం



అనుమతిస్తున్నది. దీనితో విత్తనాలపై బహుళజాతి కంపెనీల గుత్తాధిపత్యం పెరిగిపోయింది. ఫలితంగా విత్తన ఉత్పత్తిలో ప్రైవేట్, కార్పొరేట్ శక్తులు ఆధిపత్యం సంపాదించి 70శాతానికిపైగా విత్తనాలను వారే సరఫరా చేస్తున్న దుస్థితి ఏర్పడింది. పురుగుమందుల మార్కెట్ కూడా కార్పొరేట్ శక్తుల చేతుల్లోనే ఉన్నందున వారి లాభాల కోసం నకిలీ విత్తనాల తయారీ అనివార్యమవుతుంది. రైతాంగం నష్టాల్లో, కష్టాల్లో కూరుకుపోవడానికి ఇది ప్రధాన కారణంగా పనిచేస్తున్నది. ఇది చాలదన్నట్టు ఇటీవల కాలంలో అమెరికన్ కార్పొరేట్ శక్తుల అవసరాలకు అనుగుణంగా మన వ్యవసాయ ఆర్థిక వ్యవస్థను అనుసంధానం చేసే విధంగా కేంద్ర ప్రభుత్వం నిర్ణయాలు చేస్తుంది. అమెరికాతో కలిసి ఏర్పాటు చేసిన నాలెడ్జి ఇనిషియేటివ్ ఆన్ అగ్రికల్చర్ వ్యవసాయ పరిశోధన విస్తరణ సేవల్లో సహాయం చేస్తుందని చెపుతున్నారు. వాస్తవానికి భారత వ్యవసాయ పరిశోధనా మండలి కింద అనేక కేంద్ర సంస్థలు, వ్యవసాయ విశ్వవిద్యాలయాలు, కాలేజీలు, ఇతర సంస్థలు ఉన్నాయి. ఏడువేల మందికిపైగా శాస్త్రవేత్తలు, 40వేల మందికిపైగా విస్తరణ సిబ్బంది ఉన్నారు. మన శాస్త్రవేత్తలు, సాంకేతిక సిబ్బందితో అమెరికా వ్యవసాయ వాణిజ్య సంస్థలు సంబంధాలు పెట్టుకునేందుకు నాలెడ్జి ఇనిషియేటివ్ ఆన్ అగ్రికల్చర్‌ను (కెఐఎ)ఒక సాధనంగా వాడుకుంటున్నాయి. ఈ సంస్థను పర్యవేక్షణ చేసేందుకు ఏర్పాటు చేసిన పాలక మండలిలో అమెరికాలోని బడా వ్యవసాయ వాణిజ్య కార్పొరేట్ సంస్థల ప్రతినిధులు సభ్యులుగా ఉన్నారు. అమెరికావైపు నుండి ఉన్న ఎనిమిది మంది సభ్యుల్లో మోన్‌శాంటో, వాల్‌మార్ట్ లాంటి బహుళజాతి సంస్థ ప్రతినిధులు సభ్యులుగా ఉన్నారంటేనే ఈ సంస్థ లక్ష్యం ఏమిటో అవగతం అవుతుంది. మన టెక్నాలజీని ఉపయోగించుకొని అమెరికన్ వ్యవసాయ కార్పొరేట్ సంస్థలకు భారీ లాభాలు సంపాదించిపెట్టడానికి,అభివృద్ధి చేస్తున్న వ్యవసాయ టెక్నాలజీ, విత్తనాలపై వారు పేటెంట్‌హక్కులు పొందడానికే (కెఐఎ)ను ఏర్పాటు చేశారు. దీనివలన మన వ్యవసాయ రంగం, రైతులు మరింత సంక్షోభంలోకి కూరుకుపోయే పరిస్థితి ఏర్పడుతుంది. 1960 దశకంలో వచ్చిన హరిత విప్లవంలో ఐసిఎఆర్ కృషి ప్రధానమైనది. 1969 నుండి ప్రభుత్వ పరిశోధనా సంస్థలే వివిధ పంటలకు సంబంధించిన 5700రకాల విత్తనాలను విడుదల చేశాయి. క్రమంగా ప్రభుత్వాలు దానిని నిర్వీర్యపరిచి, ప్రైవేట్ విత్తన కంపెనీలకు ఉపయోగపడే నిర్ణయాలు తీసుకొంటూ వచ్చారు.విత్తన రంగాన్ని మొత్తంగా దేశ విదేశీ ప్రైవేట్ శక్తులకు అప్పగించేశారు. నేడు, దేశంలో విత్తన రంగాన్ని వారే శాసిస్తున్నారు. పంట చేలో పోగొట్టుకొని వంటింట్లో వెతికితే పరిష్కారం లభించదు. కార్పొరేట్ శక్తుల కబంధహస్తాల నుండి మన విత్తనాలను రక్షించుకోవాలంటే విత్తన రంగంలో ప్రైవేట్ భాగస్వామ్యాన్ని పూర్తిగా నిషేధించాలి. ఐసిఎఆర్‌ను బలోపేతం చేసి వ్యవసాయానికి అవసరమైన అన్ని రకాల నాణ్యమైన విత్తనాలను ప్రభుత్వమే తయారు చేసి రైతాంగానికి సబ్సిడీపై అందించాలి. ఈ కనీస కర్తవ్యాన్ని పూర్తి చేయకుండా రైతులను ప్రైవేట్ కంపెనీల దయాదాక్షిణ్యాలకు వదిలేసి రైతే రాజని ఎంత జపం చేసినా అర్థం ఉండదు. •

# ఆహార భరోసా పాలకుల బాధ్యత

మేకిరి దామోదర్

ఆరోగ్యం చేజారితే కీర్తి, ధనం,గౌరవం, ప్రతిష్టలు ఇవేవీ మనిషికి ఆనందాన్ని, ఆయుష్షును ఇవ్వలేవు. అందుకే మనిషి ఏది సాధించాలన్నా ముందుగా కావలసింది ఆరోగ్యం. ఆధునిక కాలంలో నేటి ఉరుకులు, పరుగుల జీవితంలోమనిషి సంపాదన ధ్యాసలో పడి ఆరోగ్యం మీద శ్రద్ధ పెట్టడం లేదు. ఇండ్లలో వంట చేసుకునే సమయం లేక, ఉన్నా బద్ధకంతో ఆన్‌లైన్ ఆర్డర్ల ద్వారా ఫుడ్ తెప్పించుకొనే పరిస్థితిచూస్తున్నాం. ఇదే అవకాశంగా చేసుకొని కాలం చెల్లిన మసాలాలు కలిపిన, పాడైపోయిన పదార్థాలు, ఘుమఘుమలాడే వాసనలు, ఆకర్షణీయమైన రంగులతో వేడివేడిగా వడ్డించే హోటళ్లు, రెస్టారెంట్లలో జిహ్వ చాపల్యం మోజులో పడితింటే మాత్రం అనారోగ్యం తప్పదు. ఈ జీవన శైలి మూలంగా వ్యాధుల బారిన పడుతున్నారు. మరోవైపు పదేపదే కాచిన నూనెల వినియోగం,గడువు ముగిసిన ఆహార పదార్థాలు ఆరోగ్యాన్ని పీల్చిపిప్పి చేస్తున్నాయి. హోటళ్లలో ఫ్రిడ్జిలో నిల్వ ఉంచిన పదార్థాలు, నకిలీ వాటర్ బాటిళ్లు, చాక్లెట్లు, మసాలాలు, చీజ్, సిరప్, శాండ్విచ్ బ్రెడ్‌లను అక్రమంగా విక్రయిస్తున్నారు. అంతేకాదు వంటగదులు అపరిశుభ్రం. ఇలా రాష్ట్రంలోని హోటళ్లు, రెస్టారెంట్లు, మండీలు, బేకరీల్లోని ఆహారపదార్థాల పైపై ఆకర్షణకు లోనై కల్తీ ఆహార పదార్థాలు తిన్నవాళ్లకు తిన్నంత అనారోగ్యం అన్నట్లుగా మారిపోయింది. ఈ బాగోతం వివిధ పత్రికల్లో పతాక శీర్షికల్లో రావడంతో రాష్ట్ర ఆహార భద్రతా విభాగం గత 20 రోజులుగా 67చోట్ల తనిఖీలు చేపట్టగా సగానికిపైగా పలు చోట్ల నిబంధనలను ఉల్లంఘించడం, ఆహార కల్తీ ఉన్నట్లుగా తేలింది. చిన్నచిన్న రోడ్డు మీద మొబైల్ ఫుడ్ సెంటర్ల నుండి స్టార్ హోటల్ వరకు ఇదేపరిస్థితి ఉందనేది సత్యం. ఈ తనిఖీల్లో రుచి సంగతి పక్కనపెడితే శుచిశుభ్రత, నాణ్యతను మచ్చుకైనా కానరావడం లేదు. కల్తీ ఆహార విక్రయదారులను కటకటాల్లోకి పంపగా, వారికి బెయిల్ కోసం జడ్జివద్ద ఓ లాయర్ ప్రయత్నించగా మీరు వాళ్లు తయారు చేసిన కల్తీ ఆహారాన్ని



తింటారా అని జడ్జి ప్రశ్నించగా సదరు లాయర్ బెయిల్ పిటిషన్ వాపసు తీసుకోవడం జరిగింది. పై సంఘటన తీవ్రత దృష్ట్యా ప్రభుత్వాలు కఠినంగా వ్యవహరించాలి.ఇలాంటి జీవన శైలి, ఆహారపు అలవాట్లతో గణనీయమైన మార్పులు వస్తుండడం, ఇది ఆరోగ్యంపై పెను ప్రభావాన్ని చూపుతుండటం గమనార్హం.జంక్‌ఫుడ్స్, ఫాస్ట్‌ఫుడ్స్‌కు అలవాటు పడడం, వ్యాయామం లేకపోవడం, భోజనం, నిద్రకు సమయపాలన లేకపోవడంతోనే వ్యాధులు పెరుగుతున్నాయి. ఈ ఆహారంతోనే దాదాపు 56 శాతం వ్యాధులు సంక్రమిస్తున్నాయి అనేది జాతీయ పోషకాహార సంస్థ (ఎన్ఐఎన్) అంచనా.మంచి ఆరోగ్యం కోసం ఏం తినాలి? ఎప్పుడు తినాలి? వంటి అంశాలను 'డైటరీ గైడ్‌లైన్స్ ఫర్ ఇండియన్స్' పేరుతో తాజాగా విడుదల చేసింది. పోషకాహారంతో బిపి, షుగర్, హృద్రోగం తదితర ముప్పులను తగ్గించుకోవచ్చు. 'మై ప్లేట్ ఫర్ డే' కింద ప్రతిరోజు తీసుకునే ఆహారంలో కనీసం 8 రకాల ఆహార పదార్థాలు ఉండాలి. పండ్లు, కూరగాయలు, ఆకుకూరలు ఇతరాలు కలిపి 500 గ్రాముల వరకు ఉండాలి. అందులో అందుబాటులో ఉండే పండ్లు 100గ్రాములు తప్పకుండా ఉంటే మంచిది. రోజువారీ ఆహారం ఇలా ఉండాలి. పండ్లు 100 గ్రాములు,కూరాయలు 400గ్రాములు, తృణధాన్యాలు 250 గ్రాములు, పప్పు దినుసులు, గుడ్లు, మాంసం 85 గ్రాములు, గింజపప్పులు 35 గ్రాములు పాలు లేదా పెరుగు300 మి.మీలు. నూనె, కొవ్వు పదార్థాలు 27 గ్రాములు, ఇలా ప్రతిరోజు సమతుల ఆహారమే ఆరోగ్య సూత్రం. అధికంగా టీ, కాఫీలు తాగవద్దు.ప్రజలకు సమతుల ఆహారంఅందచేసే బాధ్యత ప్రభుత్వాలే తీసుకోవాలి. ఇక్కడ సర్కారు ఒక్కరిదే బాధ్యత కాదు. ప్రజలు ఇందులో భాగస్వామ్యం అవ్వాలి. ప్రభుత్వాలు నిరంతర తనిఖీలు, పరిశీలన, కఠినచర్యలతో సర్కారు శాఖలను గుమ్మాలు తొక్కేదాకా పరుగెత్తించాలి. ప్రజల్లో చైతన్య అవగాహన కార్యక్రమం పెంచాలి. కల్తీ చేస్తున్న, నాణ్యత పాటించని వ్యాపారాలపై కొరడా ఝుళిపించి సమతుల ఆహారం అందించడం ద్వారా ప్రజల ఆరోగ్యానికి భరోసా ఇవ్వడం సాధ్యమవుతుంది. •

# ప్రజావాక్కు



## మోసపోతున్న యువత

విదేశాల్లో ఎసిరూముల్లో డేటాఎంట్రీ ఆపరేటర్ పని రూ. లక్షల్లోసంపాదన అనిచెప్పి నిరుద్యోగ యువతను నమ్మించి విదేశీ ముఠాలకు విక్రయిస్తున్న ముగ్గురు సభ్యులను పోలీసులు ఇటీవల అరెస్టు చేశారు. అంతేకాకుండా చాలా మందిగల్ఫ్ దేశాల్లో ఉద్యోగాలపేరుతో విజిటింగ్ వీసాలపై పంపి మోసం చేస్తున్న ఘటనలు తరచూ వెలుగు చూస్తూనే ఉన్నాయి. అందుకే విదేశాల్లో ఉద్యోగం అంటే ఒకటికి రెండు సార్లు పరిశీలించి నిర్ణయం తీసుకోవాలని నిపుణులు సూచిస్తున్నారు. అయినా నిరుద్యోగ కూపంలో మగ్గుతున్న భారతీయ యువత తరచుగా ఇటువంటి ముఠాల మోసాలకు బలిఅవుతూనే ఉండడం దురదృష్టకరం. విదేశాల్లో ఉద్యోగాల పేరుతో ఆన్‌లైన్‌లో కనిపించే ప్రకటనలు, ఏజెంట్లుచెప్పే ఆకర్షణీయమైన మాటలు నమ్మి మోసపోయే వారి సంఖ్య నానాటికీ పెరుగుతోంది. విదేశాల్లో ఉద్యోగాలంటూ ఆఫర్ ఇచ్చే వ్యక్తులు, సంస్థలపట్ల అప్రమత్తంగా ఉండాలి.

-సి.హెచ్.ప్రతాప్, శ్రీకాకుళం

## రాయితీలపై విత్తనాల సరఫరా చేయాలి

మన రాష్ట్రంలో ప్రతి పంటకి మరలసోకుతున్న గులాబి పురుగు విజృంభించి పంట దిగుబడి బాగా పడిపోతున్నది. దాని వల్ల నష్టపోయిన రైతుల పరిస్థితి మనకు తెలుసు. ఈ చీడ నివారణకు మందు, నివారణ చర్యలు వ్యవసాయ శాఖ ద్వారా రైతులకు అందడం లేదు. మార్కెట్లో దొరికేవి పనిచేయక కొత్తనష్టం వస్తోంది.విత్తన ధరలు ఎక్కువ కారణం కూడా ఒకటి. రాయితీపై పత్తి విత్తనాలను అందచేస్తే చాలా మెరుగవుతుంది. పంట బీమా కూడా మంచిదే.

-బొల్లోజు మేఘనాథ్, విశాఖపట్నం

## ఉపాధి కల్పించాలి

జాతీయ గ్రామీణ ఉపాధి పథకం ద్వారా దేశంలో గ్రామాలలో నైపుణ్యం లేని పేదవారికి సంవత్సరంలో కనీసం 100 రోజుల పాటు ఉపాధి కల్పించేందుకు ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఈ పథకం అనుకున్న లక్ష్యలను సాధించ డంలో విఫలమయింది. పనికి తగిన కూలీ రేట్లు లేకా, సకాలంలో కూలీ డబ్బులుఅందక,డబ్బుల కోసం బ్యాంకుల చుట్టూ తిరగలేక, పేద ప్రజలు దూర ప్రాంతాలకు వలసపోయే పరిస్థితులు ఏర్పడ్డాయి.

-కె.నారాయణ, హైదరాబాద్

## లేజర్ సర్జరీలు ప్రమాదకరం

ఈ మధ్యకాలంలో మున్ముందు ఎంతో బంగారు భవిష్యత్ గల పలువురు సెలబ్రిటీస్, నటిమణులు ఫాట్‌లాస్ సర్జరీ బారిన పడి ప్రాణాలు కోల్పోతుండటం అనేది ఎంతైనా అత్యంత విషాదకరమైన విషయం.అయితే ఈ లేజర్, ప్లాస్టిక్ సర్జరీలు వంటివి చేయించుకోవడం అనేది తప్పనిసరి. పరిస్థితుల్లో ఆరోగ్యం కోసం అయితే పర్వాలేదు కాని అందం కోసం, ముఖ కవళికలు మార్చుకునేందుకు, తమ వెయిట్‌ను తగ్గించుకునేందుకు తమప్రాణాలను సైతం పణంగా పెట్టి మరీ ఇలా సర్జరీల కోసం అరులు చాచడం అనేది ఏమాత్రం ఆరోగ్యకరమైన లక్షణం కాదు. పైగా ఇలాంటి అనాగరిక పంథా అనేది కోరి కోరి సమస్యను కొని తెచ్చుకోవడం కిందకే వస్తుంది తప్ప మరేమి కాదు. గతంలో ఇలాగే తెరమీద సన్నగా కనపడేందుకు లైపోసక్షన్ చేయించుకున్న పంజాబీ నటుడు వివేక్‌షోక్ 2011లో మరణించాడు. అలాగే 2015లో సైతం హీరోయిన్ ఆర్తి అగర్వాల్ ఇలాంటి సర్జరీతోనే ఎంతోవిలువైన ప్రాణాలు కోల్పోవాల్సి రావడం అత్యంత దురదృష్టకరం.

-బుగ్గన మధుసూదనరెడ్డి, నంద్యాలజిల్లా

## డిజిటల్ వ్యవస్థను అనుసంధానం చేయాలి

సార్క్ దేశాలకు ఉన్న సార్క్‌కు బదులుగా బంగాళాఖాతం తీర ప్రాంతాలు,ఆగ్నేయ ఆసియా ప్రాంతాలు దక్షిణ ఆసియా ప్రాంతాలు కలిపి ఒక కూటమి ఫామ్ అయింది. ఈకూటమి వల్ల నేపాల్, భూటాన్ లాంటి భూ పరివేష్టిత దేశాలకు సముద్ర ప్రాంతదేశాలతో సంబంధాలు ఒనగూరే అవకాశంఉంది. చైనా, పాకిస్థాన్‌నుంచి ఎదురవుతున్న సవాళ్లను భారత్ ఎదుర్కోవాలి. చైనా ఉచ్చులో చిక్కుకున్న దేశాలను తనవైపునకు తిప్పుకోవ దానికి ఈవేదిక అత్యవసరం.అంతేకాదు డిజిటల్ ఆర్థిక వ్యవస్థను ఈ కూటమికి అనుసంధానం చేయాలి.

-భారత అవినాష్, జనగామ

## అంతా అవినీతి మయం

మహిళలపట్ల అసభ్యంగా ప్రవర్తించే వారిని, లైంగికంగా వేధించే వారిని తీవ్రమైన నేరాలు చేసిన వారిని ఆదరించి అక్కున చేర్చుకోవడం ఒకవంక ప్రతిపక్ష పార్టీల్లో ఉన్న నాయకులంతా అవినీతి పరులని విమర్శిస్తూ మరో వంక వారిని తమ పార్టీలో చేర్చుకుని ఎన్నికల్లో పోటీ చేసేందుకు టికెట్లు ఇవ్వడం, ఇవ్వన్నీ ఏంటి? స్కాంలు చేసి కోట్ల రూపాయలు సంపాదించడం ఒక్కటే అవినీతి కాదు. ఇలాంటివి కూడా అవినీతి పనులే.

-ఎమ్.ఎస్.శర్మ, హైదరాబాద్

ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు e-mail: editpage@vaartha.com

# ప్రజల విజ్ఞతను చాటి చెప్పిన ఫలితాలు



అన్నవరపు బ్రహ్మయ్య

మితిమీరిన కక్ష సాధింపు ధోరణి, కీర్తి కాంక్ష జగన్‌ను అధికారానికి దూరం చేసింది. తెలుగుదేశం పార్టీ నేత చంద్రబాబు నాయుడు పట్ల జగన్మోహన్ రెడ్డి ఎంత కసిగా వ్యవ హరించారో అంతకు మించిన కసితో ప్రజలు జగన్మోహన్ రెడ్డికి వ్యతిరేకం గా ఓటుచేశారు. ఎన్నికల రోజున ఇతర ప్రాంతాలలో ఉన్నఆంధ్రప్రాంత ప్రజలు లక్షల సంఖ్యలో తరలివచ్చి ఓటింగ్‌లో పాల్గొన్నారు. లక్షల రూపా యలు ఖర్చుచేసి విదేశాల నుంచి దాదాపు రెండు లక్షల మంది ఓటర్లు ఓటింగ్‌లో పాల్గొనడాన్ని బట్టి ప్రజలలోజగన్ పట్ల ఎంత కసి ఉందో అర్థం చేసుకోవచ్చు. కసి విషయా నికి వస్తే జగన్ ప్రభుత్వం ప్రభుత్వ ఉద్యోగులకు చేసిన అన్యాయం కూడా గుర్తుకు వస్తుంది. అధికారంలోకి వచ్చిన వెంటనే ప్రభుత్వ ఉద్యోగులకు పాత పెన్షన్ విధానం అమ ల్లోకి తెస్తానని నమ్మబలికాడు.ఆ మాట నిలుపుకోకపోవడమే కాకుండా ప్రభుత్వ ఉద్యోగులు కనీసం నిరసన తెలిపే అవ కాశం కూడా లేకుండా వారిని నానా హింసలకు గురి చేశా డు. అందుకే ప్రభుత్వ ఉద్యోగులు పోస్టల్ బ్యాలెట్ ద్వారా కసి తీర్చుకున్నారు. విజ్ఞులైన ఆంధ్రప్రజలు అరాచక పాల నకు చరమగీతం పాడారు. జగన్ ఓటమిని ఇంచుమించు అందరూ ఊహించినదే అయినప్పటికీ కనీసం ప్రతిపక్ష హోదా కూడా రానిస్థితిలో ఓడిపోతారని అనుకోలేదు. తన కోపమే తన శత్రువు అని శతకకారుడు చెప్పినట్టుగా జగన్ అహంకారమే అతనిని అధఃపాతాళానికి పంపింది. ప్రజలు ఎంతటి విజ్ఞులో తెలియచెప్పే ఫలితాలు ఇవి. ప్రజలు కేవలం తమ స్వార్థం మాత్రమే చూడరని, భవిష్యత్తు తరాల అభివృద్ధిని కూడా చూస్తారని చరిత్రలో నిలిచిపోయే విధంగా తీర్పు చెప్పారు. నిజమోకాదో మనకి తెలియకపోయినా శ్రీకృష్ణుడు నరకాసుని వధించిన తర్వాత ప్రజలు పండుగ చేసుకున్నారా ఇతిహాసాలలో చదువుకున్నాము. కానీ ఎన్నికల ఫలితాలు వెలువడుతుండగా జగన్ ప్రభుత్వం ఓడిపోయి, తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి వస్తుందన్న వార్తలతో ప్రజలు ఎక్కడికక్కడే బాణా సంచా కాల్చుతూ, స్వీట్లు పంచుకోవడం కనిపించింది. రాజధాని వస్తుందని, భవిష్యత్ తరాలకు మేలు జరుగుతుందని ఎంతో ఉదారంగా 33వేల ఎకరాలను ఉచితంగా ప్రభుత్వం స్వాధీనం చేసుకొని చిన్న, మధ్య తరగతి రైతులు, బడుగు వర్గాలకు అన్యాయం చేస్తూ రాజధాని విశాఖపట్నం తరలిస్తున్నట్లు ప్రకటించిన ఫలితమే ఈ ఎన్నికల ఫలితాలు. అమరావతి రాజధాని తరలింపు ప్రతిపాదనకు నిరసనగా రాజధాని ప్రాంత రైతులు, మహిళలు, బడుగుల నిర్వహించిన ఉద్యమం కారుచిచ్చుల జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వాన్ని దహించింది. రాష్ట్ర విభజన కారణంగా ఎంతో అభివృద్ధి చెందిన హైదరాబాద్ నగరం తమకు ఏమికాకుండా పోయిందని ఆంధ్ర ప్రాంతానికి తీరని అన్యాయం జరిగిందనే భావన



రాష్ట్ర ప్రజల మనసులలో ఉంది. హైదరాబాద్‌కు పోటీగా అమరావతి అభివృద్ధి చెందుతుందని ప్రజలు ఆశపడి రాష్ట్ర విభజన తర్వాత తొలుత చంద్రబాబు నాయుడును ముఖ్యమంత్రి చేశారు.ఆ తర్వాత జగన్మోహన్ రెడ్డి తనకు ఒకసారి అవకాశం ఇవ్వాలని కోరడంతో చంద్రబాబు కంటే మెరుగ్గా ఏమైనా చేస్తాడేమోనని రెండోసారి ప్రజలు జగన్మోహన్‌రెడ్డికి అవకాశం ఇచ్చారు. అయితే జగన్ అధికారంలోకి వచ్చిన రెండో రోజే కోట్ల రూపాయల వ్యయంతో నిర్మించిన ప్రజా వేదికను చంద్రబాబుపై కక్షతో కూల్చివేయించడాన్ని ప్రజలు మరచిపోలేదని ఎన్నికలు ఫలితాలు వెల్లడిస్తున్నాయి. అమరావతిలో దాదాపు 34 వేల కోట్ల రూపాయల వ్యయంతో నిర్మించిన రాజధాని భవనాలు కనిపిస్తున్నప్పటికీ రాజధాని కాదు స్మశానం అంటూ మంత్రులు వ్యాఖ్యాన్నించడాన్ని ప్రజలు గుర్తుంచుకున్నారు. కొత్త రోడ్ల నిర్మాణానికి తట్ట మట్టి కూడా వేయకపోగా రాజధాని ప్రాంతంలో సీడ్ యాక్సెస్ రోడ్డు పేరిట నిర్మించిన ఆరులైన్ల రోడ్లను తవ్వి కంకర తీసుకువెళ్లినా పట్టించుకోని మంత్రులు అహంకార ధోరణిని ప్రజలు బాగా పట్టించుకున్నారు. నవరత్నాలేవి అతనిని కాపాడలేకపోయాయి. ఒక విధంగా చెప్పాలంటే నవరత్నాలు, బటన్ నొక్కుడు ఆయన కొంప ముంచాయి. మనమంతా పేదలం, ధనవంతులతో పోరాటం అంటూ పెద్ద పెద్ద వాల్‌పోస్టర్లు వేసినా ఆచరణలో ఆయన, ఆయన మంత్రుల వ్యవహారశైలి వారు దానం చేసేవారిగా, ప్రజలు భిక్షగాళ్లు అనే తరహాలో వ్యవహరించారు. జగనన్న ఆసరా, జగనన్న గోరు ముద్ద అంటూ జగనన్న పేరుతో పథకాలను అమలు చేస్తే ప్రజలు డబ్బుకి ఆశపడతారని భావించిన నేతలకు ప్రజలు సరైన గుణపాఠం నేర్పారు. ఎవరి డబ్బు ఎవరికి ఇస్తున్నారో ప్రజలు అర్థం చేసుకుని ఆత్మగౌరవం కాపాడుకున్నారు. బటన్ నొక్కి ప్రతి ఇంటికి ఇన్ని వేలు ఇచ్చాం, ఇన్ని లక్షలు ఇచ్చామని లెక్కలు చెప్పడమే కాకుండాచివరకు మీరు పార్టీకి ఓటు చేయకపోతే అంటూ ఒక దశలో వైకాపా నేతలు బెదిరింపులకు కూడా పాల్పడ్డారు. ఇక దేశంలో ఎక్కడాలేని విధంగా మహాముఖ్యమంత్రి ఎన్.టి.రామారావు విజయవాడలో ఏర్పాటు చేసిన ఎన్.టి.ఆర్. హెల్త్ యూనివర్సిటీ పేరును డాక్టరు వై.ఎస్.ఆర్. హెల్త్ యూనివర్సిటీగా మార్పు చేయడం ప్రజలు ఆమోదించలేకపోయారు. పేరు మార్చినందుకు రోడ్లు ఎక్కి నిరసన తెలిపితే పోలీసులు కేసులు పెడతారనే భయంతో ప్రజలు మౌనంగా ఉన్నారు. ఇక రేషన్ కార్డుల నుంచి పట్టాదారు పాస్‌పుస్తకాలపై జగన్ ఫొటోను ముద్రించడం కాకుండా చివరకు పంట పొలాల సరిహద్దు రాళ్లపై కూడా జగన్ ఫొటో చెక్కించుకోవడం, పంచాయతీ భవనాలు, పాఠశాలలు వంటి ప్రభుత్వ భవనాలకు వైకాపార్టీ రంగులను వేయడం ప్రజలకు చిరాకు కలిగించింది. జగన్ ప్రభుత్వం పెంచిన పన్నులు, ధరలతో మధ్యతరగతి ప్రజల నడ్డి విరిగింది. వీధులను శుభ్రపరిచే బాధ్యత పంచాయతీలు, మున్సిపాలిటీలది. అందుకోసమే ప్రజలు ఇంటి పన్ను చెల్లిస్తారు. కానీ ప్రత్యేక చెత్తపన్ను విధించారు. ప్రజల ప్రమేయం లేకుండా ప్రతి సంవత్సరం ఇంటి పన్నును 15 శాతం పెంచే విధంగా ఉత్తర్వులు ఇచ్చింది. ఎప్పుడూ 500-600 రూపాయలు ఉండే మధ్య తరగతి ప్రజల కరెంటు బిల్లులు 1500 నుంచి 2000లకు పెరిగింది. ఉప్పులు, పప్పుల ధరలు ఆకాశాన్ని తాకాయి. పక్కరాష్ట్రాలతో పోల్చుకుంటే పెట్రోల్, డిజిల్ ధరలు ఎక్కువ. చివరకు మద్యంధరలు విపరీతంగా పెంచారు. బూమ్, బూమ్, ధామ్ ధామ్ పేర్లతో చీప్ లిక్కరను అమ్మి ప్రజల ఆరోగ్యంతో ఆడుకున్నారు. అందుకే ప్రజలు ఓటు రూపంలో తమ ఆట నైపుణ్యాన్ని ప్రదర్శించారు. •




తెలుగు జాతీయ దినపత్రిక
వార్త
5 | 06 జూన్ 2024 | గురువారం


# ఎన్నికల్లో సహకరించినవారికి ధన్యవాదాలు...
## కలెక్టర్ హిమాన్షు శుక్లా



**కోనసీమ బ్యూరో ,జూన్5,ప్రభాతవార్త.** జిల్లాలో సాధారణ ఎన్నికల ప్రక్రియ స్వేచ్ఛా యుతం గా ప్రశాంత వాతావరణం లో సజావు గా నిర్వహించడానికి సహకరించిన ప్రతి ఒక్కరికి జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా ధన్యవాదాలు తెలిపారు.మార్చి 16 వ తేదీన ఎన్నికల నోటిఫికేషన్ జారీ చేసిన నాటి నుంచి జూన్ 6 వ తేదీ కౌంటింగ్ ప్రక్రియ పూర్తయ్యే వరకు అధికారులు,సిబ్బంది తమకు కేటాయిం చిన విధులను జవాబుదారితనం తో బాధ్యతగా చిత్తశుద్ధితో చేపట్టి ఎన్నికల నిర్వహణ ప్రక్రియను విజయవంతంగా నిర్వహించా రన్నారు.జిల్లాలో ఎన్నికలకు సంబంధించి పోలింగ్ కు ముందు రోజు నుండే ఎన్నికల పోలింగ్ సామగ్రిని తరలించడం దగ్గర నుంచి పోలింగ్ విజయవంతంగా పూర్తి చేసుకుని లెక్కింపు ప్రక్రియ పూర్త యిన పిదప ఈవీఎంలను స్ట్రాంగ్ రూములకు చేర్చి భద్ర పరిచే వరకు రెండు రోజుల పాటు శ్రమించి తమకు అప్పగించిన బాధ్యతలు విజయ వంతంగా పూర్తి చేసిన అధికారులు ఉద్యోగులు సిబ్బంది అందరికీ అభినందించారు. ఎన్నికల సంఘం మార్గదర్శకాల ప్రకారం జిల్లాలో ఎటువంటి అవాంఛనీయ హింసాత్మక సంఘటనలు చోటు చేసుకోకుండా పోలింగ్ ప్రక్రియను ఓట్ల లెక్కింపు ప్రక్రియను ప్రశాంత వాతావరణం లో నిర్వహించడానికి నిరంత రాయంగా రేయింబవళ్లు రక్షణ పరంగా కృషి చేసిన జిల్లా పోలీసు సిబ్బందికి,కేంద్ర సాయుధ బలగాలకు ధన్యవాదాలు. ప్రజా స్వామ్య వ్యవస్థలకు మరింత బలం చేకూర్చేలా ఎన్నికల సంఘం నిర్దేశించిన మార్గదర్శకాలు విధి విధానాలను రాజకీయ పార్టీలకు, అభ్యర్థులకు ప్రజలకు చేరవేయడంతోపాటుగా,క్షేత్రస్థాయిలో ఎన్నికల సంబంధిత సమస్యలను ప్రసారమాధ్యమాల ద్వారా జిల్లా యంత్రాంగం దృష్టికి తీసుకుని వచ్చి సకాలంలో సరైన నిర్ణయాలు తీసుకునేలా సహకరించిన ప్రింట్,ఎలక్ట్రానిక్ మీడియా మిత్రులకు కృతజ్ఞతలన్నారు.

# నీట్ ఫలితాలలో తిరుమల ప్రభంజనం
## తిరుమల విద్యాసంస్థల చైర్మన్ నున్న తిరుమలరావు





**ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా బ్యూరో జూన్ 5 (ప్రభాతవార్త):**
కేంద్ర ప్రభుత్వం దేశవ్యాప్తంగా నిర్వహించిన మెడికల్ ప్రవేశ పరీక్ష నీట్ లో రాజమహేంద్రవరంలో తమ తిరుమల ఐఐటి అండ్ మెడికల్ అకాడమీ విద్యార్థులు అత్యుత్తమ ఫలితాలు సాధించారని తిరుమల విద్యాసంస్థల చైర్మన్ నున్న తిరుమల్ రావు తెలిపారు.పి బేబీ అభిజ్ఞ 720 మార్కులకు గాను 715 మార్కులు సాధించి జాతీయస్థాయిలో 27వ ర్యాంకును, పి శివ సంపత్ నాయుడు 720 మార్కులకు గాను 715 మార్కులు సాధించి జాతీయస్థాయిలో 46వ ర్యాంకును, ఎన్ రాధాకృష్ణ 720 మార్కులకు గాను 710 మార్కులు సాధించి జాతీయస్థాయిలో 116 ర్యాంకును,ఈ లోహిత్ కుమార్ 122 వ ర్యాంకు,ఎన్ అనుదీప్ 217 వ ర్యాంకును, ఆర్ లహరి 435వ ర్యాంకును,ఏ హరితేజ 510 వ ర్యాంకును,ఎస్ హేమంత్ 557 ర్యాంకును,జి ఓంకార్ 670 ర్యాంకును, వి రామకృష్ణారెడ్డి 991 వ ర్యాంకును, ఎస్ సాకేత్ రాఘవ్ 1004 ర్యాంకును వివిధ కేటగిరీలలో కైవసం చేసుకున్నారని తెలిపారు. జాతీయ స్థాయిలో మా అత్యుత్తమ ర్యాంకులు 27,46,116,122,217, 435,510,557,670, 991,1004 సాధించారని వెయ్యిలోపు పదిమంది, 5000 లోపు 46 మంది, పది వేల లోపు 89 మంది, 20 వేల లోపు 162 మంది, 30వేల లోపు 24 మంది ర్యాంకులు సాధించారని 240 మంది పైన విద్యార్థులు ఎంబిబిఎస్ సీట్లు సాధించగలరని ఆయన తెలిపారు. ర్యాంకులు సాధించిన విద్యార్థులను డైరెక్టర్ నున్న సరోజినీ దేవి, అకాడమిక్ డైరెక్టర్ జి సతీష్ బాబు, ప్రిన్సిపాల్ వి శ్రీహర్ లతో కలిసి ఆయన అభినందించారు.

# మాట తప్పను..
## సవాల్ ప్రకారం పేరుమార్చుకుంటున్నా..
### మాజీ మంత్రి వైఎస్ఆర్ పార్టీ నాయకుడు ముద్రగడ పద్మనాభం



**కిర్లంపూడి/గండేపల్లి జూన్ 5 (ప్రభాతవార్త):**
గతంలో పవన్ కళ్యాణ్ గురించి ఒక సవాల్ విసిరానండి పిఠాపురంలో ఓడించి పంపుతాం ఓడించకపోతే నా పేరు పద్మనాభ రెడ్డి గా మార్చుకుంటానని చెప్పడం జరిగిందని నేను ఓటమి చందాను అన్న మాట ప్రకారంగా నా పేరు పద్మనాభ రెడ్డి గా మార్చమని చెప్పేసేసి గెజిట్ అప్లికేషన్ పెట్టుకుంటున్నానని మాజీ మంత్రి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు ముద్రగడ పద్మనాభం తెలిపారు.కాకినాడ జిల్లా కిర్లంపూడి ఆయన స్వగృహంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ కూటమి నాయకులు గెలిచినందుకు వారందరికీ శుభాకాంక్షలు తెలియజేస్తున్నాన న్నారు.తాను మాట తప్పనని ఇటీవల జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో జగన్మోహన్ రెడ్డి పరాజయం వచ్చిందని కోట్లాదిమందికి సంక్షేమ పథకాలు పేదవారికి అమలు చేసి ఇచ్చిన ముఖ్యమంత్రి ఎవరైనా ఉన్నారంటే జగన్మోహన్ రెడ్డేనని ముద్రగడ అన్నారు.దేశంలో ఏ ముఖ్యమంత్రి సాహసించలేదని అలాంటి సాహసం జగన్మోహన్ రెడ్డి చేశారు కానీ ప్రజలు ఎందుకు రిసీవ్ చేసుకోలేదు అన్నది నాకు పెద్ద ప్రశ్న అని సంక్షేమం కన్నా అభివృద్ధి మీద ఇంట్రెస్ట్ లేకపోతే మీరు పెట్టిన సంక్షేమ పథకాలు మించిపోయి ఎదుటివారు పెట్టడం వల్ల అటు మొగ్గేరా సంక్షేమ పథకాలకు ప్రజలు ఓటు వేయనప్పుడు రాబోయే రోజుల్లో ఏ ముఖ్యమంత్రి సంక్షేమ పథకాలు జోలికి వెళ్లకుండా ప్రజలు కల్పించారని అనుకుంటున్నానని ముద్రగడ అన్నారు.


# ఏరువాక శాస్త్రవేత్తలనే విత్తనాల సరఫరా



**కోరుకొండ జూన్ 5 ప్రభాతవార్త**
తూర్పుగోదావరి జిల్లా ఏరువాక కేంద్రం, రాజము హేంద్ర వరణశాస్త్రవేత్తలు 05-6-2024 బుధవారం కోరుకొండ మండలంలో శ్రీరంగపట్నం గ్రామంలో అన్యదయంరైతులకు నూతన పరిరకాలను పరిశోధన నిమిత్తం పంపిణీ చేసామునిఏరువాక కేంద్రం కో ఆర్డినేటర్ డా చల్లు వెంకటనరసింహ రావుతెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధాన శాస్త్రవేత్తలు డా.పి. అమ్మడా.ఎస్. హైముజ్యోతి, వ్యవసాయ అధికారి శ్రీ కె.శ్రీనివాస్, విఎవిమహేశ్, రైతులు పోతుల పద్మారావు తదితరులు పాల్గొన్నారు.డా.నర్సింహ కారి మాట్లా డుతూ, నూతన వరి రకాలైనరకాలను ప్రస్తుత నిర్వాలో రైతుల కమతాలలో పరీక్షచేసి,వాటి గుణగణాలను పోలికరకాలు, ఎప్పటినుండో రైతులు పోగుతున్నఎంటియు 7029, బిపిటి 5204 వంటి రకాలతో పోల్చి,ఫలితాలను విశ్లేషించి, సిఫార సు చేస్తామన్నారు. అంతేకాశబిపిటి 2841 వంటి నల్ల బియ్యం రకాలను, పోషక విలువలు కలిగినరకాలను ప్రోత్సహించ వలసిన అవసరం ఉందన్నారు.శాస్త్రవేత్తలు చేస్తున్న కృషిక వ్యవసాయ శాఖఅధికారులు, రైతులు వారిని అభినందించారు. ఈ సందర్భంగాశాస్త్రవేత్తలు నారుగుడి యాజమాన్యం, విత్తన శుద్ధి గురించిరైతులకు వివరించారు.ఏరువాత కేంద్రం,

# వైసిపి నేతల ఆకృత్యాలకు ప్రజలు చరమగీతం పాడారు
### జగన్ నియంత పాలనకు కాలం చెల్లింది
### వైసిపి కి ప్రతిపక్ష హెూదా కూడా దక్కలేదు
### మీడియా సమావేశంలో మాజీ మంత్రి యనమల రామకృష్ణుడు

**తుని, జూన్ 5, ప్రభాతవార్త**
రాష్ట్ర ప్రజలు సార్వత్రిక ఎన్నికల్లో ఓటు హక్కును ఉపయోగించుకుని వైసీపీ నేతల అకృత్యాలకు, నియంతృత్వ పోకడలకు చరమగీతం



పాడారని రాష్ట్ర టిడిపి పోలిట్ బ్యూరో సభ్యుడు, మాజీ మంత్రి యనమల రామకృష్ణుడు అన్నారు. తుని మండలం తేటగుంట లో గల తుని నియోజకవర్గ టిడిపి కార్యాలయంలో యనమల బుధవారం మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హిట్లర్, తుంగ్లక్ మాదిరిగా జగన్మోహన్ రెడ్డి పాలన సాగించాడని వారి మాదిరిగానే ప్రజాగ్రహానికి గురై ఓటమి బాట పట్టారని విమర్శించారు. సార్వత్రిక ఎన్నికల్లో ప్రజలు జగన్మోహన్ రెడ్డికి ప్రతిపక్ష హెూదా కూడా దక్కకుండా చేశారని ఎద్దేవా చేశారు. తుని నియోజకవర్గంలో టిడిపి క్యాడర్ బలంగా ఉన్న గత మూడు పర్యాయాలు అనివార్య కారణాల వలన టిడిపి ఓటమి చెందిందని అన్నారు. కానీ ప్రస్తుత ఫలితాలు 1984లో ఫలితాలను తలపిస్తున్నాయని అన్నారు. తను మొదటిసారి తుని నియోజకవర్గంలో పోటీ చేసినప్పుడు తుని పట్టణంలో అత్యధిక మెజార్టీ రావడం జరిగిందని మళ్లీ 2024లో తొండంగి,కోటనందూరు మండలాలతో పాటు తుని పట్టణంలో టిడిపి కి అత్యధిక మెజార్టీ రావడం ఆనందంగా ఉందన్నారు. తన కుమార్తె యనమల దివ్య గెలుపునుకు సహకరించిన టిడిపి, జనసేన, బిజెపి నాయకులకు కార్యకర్తలకు ధన్యవాదాలు తెలియజేశారు.

# సత్య ప్రభను సత్కరించిన టిడిపి శ్రేణులు



**ప్రత్తిపాడు జూన్ 5 ప్రభాతవార్త**
సార్వత్రిక ఎన్నికల్లో ప్రతిపాడు నియోజకవర్గ నుండి శాసన సభ్యురాలిగా ఎన్నికైన వరుపుల సత్యప్రభ ను నియోజకవర్గ వ్యాప్తంగా గల టిడిపి శ్రేణులు అభిమానులు పెద్ద ఎత్తున తరలివచ్చి ఆమెను కలిశారు రాష్ట్ర టిఎన్టియుసి ఉపాధ్యక్షులు వెన్న శివ ఆధ్వర్యంలో శంకవరం మండలం కత్తిపూడి వజ్ర కూటం గ్రామానికి చెందిన నాయకులు కార్యకర్తలు అభిమానులు బుధవారం రాత్రి ప్రతిపాడు లో గల కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి దుస్సాలువతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా సత్య ప్రభ మాట్లాడుతూ నియోజకవర్గ వ్యాప్తంగా గల తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులు రాజన్న అభిమానులకు రుణపడి ఉంటానని తనపై నమ్మకంతో అత్యధిక మెజార్టీతో తనను గెలిపించారని నియోజకవర్గా వ్యాప్తంగా గల సమస్యలపై పూర్తి అవగాహన ఉందని కూటమి ప్రభుత్వం ద్వారా నియోజకవర్గంలో సమస్యలను పరిష్కరించి ఆదర్శ నియోజవర్గంగా తీర్చిదిద్దానని పేర్కొన్నారు తన గెలుపుకు సహకరించిన ప్రతి ఒక్కరిని గుర్తించడం జరుగుతుందని ప్రతి ఒక్కరికి సముచిత స్థానం కల్పిస్తామని పేర్కొన్నారు అనంతరం కత్తిపూడి టిడిపి శ్రేణులు జగ్గంపేట శాసనసభ్యులు జ్యోతుల నెహ్రూ తుని శాసన సభ్యురాలు యనమల దివ్య ను కలిసి సత్కరించారు ఈ కార్యక్రమంలో నియోజకవర్గ యువత అధ్యక్షులు కీర్తి సుభాష్ గాబు కృష్ణ కాలింగ్ జనార్ధన్ సాధన లక్ష్మి బాబు కంచిపోయిన శ్రీను మచ్చ గంగరాజు దేశ లింక వెంకటరమణ నక్క శ్రీను కొయ్య రమణ గాబు శివ గొల్లపల్లి సుబ్రహ్మణ్యం మణికంఠ గజ్జి సుబ్రహ్మణ్యం అధిక సంఖ్యలో టిడిపి శ్రేణులు పాల్గొన్నారు

## నెహ్రూ కు సతీష్ రెడ్డి శుభాకాంక్షలు




**జగ్గంపేట/గండేపల్లి జూన్ 5 (ప్రభాతవార్త):**
జగ్గంపేట శాసన సభ్యులుగా 52,775 ఓట్లు అత్యధిక మెజార్టీతో విజయం సాధించిన జ్యోతుల నెహ్రూ ను ఆదిత్య విద్యాసంస్థల సంస్థల వైస్ చైర్మన్ నల్లమిల్లి సతీష్ రెడ్డి కలిసి శుభాకాంక్షలు తెలిపారు.అదేవిధంగా గండేపల్లి మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు కొత్త చిన్న వీరభద్రరావు శివ, ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా ఆర్యవైశ్య సంఘం కార్యవర్గ సభ్యులు బూర్లు సాయి శుభాకాంక్షలు తెలిపారు.

# మాజీ మంత్రి యనమలను మర్యాదపూర్వకంగా కలిసిన సత్యప్రభ



**శంఖవరం జూన్ 5 ప్రభాతవార్త**
మాజీ మంత్రి వర్యులు యనమల రామకృష్ణుడు నీ ప్రత్తిపాడు శాసనసభ్యురాలు వరుపుల సత్యప్రభ మర్యాద పూర్వకంగా కలిశారు తుని నియోజకవర్గం లోని తేటగుంట లో గల పార్టీ కార్యాలయంలో బుధవారం కలిసి పుష్పగుచ్ఛం అందించి సాలువతో ఘనంగా సత్కరించారు .కూటమి విజయం లో కీలక పాత్ర పోషించిన రామకృష్ణుడు కు కృతజ్ఞతలు అభినందనలు తెలియజేశారు. కూటమి ప్రభుత్వం అందించే ప్రతి పథకాన్ని అర్హులైన ప్రతి ఒక్కరికి అందించి ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని ఆయన కోరారు ఆమె వెంట ఏళ్ల జగదీష్ అంబటి రాంబాబు తదితరులు ఉన్నారు

# ఎన్డిఏ కూటమి ఎమ్మెల్యే 'గిడ్డి'కి ఘన స్వాగతం..
## అర్ధరాత్రి దాటినా ఉత్సాహంగా కూటమి శ్రేణులు..



**అంబాజీపేట,జూన్ 5, ప్రభాతవార్త..**
పి.గన్నవరం నియోజవర్గం జనసేన పార్టీకి చెందిన ఎన్డిఏ కూటమి ఎమ్మెల్యే గిడ్డి సత్యనారాయణకు అంబాజీపేటలో మంగళవారం రాత్రి ఘన స్వాగతం లభించింది. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ముమ్మిడివరంలో మంగళవారం జరిగిన ఓట్ల లెక్కింపును ముగించుకుని, ఎమ్మెల్యేగా ఎన్నికైనట్టు ధ్రువీకరణ పత్రాన్ని అందుకున్న గిడ్డి సత్యనారాయణ పి. గన్నవరంనకు తిరిగి ప్రయాణమయ్యారు.తొలుత నియోజవర్గంలోని అయినవిల్లి శ్రీ విఘ్నేశ్వర స్వామి వారిని దర్శించుకుని, అక్కడ నుండి నేదునూరు,ముక్కామల, పుల్లేటికుర్రు,కె.పెదపూడి మీదుగా అంబాజీపేటకు చేరుకున్నారు. అంబాజీపేట బస్ స్టేషన్ సమీపంలోని జిఎస్ ఆర్ లేఔట్ లో జనసేన నాయకుడు కొర్లపాటి గోపి ఆధ్వర్యంలో ఎమ్మెల్యే గిడ్డి సత్యనారాయణ కు స్వాగతం పలికారు. అక్కడనుండి వెంకటరాజు ఆయిల్ మిల్లు వద్దకు చేరుకున్నారు. టిడిపి సీనియర్ నాయకులు గణపతి వీర రాఘవులు ఆధ్వర్యంలో గిడ్డి సత్యనారాయణకు ఘన స్వాగతం పలికారు. దుశ్శాలువ, పూలమాలతో ఘనంగా సత్కరించారు. ఈ సమయంలో అర్ధరాత్రి దాటినా ఎంతో ఉత్సాహంతో టిడిపి, జనసేన,బిజెపి శ్రేణులు ఎమ్మెల్యే కోసం ఎదురు చూడడం గమనార్హం. అనంతరం ఎమ్మెల్యే గిడ్డి సత్యనారాయణతో పలువురు ఫోటోలు దిగారు.ఈ కార్యక్రమంలో బొంతు పెదబాబు, మైపాల తాతాజీ, శిరిగినీడి వెంకటేశ్వరరావు, రవణం రాము, అరిగెల సూరిబాబు,నాగాబత్తుల వెంకట సుబ్బారావు,వాసంశెట్టి చినబాబు, వాసంశెట్టి రాంబాబు, దొమ్మేటి శ్యామ్, మట్టపర్తి వెంకటేశ్వరరావు, చప్పిడి సుబ్రహ్మణ్యం,పత్తి చంటి,వర్రె చింతన్న, పత్తి శివ, దొమ్మేటి రామారావు, కొర్లపాటి ఢిల్లీ, సుంకర పేరయ్యానాయుడు, సూదాబత్తుల రవి,రమేష్, కొప్పినీడి ఈశ్వరరావు,వంగా చిన్న, కొర్లపాటి విజయ్, వలవల బాబి,వీరా సతీష్, కోటిపల్లి నాయుడు తదితరులు ఉన్నారు.

# పెద్దాపురం ఎమ్మెల్యే నిమ్మకాయ చిన రాజప్పను కలిసిన కాకినాడ మాజీ మేయర్ సుంకర పావని దంపతులు



**సామర్లకోట జూన్ 5 (ప్రభాతవార్త)**
పెద్దాపురం ఎమ్మెల్యే నిమ్మకాయల చిన రాజప్పను కాకినాడ మాజీ మేయర్ సుంకర పావని దంపతులు మరియు వారి అనుచరులు మర్యాదపూర్వకంగా కలిసి పుష్ప గుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలియజేశారు నియోజవర్గం నుండి భారీ మెజార్టీతో మూడోసారి గెలిచి హ్యాట్రిక్ సాధించినందుకు అభినందించారు అనంతరం వివిధ గ్రామాల నుండి పలువురు నాయకులు కార్యకర్తలు ప్రజలు వచ్చి ఆయన్ను అభినందించారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే చిన్న రాజప్ప మాట్లాడుతూ ఆయనకి ఇంత ఘనవిజయాన్ని సాధించి పెట్టిన నియోజవర్గ ప్రజలకు కార్యకర్తలకు అభిమానులకు శ్రేయోభిలాషులకు ధన్యవాదములు తెలియజేశారు

# దళారీవ్యవస్థకు అవకాశం లేదు భక్తుల సదుపాయాలకే ప్రాధాన్యత

## దాతల సహకారంతో స్వర్ణ శోభితం:బొజ్జల సుధీర్‌రెడ్డి



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న బొజ్జల సుధీర్‌రెడ్డి

**శ్రీకాళహస్తి,జూన్ 5 ప్రభాతవార్త :** పరమ పవిత్రమైన పంచభూత లింగాల్లో వాయు లింగేశ్వరుడు స్వయంభువుగా వెలసిన శ్రీకాళ హస్తీశ్వరుని ఆలయానికి ప్రపంచదేశాల నుంచి వచ్చే భక్తుల సదుపాయాలకే అత్యధిక ప్రాధాన్యత ఇస్తామని, దళారీ వ్యవస్థకు స్వస్తి చెబుతామని నూతనంగా ఎన్నికైన తెలుగుదేశం శాసనసభ్యుడు బొజ్జల సుధీర్‌రెడ్డి అన్నారు. మంగళవారం ఓట్ల లెక్కింపుల్లో పాల్గొని శాసనసభ్యుడుగా డిక్లేరేషన్ తీసుకున్న బొజ్జల సుధీర్‌రెడ్డి బుధవారం శ్రీకాళహస్తీశ్వరుని దర్శనానికి మొట్టమొదట అధికార హోదాలో కుటుంబ సభ్యులతో వచ్చారు. వారికి ఆలయ మర్యాదలతో దక్షిణ గోపురం వద్ద కార్యనిర్వహణాధికారి ఎస్ వి నాగేశ్వరరావు స్వాగతం పలికారు. స్వామి అమ్మవార్ల దర్శనా నంతరం సుధీర్‌రెడ్డి మీడియా సమావేశంలో మాట్లాడుతూ శ్రీకాళహస్తీశ్వ రాలయంలో గత పాలకుల దయతో దళారీ వ్యవస్థ వేళ్ళు నాటుకుందన్నారు. ఈ వ్యవస్థను ప్రక్షాళన చేసే బాధ్యత అధికారులకే ఇస్తున్నామన్నారు. శ్రీకాళహస్తీశ్వరాలయానికి దూర ప్రాంతాల నుంచి భక్తి శ్రద్ధలతో తమ బాధలను ముల్లోకాల్ని ఏలే ముక్కంటీశుని దర్శనానికి వస్తున్నారని అయితే ఇక్కడ వారు నిలువు దోపిడికి గురౌతున్నట్లు వాతావరణం చోటు చేసు కుందన్నారు. ఇక్కడకు వచ్చిన భక్తులకు ఓ వైపు దళారులు, మరో వైపు రాహుకేతుదోష నివారణ పూజలు జరిపించుకునే భక్తులను పూజారులు బలవంతపు వసూళ్ళతో నిలువు దోపిడి చేస్తూ చివరకి వారి స్వగ్రామానికి వెళ్ళటానికి కాసుల్లేక ఇబ్బందులు పడుతున్నట్లు తాను గమనించామన్నారు. తమ పాలనలో ఏదీ రహస్యం కాదన్నారు. ఆలయంలో జరిగే అరాచకాలను అరికట్టడానికి మీడియా సహకరించాలన్నారు. ఆలయంలో దళారుల నియంత్రణ కోసం సంస్కరణలు అమలు చేస్తామన్నారు.తమ హయాంలో దేవేరి జ్ఞాన ప్రసూనాంబ అమ్మవారి గర్భగుడి ఆలయ ముందుభాగాన్ని స్వర్ణశోభితం చేస్తామన్నారు. ఆలయాభివృద్ధిని దాతల సహకారంతో చేపడ తామన్నారు. ఒక నెల లోపల సంస్కరణలతో అభివృద్ధిని చేపడతామన్నారు. శ్రీకాళహస్తి నియోజకవర్గ ప్రజలు బొజ్జల కుటుంబాన్ని మరో సారి నమ్మి తమకు అవకాశం కల్పించామన్నారు. తన విజయం నారాచంద్ర బాబునాయుడు, నారాలోకేష్‌కు అంకితం అన్నారు.గోశాల వద్ద నోరులేని జీవాల పరిస్థితి అధ్వాన్నంగా మారిందన్నారు. ఆలయ పాలన అంటే కేవలం అధికారులు సిబ్బంది పరిపాలనా భవనం, ఆలయంలోపలే కాకుండా పరిసరాలను కూడా దృష్టిలో పెట్టుకోవాలని అలాగే భక్తులు ఏం కోరుకుంటున్నారో? ఆ పాలనకు ప్రాధాన్యత ఇవ్వాలని సుధీర్‌రెడ్డి సూచించారు. సదుపా యాలు కల్పనే ముఖ్యమని మాస్టర్ ప్లాన్ అమలుకు ప్రాధాన్యత కల్పిస్తామన్నారు.

# చంద్రబాబు రాష్ట్రాన్ని స్వర్ణాంధ్ర చేస్తారు

## - దేవుడే జగన్‌చేత కంటతడి పెట్టించాడు.. అమరావతి.. పోలవరం పూర్తిచేస్తాం !

### - ఎమ్మెల్సీ డా॥ కంచర్ల శ్రీకాంత్



కుప్పంలో మీడియా సమావేశంలో ప్రసంగిస్తున్న ఎమ్మెల్సీ డా॥ కంచర్ల శ్రీకాంత్

**కుప్పం, జూన్ 5 ప్రభాతవార్త** ముఖ్యమంత్రిగా చంద్రబాబునాయుడు మరలా రాష్ట్రాన్ని స్వర్ణాంధ్ర చేస్తారని ఎమ్మెల్సీ, సమన్వయ కమిటీ ఛైర్మన్ డా॥ కంచర్ల శ్రీకాంత్ పేర్కొన్నారు. బుధవారం స్థానిక ఎన్టీఆర్ భవన్‌లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఐదేళ్లపాటు రాష్ట్రాన్ని రావణకాష్టం చేసిన జగన్‌కు బుద్ధి చెప్పిన ప్రజలకు శిరస్సు వంచి నమస్కరిస్తున్నట్లు పేర్కొన్నారు. ఆనాడు నిండు అసెంబ్లీలో నారా భువనమ్మ గురించి దారుణంగా, సంస్కారం లేకుండా మాట్లాడి పకపకా నవ్వారని నేడు భగవంతుడు జగన్‌చే కంట తడిపెట్టించారని పేర్కొన్నారు. అన్యాయంగా ప్రవర్తిస్తే దేవుడు కూడా చూస్తూ ఊరు కోడరన్నారు. ప్రజల కనుసైగతో వైఎస్సార్సీకి 11సీట్లు మాత్రమే మిగిలాయన్నారు. ఇప్పటికైనా జగన్ చేసిన తప్పులు, దుర్మార్గాల గురించి ఆలోచించుకోవాలని హితవు పలికారు. చంద్రబాబు పాలనలోనే రాజధాని అమరావతి నగరం, రాష్ట్ర ప్రజల జీవనాడి పోలవరం ప్రాజెక్టులను పూర్తి చేస్తారన్నారు.

కుప్పంలో సైతం చంద్రబాబుపై కుట్రలు పన్నడం, కార్యకర్తలపై కేసులు పెట్టారన్నారు. 14 ఏళ్లు సిఎంగా పనిచేసిన చంద్రబాబుపై బాంబులు వేస్తామన్నారని అలాంటి వాటిని చూస్తూ ఊరుకోమన్నారు. చంద్రబాబు కన్నెర్ర చేస్తే చర్యలు ఎలా ఉంటాయో ముమ్ముందు చూపుతామన్నారు. కార్యకర్తల ఒంటిపై చెయ్యేసిన వారి లెక్కలు సరిచేసి వడ్డీతో సహా చెల్లిస్తామన్నారు.

సమావేశంలో మాజీ ఎమ్మెల్సీ గౌనివారి శ్రీనివాసులు, చంద్రబాబు కార్యదర్శి మనోహర్, రాష్ట్ర నేతలు డా॥ సురేష్‌బాబు, గోపీనాథ్,శాంతారాం, కాణిపాకం వెంకటేష్, మున్సిపల్ టిడిపి అధ్యక్షుడు రాజ్‌కుమార్, నేతలు బాబు, విశ్వనాథ నా యుడు, రవి, కన్నన్, ఆరు మ్రగం, అనసూయ, శివశంకర్, పిఎస్ సతీష్, వేణు తదితరులు పాల్గొన్నారు.

# కాలుష్య నివారణకు అందరూ కృషిచేయాలి : బి.శ్రీధర్



సదస్సులో ప్రసంగిస్తున్న బి.శ్రీధర్

**విజయవాడ, జూన్ 5, ప్రభాతవార్త :** రోజురోజుకీ పెరుగుతున్న కాలుష్యాన్ని నివారణలో ప్రతిఒక్కరూ భాగస్వాములు కావాలని ఏపిపొల్యూషన్‌బోర్డు మెంబర్ సెక్రటరీ బి.శ్రీధర్ పిలువునిచ్చారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా బుధవారం ఉదయం విజయవాడలోని ఎన్ఏసి కళ్యాణమండపంలో సదస్సు నిర్వహించారు. ఈకార్యక్రమానికి ముఖ్యఅతిధిగా హాజరైన శ్రీధర్ మాట్లాడుతూ మానవమనుగడ సజావుగా సాగాలంటే ప్రకృతిని కాపాడుకోవాలని సూచించారు. ముఖ్యంగా గాలి, నీరు, మట్టి కలుషితం కాకుండా చూడాల్సిన బాధ్యత ప్రతిఒక్కరిపై ఉందన్నారు. ప్లాస్టిక్ వ్యర్థాలను పునర్వినియోగించుకునేలా చర్యలు చేపట్టాల్సి ఉందన్నారు. మార్కెట్‌కు వెళ్ళేటపు ్పడు ప్రతిఒక్కరూ చేతిసంచిని తీసుకువెళ్ళాలని సూచించారు. ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణకు పాటుపడాలని పిలువు నిచ్చారు. పర్యావరణ పరిరక్షణపై పొల్యూషన్‌బోర్డు అవగాహనా కార్యక్రమాలను చేపడుతున్నట్లు ఆయన తెలిపారు. నీటి వృధాను అరికట్టి వర్షపునీటిని ఒడిసి పట్టాలని సూచించారు. వర్షపునీటిని ఇంకుడుగుంతలలోకి పంపించి భూగర్భజలాల పెంపుకు కృషిచేయాలని సూచించారు. ఈకార ్యక్రమంలో జెఎన్‌టియు అకడమిక్ డైరెక్టర్ ప్రొఫెసర్ కెవిఎస్‌జి.మురళీకృష్ణ, చీఫ్ ఎన్విరాన్ మెంట్ ఇంజనీర్ ఎన్.వి.భాస్కరరావు, ఎవి.రత్నం, పి.మునిస్వామినాయుడు, పి.శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు. అనంతరం క్విజ్, వ్యాసరచన పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు



## లోకేష్‌ను మర్యాద పూర్వకంగా కలిసిన నూతన ఎమ్మెల్యేలు, ఎంపిలు

**అమరావతి, జూన్ 5, ప్రభాతవార్త ప్రతినిధి:** టిడిపి జాతీయ ప్రధానకార్యదర్శి నారా లోకేష్‌ను బుధవారం పార్టీ ఎమ్మెల్యేలు, ఎంపిలు మర్యాద పూర్వకంగా కలిశారు. రాష్ట్రం మొత్తం మంగళిరి వైపుచూసేలా భారీ మెజారిటీతో ఘనవిజయం సాధించిన లోకేష్‌కు శుభాకాంక్షలు తెలిపారు.

# రాష్ట్రంలో చరిత్ర సృష్టించిన వంశీకృష్ణ శ్రీనివాస్

## వైఎస్సార్సీ ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్‌పై 64,594 మెజారిటీ

## పోలైన ఓట్లశాతంలో 70.24శాతంతో రాష్ట్రంలో మొదటిస్థానం

## వైఎస్సార్సీకి ఎదురొడ్డి నిలిచిన వైనం



**విశాఖపట్నం,జూన్5 ప్రభాతవార్త** విశాఖదక్షిణ నియోజవర్గం నుంచి జనసేన నాయకుడు కూటమి అభ్యర్థి వంశీకృష్ణశ్రీనివాస్ యాదవ్ అఖండ విజయంసాధించారు. ఆయన ప్రత్యర్థి వైసీపీ ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ పై 64,594 ఘనవిజయం సాధించారు. రాష్ట్రంలో 175 నియోజవర్గాల్లో విశాఖదక్షిణనియోజవర్గం పోలైన ఓట్లు శాతం 70.24శాతం తో రాష్ట్రంలో మొదటి స్థానం పొంది రికార్డు సృష్టించారు. లక్షా 39వేల 399 ఓట్లు లో 97,868 ఓట్లు ఆయన సాధించారు. అంటే 70.24 శాతం ఓట్లుతో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో రికార్డు విజయాన్ని సొంతం చేసుకునా ్నరు. రాజకీయ విశ్లేషకులు సైతం ఆశ్చర్యం కలిగేలా పోల్ మేనేజ్‌మెంట్ చేసారు.రాబోయే ఫలితాలు రెండునెలల క్రితమే అంచనావేసి పత్రికా ముఖంగా తెలిపిన ఘనత కూడా ఆయనదే. ఆయన వైసీపీ కష్టకాలాల్లో ఉన్నప్పుడు అంతాతానై నడిపించిన వ్యక్తి అయినప్పటికీ తనకు పార్టీ అంతగుర్తింపు ఇవ్వకపోయినా పార్టీనే నమ్ముకొని ఉండి పోయారు. అయితే ఎట్టకేలకు ఎమ్మెల్సీ పదవి ఆయనకు వరించినా పార్టీలో ఉన్న కొంతమంది వలన ఆయన పార్టీలో ఇమడలేకపోయారు. ఆయన పార్టీనుండి బయటవచ్చి జనసేన పార్టీలో చేరి వైసీపీ ని తాను ఎంతమోసానో అంత పాతాలంలోకి తొక్కేస్థానని శపథం కూడా చేశారు. అక్కడ కామరాజు, కాట్‌రాజు, బాట్‌రాజు అనే ముగ్గురు వలనే పార్టీ నాశనం అయిపోతుందని తూర్పులో తన శక్తి వంచనలేకుండా వారి వాటమికి కృషిచేస్తానని అప్పట్లో సవాలు విసిరారు. పార్టీలో నుండి ఇంకా నాయకులు వెళ్ళిపోతారని 70వేల ఓట్లు తేడాలో ఓడిస్తానని ఆయన అప్పుడే చెప్పారు. కూటమిలో భాగంగా దక్షిణ నియోజవర్గం ఎమ్మెల్యే జనసేకు కేటాయిం చడంతో జనసేన పార్టీ అధ్యక్షుడు పవన్‌కళ్యాణ్ వంశీకృష్ణకు దక్షిణనియోజవర్గం నుంచి పోటీ చేయాలని అవకాశం కల్పించారు. దీంతో బరిలో దిగిన వంశీని ఓడించడానికి వైసీపీ అభ్యర్థి వాసుపల్లి గణేష్‌కుమార్ శతవిధాలుగా ప్రయత్నించారు. స్థానికుడు కాదని ఆయనకి ఇక్కడికి వచ్చిపోటీ చేసే అర్హత లేదని ఇలా స్థానికంగా ప్రజల్లోకి ఒక మైండ్‌గేమ్‌ను తీసుకెళ్ళే ప్రయత్నంచేశారు. అయితే వీటికి భిన్నంగా వంశీ అందరినీ కలుపుకొని వెళ్ళగా తన విజయానికి బాటలు వేసుకున్నారు.

# జొన్నవిత్తుల పార్టీకి డిపాజిట్లు గల్లంతు

**అమరావతి, జూన్ 5 (ప్రభాతవార్త) :** ప్రముఖ సినీ గేయ రచయిత జొన్నవిత్తుల రామ లింగేశ్వరరావు ఈసారి ఎన్నికల బరిలో నిలిచారు. జై తెలుగు పార్టీని స్థాపించినప్పటికీ ఎన్నికల సంఘం నుంచి అనుమతి రాకపోవడంతో ఆయన, మరో అభ్యర్థి ఇండిపెండెంట్లుగా నామినేషన్లు వేశారు. తెలుగుభాష పరిరక్షణ, దేవాలయాల రక్షణ, నదీ జలాల వినియోగం వంటి అంశాలను ప్రాధ్యానత కల్పిస్తూ పార్టీని స్థాపించినట్లు ఆయన చెప్పారు. అంతకు ముందు ఆయన కొంతకాలం బిజెపీలో కొనసాగారు. ప్రస్తుత ఎన్నికల్లో ఆయన పార్టీకి గుర్తింపు లేకపోవడంతో విజయవాడ సెంట్రల్ నుంచి స్వతంత్ర అభ్యర్థిగా నామినేషన్ వేయగా వీణ గుర్తును కేటాయించారు. ఈ ఎన్నికలలో ఆయనకు 499 ఓట్లు లభించాయి. ఇక ఆయనకు మద్దతుగా మంగళగిరి నుంచి శతావధాని పాలవర్తి శ్యామలానంద ప్రసాద్ రంగంలో దిగారు. అయకు కేవలం 25 ఓట్లు మాత్రమే లభించాయి. అధికారంలోకి వచ్చిన పార్టీలు ప్రజల సంక్షేమం మరిచి అరాచకాలకు పాల్పడుతున్నట్లు ఆయన ఆరోపించారు ఎన్నికల్లో కేవలం 40 లక్షల రూపాయల లోపే ఖర్చు చేయాలని నిబంధనలు ఉండగా కోట్లాది రూపాయలు కుమ్మరించి అక్రమాలకు పాల్పడుతున్నారని ఆయన అన్నారు. నిజాయితీగా ఎన్నికల్లో పాల్గొని ప్రజల అభిమానంతో గెలుపొందాలని ఆయన ఎన్నికల ప్రచారంలో పిలుపునిచ్చారు,

# సెలవుపై టిటిడి ఇఒ ధర్మారెడ్డి!

## - నేటి నుండి పదిరోజులు వ్యక్తిగత పనులు



**తిరుమల,జూన్ 5ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో ఎన్నికలు ముగిసి తెలుగుదేశంతో కలసి కూటమి పార్టీల ప్రభుత్వం ఏర్పాటుకానున్న నేపథ్యంలో తిరుమల తిరుపతి దేవస్థానం ఇఒ ఏవి ధర్మారెడ్డి పదిరోజులు సెలవుపై వెళుతున్నారు. ఆయన వ్యక్తిగత పనులపై విదేశాలకు వెళ్ళేందుకు సెలవుకోరుతూ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డాక్టర్ జవహర్‌రెడ్డికి లేఖరాశాడు. దీనిపై ఆయన సెలవు మంజూరుచేయడంతో ధర్మారెడ్డి గురువారం నుండి పదిరోజులు సెలవుపై వెళ్ళనున్నాడు. గత ఐదేళ్ళలో రాష్ట్రంలోని వైసిపి ప్రభుత్వంలో ధర్మారెడ్డి టిటిడిలో కీలకంగా మారాడు. ఆయన అదనపు ఇఒగా, ఇఒగా కూడా బాధ్యతలు నిర్వర్తిసు ్తన్నారు. తాత్కాలిక ఇన్‌ఛార్జి ఇఒగా వీరబ్రహ్మాంకు బాధ్యతలు అప్పగించినట్లు టిటిడి వర్గాలు పేర్కొంటున్నాయి.

# రాష్ట్ర ప్రజల తీర్పును గౌరవిస్తున్నాం

## - పిసిసి చీఫ్ వైఎస్ షర్మిలారెడ్డి

**విజయవాడ,జూన్5,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీ రాష్ట్ర ప్రజలు ఇచ్చిన తీర్పును గౌరవిస్తున్నట్లు ఎపిసిసి చీఫ్‌వైఎస్ షర్మిలా రెడ్డి అన్నారు. బుధవారం ఆమె విజయవాడ ఆంధ్రరత్న భవన్‌నుంచి విడుదల చేసిన ప్రకటనలో ప్రజలు అయిదేళ్ళ అవినీతి,అరాచక ప్రభుత్వాన్ని ఈ ఎన్నికల్లో తరిమికొట్టారన్నారు. కొత్త ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తున్న టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడు గార్కి. జనసేన అధినేత పవన్ కళ్యాణ్ గార్కి శుభాకాంక్షలు తెలుపుతున్నామన్నారు.ప్రజల ఆకాంక్షల మేరకు ఏర్పడిన కొత్త ప్రభుత్వం రాష్ట్ర అభివృద్ధిపై దృష్టి పెట్టాలి.మనకు ప్రత్యేక హోదా రావాలి. పోలవరంతో సహా అన్ని ప్రాజెక్టులు పూర్తి కావాలి.రాజధాని నిర్మాణం జరగాలి. నిరుద్యోగి బిడ్డలకు పెద్ద ఎత్తున ఉద్యోగాలు ఇవ్వాలి.సంక్షేమం, అభివృద్ధి సమానంగా సాగాలి.ప్రజలు ఇచ్చిన ఇంత పెద్ద మెజారిటీతో ముందుకు ఎలా అడుగు వేయాలో కొత్త ప్రభుత్వం నిర్ణయించుకోవాలన్నారు.రాష్ట్ర భవిష్యత్ కోసం ఆలోచన చేసి, ప్రత్యేక హోదా కోసం కట్టుబడితోందన్నారు.రాష్ట్రంలో ఒక మార్పు అనివార్యమైందన్నారు.దేశంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం అతి తక్కువ మేజార్టీతో అధికారంలోకి వచ్చిందన్నారు.ప్రజలు రాజీవ్ గాంధీ నాయకత్వం పట్ల అత్యంత ఆదరణ చూపించారన్నారు.అన్ని విభజన హామీలకు కట్టుబడితేనే కేంద్రంలో ప్రభుత్వ ఏర్పాటుకు మద్దతు ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నామన్నారు .ప్రజల పక్షాన పోరాటాలు చేస్తూ కాంగ్రెస్ రాష్ట్రంలో ముందుకు అడుగులు వేస్తోందన్నారు. జనం గొంతుకగా మారిన కాంగ్రెస్ పార్టీ ఇక మీద కూడా రాష్ట్ర ప్రజల పక్షాన నిలబడుతుందన్నారు.

# ధనుంజయరెడ్డి లాంటి అధికారులు జగన్ చుట్టూ చేరి ఆయన్ను చెడగొట్టారు!

## - మాజీ ఎమ్మెల్యే జక్కంపూడి రాజా

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, జూన్ 5, ప్రభాతవార్త :** ధనుంజయరెడ్డి లాంటి చెత్త అధికారులు జగన్ చుట్టూ చేరి చెడగొట్టారని తూర్పుగోదావరి జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రాజానగరం మాజీ ఎమ్మెల్యే జక్కంపూడి రాజా సంచలన వ్యాఖ్యలు చేశారు. పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రజల తీర్పును ఎలా అర్థం చేసుకోవాలో తెలియడం లేదన్నారు. సాధ్యం కాని హామీలు ఇచ్చినా ప్రజలు వాటిని నమ్మారని రాజా ఆవేదన వ్యక్తం చేశారు. కుటుంబ సభ్యులకు సమయం ఇవ్వకుండా ప్రజల కోసం పని చేశానని ఎన్నో స్వచ్ఛంద సేవా కార్యక్రమాలు చేసి ప్రజల సమస్యల్ని తన సమస్యగా భావించి వాటి పరిష్కారానికి అహర్నిశలు కృషి చేస్తానన్నారు. ఎమ్మెల్యేలను కూడా జగన్‌ని కలిసే పరిస్థితి ఉండేది కాదని, నియోజకవర్గంలో సమస్యలపై జగన్‌కు తెలిపేందుకు అర్ధరాత్రి వరకు నిలబడి వేచి చూసినా ప్రయోజనం ఉండేది కాదని ఆవేదనతో తెలిపారు. ఈవీఎంల ట్యాంపరింగ్ జరిగిందనే అనుమానం కూడా మాకు ఉందని రాజా తెలిపారు.

## లోకేష్‌ను కలిసిన మంగళగిరి వాసులు,అభిమానులు



**అమరావతి, జూన్5, ప్రభాతవార్త ప్రతినిధి:** భారీ మెజారిటీతో గెలిపించుకున్న నారా లోకేష్‌ను కలిసేందుకు మంగళగిరి నియోజకవర్గం ప్రజలు, టిడిపి నేతలు, కార్యకర్తలు భారీ సంఖ్యలో ఉండవల్లిలోని ఆయన నివాసానికి చేరుకున్నారు. లోకేష్‌ను కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈసందర్భంగా అందరినీ ఆప్యా యంగా పేరు పెట్టి మరీ పిలుస్తూ కష్టపడి పనిచేసినందుకు వారందరినీ లోకేష్ అభి నందించారు. వారితో కలిసి ఫొటోలు దిగారు.

# చంద్రబాబు, పవన్‌కు సినీప్రముఖుల అభినందన వెల్లువ

**అమరావతి, జూన్ 5, ప్రభాతవార్త ప్రతినిధి:** టిడిపి జాతీయ అధ్యక్షుడు చంద్రబాబు, జనసేన అధ్యక్షుడు పవన్‌కళ్యాణ్‌లకు ప్రముఖ హీరో జూనియర్ ఎన్టీఆర్ శుభాకాంక్షలు తెలియజేవారు. ఈమేరకు ఆయన సోషల్ మీడియాలో పోస్ట్ పెట్టారు. చారిత్రాత్మక విజయాన్ని సాధించినందుకు ప్రియమైన చంద్రబాబు మామయ్యకు నా హృదయపూర్వక శుభాకాంక్షలు అని తెలిపారు. మీ విజయం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తుందని ఆశిస్తున్నానని తెలిపారు. అద్భుతమైన మెజారిటీతో గెలిచిన నారా లోకేష్‌కు, మూడోసారి ఘన విజయం సాధించిన బాలకృష్ణ బాబాయ్‌కి, ఎంపిలుగా గెలిచిన భరత్, పురందేశ్వరి అత్తకు శుభాకాంక్షలు అని పేర్కొన్నారు. అలాగే ఇంతటి ఘన విజయాన్ని సాధించిన పవన్‌కళ్యాణ్‌కు నా హృదయపూర్వక శుభాకాంక్షలు అని జూనియర్ ఎన్టీఆర్ పేర్కొన్నారు. పవన్‌కళ్యాణ్‌కు వెంకటేష్ శుభాకాంక్షలు:చారిత్రక విజయం సాధించిన ప్రియమైన పవన్‌కళ్యాణ్‌కు శుభాకాంక్షలు అని ప్రముఖ నటుడు 'విక్టరీ' వెంకటేష్ పేర్కొన్నారు. ఈ విజయానికి నీవు సంపూర్ణ అర్హుడివి మై డియర్ ఫ్రెండ్.. అని పేర్కొన్నారు. ఇదే ఉత్సాహంతో ఉన్నత స్థానాలకు ఎదగాలని కోరుకుంటున్నానని పేర్కొన్నారు. కష్టపడేతత్వం, మనోబలం, నిబద్ధతతో స్ఫూర్తిని నింపుతూ ప్రజలకు మరింత సేవ చేస్తావని ఆశిస్తున్నాని అని తెలి పారు. ప్రధాని మోడీ నాయకత్వంలో ఎన్డీయే కూటమికి, ఏపిలో భారీ విజయం సాధించింది.

# జగ్గయ్యపేటలో మూడుసార్లు గెలిచిన ముగ్గురు మొనగాళ్లు

## - నెట్టెం రఘురామ్, సామినేని ఉదయభాను, శ్రీరాం రాజగోపాల్



జగ్గయ్యపేట విజేత టిడిపి జాతీయ కోశాధికారి శ్రీరాం రాజగోపాల్‌ను అభినందిస్తూ స్వీట్ తినిపిస్తున్న ఎన్‌టిఆర్ జిల్లా టిడిపి అధ్యక్షులు నెట్టెం రఘురామ్.

**జగ్గయ్యపేట, జూన్ 5, ప్రభాతవార్త :** జగ్గయ్యపేట నియోజకవర్గ చరిత్రలో ఇప్పటి వరకు ముగ్గురు నేతలు మూడు సార్లు శాసన సభ్యులుగా ఎన్నికయ్యారు. దివంగత మాజీ సిఎం ఎన్టి రామారావు హయాంలో తొలిసారి ఎంఎల్ఏ అయిన నెట్టెం రఘురామ్ తదనంతరం చంద్రబాబు నేతృత్వంలో రెండు సార్లు గెలిచారు. ఎక్సై ్జశాఖ మంత్రిగా కూడా బాధ్యతలు నిర్వర్తించారు. అనంతరం సామినేని ఉదయభాను కాంగ్రెస్, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీల నుండి మూడు సార్లు విజయం సాధించారు. రెండు విడతల ప్రభుత్వవిప్‌గా పదవీబాధ్యతలు నిర్వర్తించారు. నేటి విజేత టిడిపి జాతీయ కోశాధికారి, శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) కూడా మూడుసార్లు గెలిచారు. అయితే ఇంతవరకు క్యాబినెట్‌లో మాత్రం రాజగోపాల్‌కు స్థానం దక్కలేదు. ఈదఫా దక్కుతుందని కార్యకర్తలు ఆశిస్తున్నారు. ఎన్‌టిఆర్ జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు, మాజీమంత్రి నెట్టెం రఘురామ్ నాయకత్వంలో జిల్లాలో ఎంపితోపాటు అన్ని అసెంబ్లీ స్థానాలు స్వీప్‌చేసింది. దీంతో రఘురామ్ చేసిన పరిశ్రమకు అధినేత చంద్రబాబు నుండి మంచి అవకాశం లభిస్తుందనే ఆశ రఘురామ్ అభిమానులకు ఉంది. ఈనెల 12వ తేదీన ప్రమాణ స్వీకారాలు జరుపతలపెట్టినట్లు సమాచారం తెలుస్తుండగా పదవు కల్పన ఏవిధంగా ఉంటుందనేది వేచిచూడిల్సివుంది. ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేటలో రెండు ప్రధాన పార్టీలు వైఎస్ఆర్ కాంగ్రెస్, తెలుగుదేశం పార్టీల అభ్యర్థులు హోరా హోరీగా తలపడుతున్న భావన విస్తృతంగా ప్రచారమైనా 15,977 ఓట్ల ఆధిక్యతతో కూటమి టిడిపి అభ్యర్థి, ఆపార్టీ జాతీయ కోశాధికారి, శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) అనూహ్య విజయం సాధించారు. గెలుపోటములు కేవలం రెండు మూడు వేల ఓట్ల తేడాలో ఉంటుందని పార్టీల నాయకులు, కార్యకర్తలు భావించినా అది దాదాపు 16 వేల ఓట్ల తేడాతో గెలుపొందటం అందరిని ఆశ్చర్యపర్చింది. వైఎస్ఆర్‌సిపి అభ్యర్థి సామినేని ఉదయభాను ఏ రౌండ్‌లో కూడా ఆధిక్యత పొందలేకపోయారు. అంతేకాకుండా పట్టణంలో మెజార్టీ మున్సిపల్ కౌన్సిలర్లు కలిగిన వైఎస్ఆర్‌సి ఓట్లను సాధించటంలో చతికిలపడింది. రాజగోపాల్ రికార్డు సృష్టిస్తూ కేవలం పట్టణ పరిధిలో 9 వేలకుపైగా ఓట్ల ఆధిక్యతను సాధించారు. ఇది వైఎస్ఆర్‌సిపికి మరింత నిరుత్సాహం కలిగించే అంశం అయ్యింది. మున్సిపల్ ఎన్నికల సందర్భంలోనే గెలుపులోవున్న మూడు స్థానాలను పదేపదే రీకౌంట్ చేయించటం, మీడియాను సైతం బయటకు పంపి తర్వాత మూడు స్థానాలు వైఎస్ఆర్‌సిపి గెలిచినట్లు చేసిన ప్రకటనలపై ఆరోపణలు, విమర్శలు వచ్చాయి. నాడు ఈఅన్యాయంపై కోర్టుకు వెళతామని హెచ్చరించిన తెలుగుదేశం పార్టీ రెండున్నరేండ్లు గడుస్తున్నా ఏమి జరిగిందనే విషయంపై పెదవి విప్పటంలేదు.

# ఎన్డీఏ సమావేశంలో పాల్గొనేందుకు ఢిల్లీ వెళ్లిన చంద్రబాబు,పవన్ కల్యాణ్

**విజయవాడ,జూన్5,ప్రభాతవార్తప్రతినిధి:** తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబుకు జనసేన అధినేత పవన్ కల్యాణ్‌లు విడి.విడిగా బుధవారం ఢిల్లీకి బయలుదేరి వెళ్ళారు. వారు ఎన్డీఏ భాగస్వామ్య పక్షాల బేటీలో పాల్గొననున్నారు.కేంద్రంలో ప్రభుత్వ ఏర్పాటుపై ఈ సమావేశంలో చర్చ జరుగుతుంది.తన ప్రమాణ స్వీకారానికి ప్రధాని నరేంద్రమోడీ, కేంద్రమంత్రులు అమిత్‌షా,నిర్మలా సీతారామన్ తదితరులను చంద్రబాబు ఆహ్వానించ నున్నారు.ఈ నెల 9వ తేదిన అమరావతిలో సీఎంగా ప్రమాణ స్వీకారం చేసేందుకు చంద్రబాబు సన్నద్ధమవుతున్నారు. పార్టీ తరపున గెలచిన కొందరికి ఎన్డీఏ ప్రభుత్వంలో మంత్రి పదవులు అడిగే దిశలోను చంద్రబాబు ఉన్నట్లు సమాచారం.అదే రీతిలో ఏపీలో కూటమి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తే స్పీకరు స్థానంతో పాటు ఒకటి లేదా రెండు మంత్రి పదవులు జనసేనకి,ఒక మంత్రి పదవి బిజెపికిచ్చే దిశలో చంద్రబాబు ఆలోచన చేసారని,ఆ విషయాన్ని కుడా ఆయన ఢిల్లీ పెద్దలతో చర్చించే అవకాశం ఉందంటున్నారు. చంద్రబాబు ఢిల్లీకి బయలుదేరి వెళ్ళే ముందు తాను ఎన్డీఏలోనే ఉంటానని స్పష్టం చేసారు.ఇక జనసేన అధినేత పవన్ కల్యాణ్ కుటుంబ సమేతంగా విమానంలో ఢిల్లీ బయల్దేరారు. ఎన్డీయే సమావేశంలో చంద్రబాబుతో కలిసి పవన్ పాల్గొంటారు. తాము ఎన్డీఏతో ఉంటామని, తమ విజయానికి సహకరించిన ప్రధాని నరేంద్రమోడీకి అభినందనలు తెలి పేందుకు వెళ్తున్నామని పవన్ మీడియాకు వివరించారు.

# రైల్వేయార్డులో డిఆర్ఎం విస్తృత తనిఖీలు

**గుంతకల్లు రైల్వే, జూన్ 5 ప్రభాతవార్త** భారతీయ రైల్వేలోని వివిధ ప్రాంతాలలో ఇటీవల కాలంలో జరుగుతున్న రైలు ప్రమాదాలు నేపథ్యంలో గుంతకల్లు డిఆర్ఎం వినీత్‌సింగ్ బుధవారం జంక్షన్ కేంద్రంలోని యార్డులో విస్తృత తనిఖీలు నిర్వహించారు. అంతకు ముందు, బైపాస్, రైలు క్యాబిన్ వద్ద పర్యవరణ దినోత్సవం సందర్భాన్ని పురస్కరించుకుని మొక్కలు నాటారు. అనంతరం రైలు మార్గాల, యార్డులోని క్రాసింగ్ పాయింట్ల సామర్థ్యాలను క్షుణ్ణంగా పరిశీలించి పలు సలహా సూచనలు చేశారు.

ఈ మధ్య జరుగుతున్న రైలు ప్రమాదాలు అధికంగా సిగ్నల్, పాయింట్ల వద్ద జరుగుతుండటం గమనార్హం.

# ఓటర్లు ఎందుకు ఓడించారు - వైఎస్సార్సీ అభ్యర్థుల్లో అంతర్మథనం

## - ఫలించని ఎమ్మెల్యే, ఎంపి అభ్యర్థుల మార్పులు - సిద్ధం సభలకు జనం వచ్చినా.. ఫలితాలు ఏవి?

**అనంతపురం, జూన్ 5 ప్రభాతవార్త బ్యూరో** వైసీపీ ఘోర పరాజయానికి కారణాలేంటి..? ఎమ్మెల్యే, ఎంపి అభ్యర్థులను చిత్తుచిత్తుగా ఓడించడానికి కారణాలేంటి..? అనంతపురం అర్బన్ లాంటి ప్రాంతాల్లో ఎంతో అభివృద్ధి కార్యక్రమాలు జరిగినా అక్కడ వైసీపీ అభ్యర్థి ఎందుకు ఓడిపోయారు. ఎన్నికలకు కొద్దిరోజులు ముందుగానే టిడిపి టికెట్లతో వచ్చిన అభ్యర్థులను భారీ మెజార్టీతో ఎందుకు గెలిపించారు. వైసీపీ ప్రభుత్వం వివిధ సంక్షేమ పథకాల ద్వారా అమలు చేసిన పథకాల లబ్దిదారులు వైసీపీకి ఓట్లు వేశారా..? టిడిపికి ఓట్లు వేశారా అన్నది చర్చనీయాంశంగా మారింది. అనంతపురం జిల్లాలోని 14 శాసన సభ స్థానాల్లో రెండు లోక్ సభ స్థానాల్లో వైసీపీ అభ్యర్థులు ఓడిపోవడం, టిడిపి కూటమి అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించడంతో వైసిపి అభ్యర్థులు, వైసీపీ కార్యకర్తల్లో అంతర్మథనం మొదలైంది. తమ ఓటమికి కారణాలు ఏంటని సమీక్షించుకుంటున్నారు. వైసీపీ అభ్యర్థులే కాకుండా, వైసీపీ నాయకుల్లో కూడా ఎక్కడ చూసినా అంతర్మథనం మొదలైంది. జిల్లా స్థాయిలోనేకాకుండా రాష్ట్రస్థాయిలోనే వైసీపీ ఎన్నికల్లో ఘోర పరాజయం కావడానికి క్రింది కారణాలు చర్చకు వస్తున్నాయి.

- తెలుగుదేశం పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో భాగంగా సూపర్ సిక్స్ పథకాలను ప్రవేశ పెట్టింది. సూపర్ సిక్స్ పథకాల్లో భాగంగా నెలకు పింఛన్ 4వేలు ఇస్తామని, 50 ఏళ్లకు పింఛన్, 3 గ్యాస్‌సిలెండర్లు ఉచితంగా ఇస్తామని, బస్సులలో మహిళలకు ఉచితమని, నిరుద్యోగ భృతి స్తామని, మెగా డిఎస్సీ ప్రకటిస్తామన్న హామీలు ఉన్నాయి. ఈ విధంగా సూపర్ సిక్స్ పథకాలు జనంలోకి వెళ్లడంతో తటస్థ ఓటర్లు, మహిళలు నిరుద్యోగ యువత టిడిపికి గంపగుత్తుగా ఓటు వేశారు.

- టిడిపి ఎన్నికల మేనిఫెస్టోను నమ్మవద్దని సిద్ధం సభల్లో సీఎం జగన్‌మోహన్‌రెడ్డి గట్టిగానే ప్రచారం చేశారు. జనంలోకి తీసుకెళ్లేందుకు యత్నించారు. అయినా జగన్ మాటలు పక్కనపెట్టి టిడిపి మేనిఫెస్టో వైపు చూశారు. వైసీపీ మేనిఫెస్టోలో పాతదే కొనసాగిస్తామని చెప్పడంతో అన్ని వర్గాల వారిలో నిరుత్సాహం కనిపించింది. ఆ ప్రభావం ఎన్నికల్లో కనిపించింది. - ఉద్యోగ, ఉపాధ్యాయ వర్గాలు, పింఛన్ దారుల్లో వివిధ కారణాల వల్ల తీవ్ర అసంతృప్తితో ఉంటూ వచ్చారు. ఉద్యోగ, ఉపాధ్యాయ వర్గాలను సంతృప్తి పరచడంలో వైసీపీ ప్రభుత్వం విఫలమైంది. పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఉద్యోగుల్లో వ్యతిరేకత ఎంతలా ఉందో అర్థమైంది. అయినప్పటికీ వైఎస్.జగన్ ప్రభుత్వం ఉద్యోగులను సంతృప్తి పరచడంలో సక్సెస్‌కాలేదు. ఆ ప్రభావంతో వైసీపీని గద్దె దించేందుకు ఆయా వర్గాలు కసితో పని చేశాయి.

- పోస్టల్ బ్యాలెట్ల ఓట్ల లెక్కింపులో ఏ నియోజకవర్గంలో చూసినా భారీగా టిడిపి కూటమి అభ్యర్థులకు మెజార్టీలు వచ్చాయి. ఉద్యోగుల ఓట్లే ఇవి, ఉద్యోగుల కుటుంబాల ఓట్లుకూడా పరోక్షంగా కనిపించాయి.

- ఆర్టిసి కార్పోరేషన్ నుంచి ప్రభుత్వ పరం చేసినప్పటికీ ఆర్టిసి ఉద్యోగుల్లో ఎక్కడ లేని అసంతృప్తి ఉంది. కార్పోరేషన్‌గా ఉన్నప్పుడే తమ బతుకులు, తమ జీత భత్యాలు, అలవెన్స్‌లు భాగుండేవని ఆర్టిసి ఉద్యోగుల్లో వ్యక్తమవుతూ వచ్చింది. ఆర్టిసి ఆదాయాన్ని స్కీములకు బదలాయించి తమను ఇక్కట్లకు గురి చేశారన్న అభిప్రాయం ఆర్టిసి ఉద్యోగుల్లో వచ్చింది. ఆర్టిసి ఉద్యోగులు కూడా వైసీపీ అభ్యర్థులకు వ్యతిరేకంగా ఓట్లు వేశారన్న అభిప్రాయం ఉంది.

- అంగన్వాడి, మున్సిపల్, ఇతర ప్రభుత్వ ఉద్యోగుల్లోకూడా వివిధ కారణాల వల్ల వైసీపీ ప్రభుత్వంపై ఉన్న అసంతృప్తి ఎన్నికల్లో పని చేసిందన్న అభిప్రాయం ఉంది. భూ వివాదాలను పరిష్కరించాలని ల్యాండ్ టైటిలింగ్ యాక్టును వైసీపీ ప్రభుత్వం అమలుకు శ్రీకారం చుట్టింది. ఆ పథకంలోభాగంగా పత్రాలపైన, పుస్తకాలపైన సీఎం జగన్ బొమ్మలు వేస్తూ వచ్చారు. ఈ విషయంలో రైతల భూములను వైసీపీ నాయకులు లాక్కునేందుకు యత్నిస్తున్నారని తెలుగుదేశం పార్టీ విస్తృతంగా చేసిన ప్రచారం జనంలోకి వెళ్లింది. దీంతో రైతులు, ఇతర కుటుంబాలు టిడిపి కూటమివైపు వెళ్లారన్న అభిప్రాయం ఉంది. ల్యాండ్ టైట్లింగ్ యాక్ట రైతులకు వివరించడంతో వైసీపీ నేతలు విఫలమయ్యారన్న అభిప్రాయం ఉంది. ఈ ఎన్నికల్లో రైతుల అభిమానాన్ని ఇంకా చూరగొనాలంటే రుణమాఫీ ఎంతోకొంత అమలు చేయాలని వైసీపీ ఎమ్మెల్యేలు, ఎంపిలు సీఎం దృష్టికి తీసుకెళ్లినా పట్టించుకోలేదు. ఆ పథకం అమలు చేయడం కష్టం అవుతుంది, అమలు చేయనప్పుడు ఎలా చెప్పేదంటూ సీఎం వైఎస్.జగన్ దాట వేస్తూ వచ్చారు. ఆ ప్రభావం కూడా ఎన్నికల్లో కనిపించింది.

- రాష్ట్ర రాజధాని అమరావతి ప్రాంతంగా అభివృద్ధి చేయాలని టిడిపి అధినేత చంద్రబాబునాయుడు సర్వశక్తులు వడ్డారు. అందులో భాగగా భూ సేకరణ చేసి పలు భవనాలను కూడా వివిధ దశల్లో నిర్మించారు. అయితే వైసీపీ ప్రభుత్వం వచ్చాక అమరావతి ప్రాంతంలో టిడిపి నేతల భూములు, స్థలాలు ఉన్నాయని, అమరావతిని అభివృద్ధి చేస్తే టీడీపీ నేతలు ఇంకా బలపడతారన్న అభిప్రాయంతో సీఎం జగన్‌మోహన్‌రెడ్డి అమరావతిని వివిధ కారణాలతో అభివృద్ధి చేయలేదని అభిప్రాయం ఉ ంది. గుంటూరు, కృష్ణ జిల్లాల్లో, తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లాల్లో రాజధాని ప్రభావం వైసీపీకి వ్యతిరేకంగా తయారైందని అభిప్రాయం ఉంది.

- జనసేన అధినేత పవన్‌కళ్యాణ్‌కు కాపు సామాజిక వర్గంలో పట్టు పెరుగుతూ వచ్చింది. ఈ నేపథ్యంలో పవన్‌కళ్యాణ్‌ను కుటుంబ సమస్యలపై వైసీపీ నేతలు పలు సందర్భాల్లో ఇష్టానుసారం మాట్లాడటం కూడా ఆ సామాజిక వర్గంలో వైసీపీపై అసంతృప్తిని పెంచినట్లైందన్న అభిప్రాయం ఉంది. కోస్తా, గోదావరి జిల్లాల్లో ఇన్నాళ్లు.. కాంగ్రెస్, వైసీపీ వైపు ఉన్న కాపు సామాజిక వర్గం ఓటర్లు పవన్ కళ్యాణ్‌ప్రభావంతో కూటమివైపు మొగ్గుచూపడంతో వైసీపీకి పెద్ద దెబ్బతగిలిందన్న అభిప్రాయం ఉంది వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి మళ్లీ వైసీపీ ప్రభుత్వం వస్తే విశాఖ నుంచి పరిపాలన అని, అక్కడే రాజధాని ఉంటుందని ప్రకటించినప్పటికీ విశాఖ, ఉత్తరాంధ్ర జిల్లాల్లో వైసీపీ ఎన్నికల్లో ఘోరంగా దెబ్బతినింది. దీనికి కారణం కొందరు వైసీపీ నేతలు ముఖ్యంగా రాయలసీమ ప్రాంతానికి చెందిన వైసీపీ నేతలు విశాఖపట్నం ప్రాంతాల్లో భూములు లాక్కున్నారని, భూములపై కన్నేసి ఇక్కట్లకు గురి చేస్తున్నారన్న ప్రచారం జోరుగా సాగడం వల్ల అక్కడ వైసీపీకి మైనస్ అయిందన్న అభిప్రాయం వ్యక్తం అవుతోంది. - ప్రకాశం నెల్లూరు జిల్లాల్లో మాగుంట శ్రీనివాసరెడ్డి, ప్రభాకర్‌రెడ్డిలాంటి హేమాహేమీలను వైసీపీ వైసీపీ దూరం చేసుకోవడం, అలాంటి నేతలను టిడిపి అక్కున చేర్చుకోవడం కూడా ఈ ఎన్నికల్లో వైసీపీ ఓటమికి కారణమన్న అభిప్రాయం ఉంది.



చంద్రబాబును అభినందిస్తున్న డీజీపీ హరీష్‌కుమార్ గుప్తా

# చంద్రబాబును ఆయన నివాసంలో కలుసుకున్న పలువురు ప్రభుత్వ అధికారులు

**విజయవాడ, జూన్ 5, ప్రభాతవార్త ప్రతినిధి:** తెలుగుదేశం అధినేత చంద్రబాబును కలుసుకునేందు ప్రభుత్వ ఉన్నతాధికారులు, సార్వత్రిక ఎన్నికల్లో గెలిచిన టీడీపీ ఎంఎల్ఏలు, ఎంపీలు ఉండవల్లిలోని బుధవారం ఆయన ఇంటికి తరలివచ్చారు. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డాక్టర్ కెఎస్ జవహర్‌రెడ్డి, డీజీపీ హరిశ్‌కుమార్ గుప్తా, మాజీ డీజీపీ ఆర్పీ ఠాగూర్, పర్యావరణ, అటవీశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి నీరబ్‌కుమార్ ప్రసాద్ చంద్రబాబును కలిసేందుకు వచ్చారు. వారంతా చంద్ర బాబును అభినందించి. పుష్ప గుచ్ఛాలు అందించారు. ఇక గెలిచిన ఎంఎల్ఏలు, ఎంపీలు, మాజీ మంత్రులు, పార్టీ కీలక నేతలు ఆయనను కలుసుకుని అభినందనలు తెలిపారు. నందమూరి బాల కృష్ణ, కేశినేని శివ నాథ్(చిన్ని), బొండా ఉమామహేశ్వరరావు, నిమ్మల రామానాయుడు, కొల్లు రవీంద్ర, నక్క ఆనంద్‌బాబు, గద్దె రామ్మోహన్, కొలుసు పార్ధసారధి చంద్రబాబు నివాసానికి చేరుకున్నారు. డోలా వీరాంజనేయ స్వామి. ధూళిపాళ్ల నరేంద్ర, పెమ్మసాని చంద్రశేఖర్, మాజీ ఎంపీ గల్లా జయదేవ్, జూలకంటి బ్రహ్మారెడ్డి, అయితాబత్తుల ఆనంద రావు, బోడె ప్రసాద్, అనగాని సత్యప్రసాద్, మండలి బుద్ధప్రసాద్, దేవినేని ఉమామహేశ్వర రావు తదితరులు చంద్రబాబును కలిసి అభినందించిన వారిలో ఉన్నారు. చంద్రబాబు టీడీపీ కూటమి ఏపీ ఘన విజయం సాధించడంతో అత్యంత విజయానందంతో ఉన్నారు. ఆయన తన వద్దకు వచ్చిన ప్రతి ఒక్కరిని అభినందించారు. గెలిచిన ప్రజాప్రతి నిధులను వారి మేజార్టీ అడిగి తెలుసుకుని మరి అభినందించారు. నాతో సహా మీరంతా కష్ట పడ్డారు. మంచి గెలుపు సాధించాం, ఇంకా మరిన్ని విజయాలు సాధిద్దామంటూ ఆయన వారిని అభినందించారు. హిందుపురం ఎంఎల్ఏగా మూడవ సారి గెలిచిన నందమూరి బాలకృష్ణ చంద్రబాబును ఉద్విగ్నతకు లోనయ్యారు.

# జనసేనానిని కలిసిన పార్టీ ఎమ్మెల్యేలు

**విజయవాడ,జూన్5,ప్రభాతవార్తప్రతినిధి:** ప్రజలు ఎంతో నమ్మకంతో మనకు అందించిన నూటికి నూరుశాతం విజయం, వారికి మనపై ఉన్న నమ్మకానికి నిదర్శనమని జనసేన పార్టీ అధినేత పవన్ కల్యాణ్ అన్నారు. జనసేన తరపున రాష్ట్రంలో వివిధ అసెంబ్లీ సిగ్మెంట్లుల్లో పోటీ చేసి గెలిచిన 20 మంది ఎంఎల్ఏలు బుధవారం ఆ పార్టీ కేంద్ర కార్యాలయంలో పవన్ కల్యాణ్‌ను కలుసుకున్నారు.

తమ నేతకు పుష్పగుచ్ఛాలు అందించి కృతజ్ఞతలు తెలిపారు. ఘన విజయం సాధించిన ఎంఎల్ఏలను ఆయన అభినందించారు. సమిష్టి నిర్ణయాలతో మనం ముందుకు అడుగులు వేద్దామని పవన్ వారితో అన్నారు. పదవులు మనకు ముఖ్యం కాదు, ప్రజలకు ఇచ్చిన మాట నిలుపుకుందాం, సీపీఎస్ రద్దు, మెగా డీఎస్సీ ఏర్పాటుపై దృష్టి పెడదామన్నారు. మీతో పాటు గెలిచిన మన పార్టీ రాజకీయ వ్యవహారాల ఇన్‌చార్జి నాదెండ్ల మనోహర్‌ను ప్రత్యేకంగా అభినందిద్దామన్నారు. ఆయన పార్టీ నిర్మాణంలో, అటుపోట్లులో మనతో ఉన్నారన్నారు. గెలుపు పట్ల అత్యంత విశ్వాసం ఆయనదన్నారు. మనమంతా పోటీ చేసిన అన్ని సీట్లు గెలిచామన్నారు. ఇదొక రికార్డు, ఏ పార్టీ ఇంతటి ఘన విజయం సాధించలేదన్నారు.



పవన్ కల్యాణ్‌తో గెలిచిన జనసేన అభ్యర్థులు

అవనిగడ్డ ఎంఎల్ఏ మండలి బుద్ధప్రసాద్‌ను పవన్ కల్యాణ్ ప్రత్యేకంగా అభినందించారు. తిరుపతి ఎంఎల్ఎ ఆరణి శ్రీనివాసరావు తిరుమల శ్రీవారి లడ్డూ ప్రసాదాన్ని పవన్ కల్యాణ్‌కు అందజేసారు. భారీ మేజార్టీ గెలిచావ్ అంటూ ఆరణి భుజం తట్టి పవన్ అభినందించారు. జెఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నాగబాబును జనసేన ఎంఎల్ఏలు కలవిసారు.

జనసేన ఈ ఎన్నికల్లో పవన్‌తో కలిసి మొత్తం 21 స్దానాల్లో గెలిచి విజయం సాధించింది. మచిలీపట్టణం, కాకినాడ పార్లమెంటు స్దానాల్లోను జనసేన గెలిచింది.

# 2.05 క్వింటాళ్ల నకిలీ పత్తి విత్తనాల పట్టివేత

### ఒకరి అరెస్ట్, ముగ్గురు పరార్

### వివరాలు తెలిపిన రామగుండం సిపి

**పెద్దపల్లి జిల్లా బ్యూరో (గోదావరిఖని క్రైం), ప్రభాతవార్త:** రామగుండం కమిషనరేట్ పరిధి నీల్వాయి పోలీసులు, వ్యవసాయాధికారి సంయుక్తంగా బుధవారం నకిలీ పత్తి విత్తనాల గురించి నమ్మదగిన సమాచారం అందుకొని వేమనపల్లి మండలం వ్యవసాయాధికారితో కలిసి వేమన పల్లిలో ఫెర్రీ పాయింట్‌కి వెళ్లి ఎద్దుల బండి ద్వారా అక్రమంగా తరలిస్తున్న నకిలీ పత్తి విత్తనాలను పట్టుకున్నట్లు రామగుండం పోలీస్ కమిషనర్ ఎం.శ్రీనివాస్ తెలిపారు. రామగుండం కమిషనరేట్ కార్యాలయంలో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సిపి అరెస్ట్ వివరాలను తెలిపారు. నకిలీ పత్తి విత్తనాలను రవాణా చేస్తున్న మహారాష్ట్రలోని గడ్చిరోలి తాలుకా కోటపల్లి గ్రామానికి చెందిన కోల సాయి కిరణ్‌ను పట్టుకున్నట్లు తెలిపారు. పోలీసులను చూసి మరో ఇద్దరు కోల రమేష్, సుమిత్ పరారీ అయినట్లు తెలిపారు. పట్టుకున్న నకిలీ విత్తనాల విలువ రూ.6.75లక్షలు ఉంటుందని తెలిపారు. నకిలీ పత్తి విత్తనాలను మంచిర్యాల జిల్లాఓ విక్రయించి, అధిక లాభం పొందాలని అనుకున్నారని తెలిపారు. పట్టుకున్న నకిలీ విత్తనాలు, నిందితుడు, ఎద్దుల బండిని నీల్వాయి పోలీస్ స్టేషన్‌కు తరలించి, కేసు నమోదు చేయడం జరిగిందని తెలిపారు. నకిలీ విత్తనాలు, నిందితున్ని పట్టుకోవడం చాకచక్యత ప్రదర్శించిన నీల్వాయి ఎస్ఐ శ్యాం పటేల్, కానిస్టేబుల్ రాజేందర్, రాజశేఖర్‌లను సిపి ప్రత్యేకంగా అభినందించారు. రివార్డ్ అందించారు. సమావేశంలో మంచిర్యాల డిసిపి అశోక్ కుమార్, అడిషనల్ డిసిపి అడ్మిన్ రాజు, జైపూర్ ఎసిపి వెంకటేశ్వర్లు, చెన్నూరు రూరల్ సిఐ సుధాకర్, నీల్వాయి ఎస్ఐ శ్యాం పటేల్ పాల్గొన్నారు.



బుధవారం పట్టుబడిన నకిలీ విత్తనాలను చూపుతున్న పోలీసులు

# టిడిపి కార్యకర్తలు గ్రామాల్లో సంయమనంతో ఉండాలి

## - రెచ్చగొట్టినా ఓర్పుతో ఉండండి - ఎన్నికల వరకే రాజకీయాలు - పరిటాల సునీత



పరిటాల సునీత, పరిటాల శ్రీరామ్‌కు శుభాకాంక్షలు తెలుపుతున్న టిడిపి నేతలు

**అనంతపురం, జూన్ 5 ప్రభాతవార్త బ్యూరో** పల్లెలు ప్రశాంత వాతావరణంలో వాండాలి. ఎన్నికల్లో గెలిచామని సంబరాలు చేసుకునే సమయంలో ఎవరో రెచ్చిపోవద్దు. ఎవరైనా రెచ్చగొట్టినా ఓర్పుతో వ్యవహరించండి. ఎన్నికలవరకే రాజకీయాలు. ఆ తర్వాత గ్రామంలో అంతా కలిసి ఉండాలని, అభివృద్ధి చేసి ప్రజల మనస్సులను ఇంకా ఎక్కువ గెల్చుకుందామని మాజీ మంత్రి పరిటాల సునీత టిడిపి కార్యకర్తలు నాయకులకు విజ్ఞప్తి చేశారు. రాప్తాడు నియోజకవర్గం రామగిరి మండలం వెంకటాపురం గ్రామం బుధవారం జన సందడ్రంగా మారింది. మాజీ మంత్రి పరిటాల సునీత నాల్గవ సారి వి జ యం సాధజంచడంతో ఆమెకు శుభాకాంక్షలు తెలిపేందుకు జనం పోటెత్తారు. టిడిపి నాయకులు, కార్యకర్తలే కాకుండా శ్రేయోభిలాషులు, స్నేహితులు, సన్నిహితులు, భారీగా తరలివచ్చారు. బీజేపి, సిపిఐ నాయకులతోపాటు ఉమ్మడి అనంతపురం జిల్లా, ధర్మవరం, పెనుకొండ, నియోజకవర్గాల నుంచి రాప్తాడు నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న అన్ని మండలాల నుంచి వేలాది మంది తరలిరావడంతో వెంకటాపురం కిక్కిరిసిపోయి కనిపించింది. ఉదయం నుంచి రాత్రి వరకు ఈ తాకిడి కనిపించింది. కేకలు కట్ చేయడంతోపాటు పెద్ద ఎత్తున పూలహారాలు, శాలువాలు తీసుకొచ్చి రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీతకు, ధర్మవరం టిడిపి ఇన్‌చార్జ్ పరిటాల శ్రీరామ్‌ను సత్కరించారు. ఎక్కడ విన్నా జై పరిటాల టిడిపి అన్న నినాదాలే వినిపించాయి. తమకు శుభాకాంక్షలు తెలిపేందుకు వచ్చిన ప్రతి ఒక్కరికీ సునీత, శ్రీరామ్‌లు కృతజ్ఞతలు తెలిపారు. ఇలవేల్పు యల్లమ్మ అమ్మవారి దేవస్థానం దగ్గర 101 కొబ్బరి కాయలు కొట్టి మొక్కు తీర్చుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఇంతటి విజయాన్ని ఇచ్చిన ప్రతి ఒక్కర్నీ తాము గుర్తుంచుకుంటామన్నారు. పార్టీ కోసం చాలా మంది అలుపెరుగకుండా పని చేశారని, వారికి భవిష్యత్‌లో తగిన ప్రాధాన్యత ఉంటుందన్నారు.

మన విజయం తర్వాత గ్రామాల్లో సంబరాలు చేసుకునే సమయంలో సంయమనంతో ఉండాలన్నారు. ఎవరైనా రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేసినా, కవ్వింపు చర్యలకు పాల్పడినా, సహనం కోల్పోవద్దన్నారు. ఎన్నికల వరకే రాజకీయాలు ఉండాలని, ఆ తర్వాత అంతా కలిసి మెలసి ఉండాలని సూచించారు.

# సిఎం రేవంత్‌రెడ్డిని అభినందించిన టిపిసిసి కార్యవర్గం

**హైదరాబాద్,జూన్ 5,ప్రభాతవార్త:**పార్లమెంట్ ఎన్నికల్లో తెలంగాణలో కాంగ్రెస్ సాధించిన ఫలితాలపై హర్షం వ్యక్తం చేస్తూ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని టిపిసిసి కార్యవర్గం బుధవారం జూబ్లీ హిల్స్‌లోని ఆయన ఇంటి వద్ద కలుసుకొని పుష్ప గుచ్ఛం ఇచ్చి శాలువ కప్పి సత్కరించింది. తెలంగాణలో గతంలో మూడు పార్లమెంట్ స్థానాలకు మాత్రేమ పరిమితమైన కాంగ్రెస్ ఎంపిల బలంను ఎనిమిది చేర్చడం రేవంత్‌రెడ్డి నాయకత్వ పటిమకు నిదర్శనమి టిపిసిసి వర్కింగ్ ప్రసిడెంట్ ఎమ్మెల్సీ మహేష్‌కుమార్ గౌడ్ కొనియాడారు. ఇది తెలంగాణ ప్రజలు కాంగ్రెస్‌పై ఉన్న నమ్మకంతో ఇచ్చిన తీర్పుగా ఆయన అన్నారు. రేవంత్‌ను అభినందించిన బృందంలో ప్రభుత్వ సలహాదారు హర్కర వేణుగోపాల్, రాజ్యసభసభ్యుడు అనిల్‌కుమార్ యాదవ్, ఎంపి మల్లురవి, ఖైరతాబాద్ డిసిసి అద్యక్షుడు రోహిన్‌రెడ్డి ఫహీం ఖురేషీ, ఈరవత్రి అనిల్ ఉన్నారు.

# పర్యావరణాన్ని కాపాడటం ప్రతి ఒక్కరి బాధ్యత

## నివాసంలో మొక్కలు నాటిన మంత్రి పొన్నం

**హైదరాబాద్, జూన్ 5, ప్రభాతవార్త:**పర్యావర ణాన్ని కాపాడటం సామాజిక బాధ్యత అనీ, దీనిని ప్రతీ ఒక్కరూ పాటించాలని రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా బుధవారం హైదరాబాద్‌లోని తన నివాస ఆవరణలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాబోయే తరాన్ని పుట్టబోయే పిల్లల్ని ఆరోగ్యంగా రక్షించుకోవాలన్నా మనం పీల్చే శ్వాస స్వచ్ఛంగా రావాలన్నా ప్రతీ పౌరుడూ విధిగా మొక్కలు నాటి వృక్షంగా మారే విధంగా పెంచే బాధ్యత తీసుకోవాలన్నారు. రాబోయే సమాజాన్ని కాపాడటంలో మనమంతా భాగస్వాములం కావాలన్నారు. పిల్లలకు ప్రతీ రోజూ మొక్కలకు నీళ్లు పోసే విధంగా అలవాటు చేయాలని పేర్కొన్నారు. పర్యావరణాన్ని చెడగొట్టే విధంగా ప్లాస్టిక్ వాడటం వల్ల ఇబ్బంది తలెత్తే అవకాశం ఉందన్నారు. ఇప్పటికే కాలుష్యం పెరిగి క్యాన్సర్ వ్యాధిగ్రస్తుల సంఖ్య పెరిగి మరణాల సంఖ్య పెరుగుతున్నదన్నారు. తెలంగాణ ప్రతి బిడ్డ ఈ రాష్ట్రాన్ని పచ్చదనంతో నింపి పర్యావరణాన్ని రక్షించుకుని కాలుష్యరహిత రాష్ట్రంగా తీర్చిదిద్దుకుందామని ఈ సందర్భంగా మంత్రి పొన్నం విజ్ఞప్తి చేశారు.

# పర్యావరణ పరిరక్షణ తోనే మానవాళి మనుగడ

## కిసాన్ కాంగ్రెస్ జాతీయ ఉపాధ్యక్షుడు కోదండరెడ్డి

**హైదరాబాద్, జూన్5,ప్రభాతవార్త:**పర్యావరణ పరిరక్షణతోనే మానవాళి మనుగడ ఉంటుందని ప్రపంచవ్యాప్తంగా పర్యావరణ సమతుల్యత దెబ్బతినడంతో అనేక విపత్తులు వస్తున్నాయని కిసాన్ కాంగ్రెస్ సెల్ జాతీయ కాంగ్రెస్ అధ్యక్షుడు కోదండరెడ్డి అన్నారు. గాంధీభవన్‌లో కిసాన్ కాంగ్రెస్ జాతీయ ఉపాధ్యక్షుడు కోదండరెడద్డి బుధవారం మొక్కను నాటినారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దుబాయ్‌లో అకాల అతి వర్షంతో అతలాకుతలమైందని ఆయన గుర్తుచేశారు. ఇప్పుడు కాలాలు అన్ని వ్యత్యాసాలు చూస్తున్నాం అని ఆయన అన్నారు. భూగర్భ జలాలు అడుగంటిపోకుండా పర్యావరణాన్ని రక్షించుకోవాలి అని ఆయన తెలిపారు. పర్యావరణ సమతుల్యత లేక హైదరాబాద్ అనేక ఇబ్బందులు ఎదుర్కొంటుందన్నారు. రాష్ట్రంలో వడగాల్పులవల్ల 97మంది మృతి చెందారని గుర్తు చేశారు. గ్లోబల్ వార్మింగ్ నుంచి పర్యావరణం కాపాడుకోవాలని ఆయన తెలిపారు. ప్రతి ఒక్కరు మొక్కలు నాటాలని ఆయన కోరారు.

# దేశంలో సమాజం, యువత రాహుల్ వైపు

## రాజకీయ లబ్ది కోసమే మత విద్వేషాలు

## కేంద్రం రైతుల పెట్టుబడికి అనుగుణంగా మద్దతు ధర పెంచాలి: ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి



బుధవారం జగిత్యాలలోని ఇందిరాభవన్‌లో మీడియాతో మాట్లాడుతున్న ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి

**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** భారతదేశంలో సమాజం యువత రాహుల్‌గాంధీ వైపు చూస్తుందని ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి పేర్కొన్నారు. జగిత్యాల జిల్లా కేంద్రంలోని ఇందిరాభవన్‌లో ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి బుధవారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి మాట్లాడుతూ బిజెపి పార్టీ రాజకీయ లబ్ధి కొరకు మత విద్వేషాలు రెచ్చగొట్టాలని ప్రయత్నించిందని, ముస్లింలను బూచిగా చూపి హిందూ ఓట్లను మభ్యపెట్టి రాజకీయాలు చేశారని, రెండు నెలల్లో అబికి బార్ చార్ సౌ పార్‌ను మూడు వందల లోపు తీసుకువచ్చామని అదే సమయంలో కాంగ్రెస్ సంఖ్య పెంచుకున్నామని అన్నారు. యుపిలో ఇండియా కూటమే అత్యధిక స్థానాలు గెలుచుకుందని, హిందువులకే కాకుండా యావత్ ప్రపంచానికి శ్రీరాముడు ఆదర్శ మూర్తి, కానీ రాజకీయాలకు వాడుకోవడం స్థానికులు జీర్ణించుకోలేక పోయారని, దైవ దూతగా మోడీ ప్రచారం చేసుకోవడం పట్ల నార్త్ ఇండియా జీర్ణిం చుకోలేదని అన్నారు. ఇండియా కూటమి ఈ స్థాయికి రావడం రాహుల్‌గాంధీ విజయమేనన్నారు. స్వంతంగా కాంగ్రెస్ 99 సీట్లు సాధించడం సంతోషకరమన్నారు. అధిక రైతాంగం ఉండే పంజాబ్‌లో ఆప్, కాంగ్రెస్ పోటీ పడ్డాయి కానీ బిజెపి పోటీలో ఉండలేకపోయిందని అన్నారు. వ్యవసాయంపై దేశం ఆధారపడి ఉందని, మినిమం సపోర్టు ప్రైజ్ అందేలా చూడాలని సూచించారు. బిఆర్ఎస్ ఆత్మబలిదానం చేసుకొని బిజెపికి అండగా నిలిచిందన్నారు. 2023 ఎన్నికలతో పోలిస్తే కాంగ్రెస్ ఓటు షేర్ పెరిగిందని అన్నారు. జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్ స్వగ్రామంలో కాంగ్రెస్‌కు 40 శాతం ఓట్లు షేర్ చేసుకున్నామని అన్నారు. జగిత్యాల నియోజకవర్గంలో ఓటింగ్ జరిగితే 40 వేల మెజర్టీ వచ్చేదని అన్నారు. జగిత్యాల అసెంబ్లీ నియోజకవర్గం, నిజాంబాద్ పార్లమెంట్ ప్రజలకు, కార్యకర్తలకు నా కృతజ్ఞతలు తెలిపారు. ఈ విలేకరుల సమావేశంలో మున్సిపల్ చైర్మన్ అడువాల జ్యోతి లక్ష్మణ్, నాయకులు బండ శంకర్, దుర్గయ్య, కొత్త మోహన్, గుంట జగదీశ్వర్, బండ భాస్కర్‌రెడ్డి, రాధా, కిషన్‌రావు తదితరులు పాల్గొన్నారు.

# సమష్టికృషితో అభివృద్ధిని ప్రజలవద్దకు తీసుకెళదాం

## భువనగిరి పార్లమెంట్ ఇంచార్జీ రాజగోపాల్‌ను అభినందించిన రేవంత్

**హైదరాబాద్, జూన్ 5,ప్రభాతవార్త:** కాంగ్రెస్ ప్రజాప్రతినిధులం సమష్టికృషితో అభివృద్ధిని ప్రజల వద్దకు తీసుకెళ్ళి పార్టీని సంస్థాగతంగా బలోపేతం చేస్తూ ప్రతి ఎన్నికల్లో విజయం సొంతం చేసుకుందామని ముఖ్యమంత్రి రేవం త్‌రెడ్డి హితవు చెప్పారు. బుధవారం భువనగిరి పార్లమెంట్ ఎన్నికల ఇంచార్జి మనుగోడు ఎమ్మెల్యే రాజగోపాల్‌రెడ్డి నాయకత్వంలోని పార్లమెంట్ సెగ్మంట్‌లోని ఎమ్మెల్యేలు బీర్ల ఐలయ్య, మల్‌రెడ్డి రంగారెడ్డి, వేముల వీరేశం, కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి, మందుల సామెల్, భువనగిరి ఎంపి చామల కిరణ్‌కుమార్ మాజీ శాసనసభ్యులు జనగాం జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు కొమ్మూరి ప్రతాపరెడ్డిలు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని కలువగా ఆయన వారిని ప్రత్యేకంగా అభినందించారు. చామల కిరణ్‌కుమార్ రెడ్డికి భారీ మెజార్జీ రావడానికి రాజగోపాల్‌తోపాటు ఎమ్మెల్యేలు బాగా కృషిచేశారని ఆయన అభిప్రాయపడ్డారు. అంతకు ముందు ఉదయం చామల కిరణ్‌కుమార్‌రెడ్డి కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డిని ఆయన సతీమణి కొమటిరెడ్డి లక్ష్మిని కూడా కలిసి పుష్పగుచ్ఛం ఇచ్చి అభినందించారు. అక్కడ నుంచి లోటస్‌పాండ్‌కు వెళ్ళి ఆర్‌అండ్‌బి మంత్రి కొమటిరెడ్డి వెంకటరెడ్డిని కలిసి ఆయన ఆశిస్సులు స్వీకరించారు.

# జియో థర్మల్‌పై సింగరేణి దృష్టి

**హైదరాబాద్, జూన్ 5, ప్రభాతవార్త:** బొగ్గుతో పాటు, విద్యుత్, ఇతర ఖనిజాల ఉత్పత్తిపై సింగరేణి దృష్టి సారించింది. ఇందులో భాగంగా జియో థర్మల్ విద్యుత్ ఉత్పత్తి చేపట్టాలని కీలక నిర్ణం తీసుకుంది. ఈ విధానంలో భూమి లోపలి పొరల్లో నుండి లభించే వేడి నీటి ఆవిరితో విద్యుత్‌ను ఉత్పత్తి చేసే ప్రయత్నాలను ఆరంభించనుంది. ఇందుకు గాను వచ్చే రోజుల్లో కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థ ఆయిల్ అండ్ నేచురల్ గ్యాస్ కమిషన్ (ఒఎన్‌జిసి)ను భాగస్వామ్యం చేసుకోనుంది. తద్వారా జియో థర్మల్ ప్లాంట్లను నిర్మించే ఆలోచన సింగరేణి యాజమాన్యం చేస్తోంది. ఇందులో భాగంగా ఈ జియో థర్మల్ పద్దతిలో ప్రాథమికంగా 200 మెగావాట్ల విద్యుత్‌ను ఉత్పత్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకుంది. ఇప్పటికే మణుగూరు ప్రాంతంలో ప్రయోగాత్మకంగా ఏర్పాటు చేసిన జియో థర్మల్ విద్యుత్ ఉత్పత్తి కేంద్రం విజయవంతం అయింది. ఇందుకు గాను సింగరేణి తన సొంత అవసరాల కోసం ఆ ప్రాంతంలో 4 బోర్లు వేసి, వీటికి మోటార్లు లేకుండానే భారీగా వేడి జలాలు ఉబికి వచ్చేలా చేయగలిగింది. 65 నుండి 80 డిగ్రీల వేడితో ఉన్న ఈ జలాలు భూమి లోపలి నుండి బయటకు రాగానే ఆవిరవుతున్నాయి. ఈవిధంగా ఈ ప్రాంతాల్లో భూగర్భంలో వేడి జలాలు కనీసం 20 సంవత్సరాల పాటు లభ్యమవుతాయని సింగరేణి అధికారులు అంచనా వేస్తున్నారు.

# బలగం మొగిలయ్యకు మెరుగైన వైద్య చికిత్సలు అందించండి

## మంత్రి దామోదర ఆదేశం

**హైదరాబాద్, జూన్ 5, ప్రభాతవార్త :** బలగం సినిమాలో నటించి ప్రజల ఆదరాభిమానాలు చూరగొన్న నటుడు, బుడగ జంగాల కళాకా రుడు బలగం మొగిలయ్యకు మెరుగైన వైద్య చికిత్సలు అందించాలని రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ్మ అధికా రులను ఆదేశించారు. బుధవారం మొగిలయ్య తీవ్ర అస్వస్థతకు గురైన విషయం తెలుసుకుని తక్షణం స్పందించిన మంత్రి ఆయన ఆరోగ్య పరిస్థితిపై మంత్రి వరంగల్ జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారులతో మాట్లాడారు.

వరంగల్ డీఎం హెచ్‌వోతో పాటు ఎంజిఎం ఆసుపత్రి సూపరిం టెండెంట్ సైతం మొగిలయ్యకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు చర్యలు తీసుకున్నారు.

## కూటమి గెలుపునకు మద్దతుగా భాజపా ఆత్మీయ సమావేశం..



**ప్రత్తిపాడు జూన్ 5 ప్రభాతవార్త:** భారతీయ జనతా పార్టీ ఏలేశ్వరం మండల అధ్యక్షుడు కూరాకులరాజా ఆధ్వర్యంలో మండల ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు చిలుకూరి రాంకుమార్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ ప్రత్తిపాడు నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థిని వరుపుల సత్యప్రభను మరియు కాకినాడ పార్లమెంటు అభ్యర్థి తంగేళ్ల ఉదయ్ శ్రీనివాసుని అత్యధిక మెజారిటీతో గెలిపించినందుకు,అభిమానులకు, కార్యకర్తలకు అభినందనలు తెలియజేశారు.భారతీయ జనతా పార్టీ మరియు జనసేన టిడిపి కార్యకర్తల జిల్లా ఉపాధ్యక్షులు ఉమ్మిడి వెంకట్రావు,జిల్లా సైనిక్ సెల్ కన్వీనర్ కర్రి ధర్మరాజు, జిల్లా కో ఆపరేటివ్ సెల్ వెలుగూరి హారేరామ్, జనసేన మండల ప్రధాన కార్యదర్శి గంగిరెడ్ల మణికంత, బండారు సూరిబాబు, పతివాడ వెంకటేశ్వరరావు, గౌడుగు నల్లబ్బాయి ,మల్ల మురళీకృష్ణ, ఎలుగుబంటి సూరిబాబు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా గెలుపు..
### ఎంపీ హరీష్



**అమలాపురం,జూన్5,ప్రభాతవార్త**
ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా తమ కూటమి ప్రభుత్వం పనిచేస్తుందని అమలాపురం పార్లమెంటు సభ్యులు గంటి హరీష్ మాధుర్ బాలయోగి పేర్కొన్నారు. స్థానిక టీడీపీ నేత మెట్ల రమణ బాబు నివాసంలో పాత్రికేయుల సమావేశంలో మాట్లాడుతూ గతఐదేళ్లలో వైసిపి పరిపాలనతో ప్రజలు ఎన్నో ఇబ్బందులతో విసిగిపోయారని,ప్రజలందరికీ సంక్షేమం అందలేదని ఆయన విమర్శించారు.అభివృద్ధి జరగాలన్నా సంక్షేమం అందాలన్నా ఎన్డీఏ కూటమి ద్వారానే సాధ్యమని ప్రజలు నమ్మి తమను ఎన్నుకున్నారని ఇది ప్రజల గెలుపు అన్నారు.వైఎస్సార్ సీపీ పాలకులు ఎప్పుడూ,ఎక్కడా ప్రజల పక్షాన పనిచేయలేదని దుయ్యబట్టారు.గడచిన అయిదు సంవత్సరాలలో గత ప్రభుత్వం చేసిన అభివృద్ధి ఏమీ లేదని,ప్రజల పక్షాన సమస్యలపై వైసిపి నిలడిన దాఖలాలు లేవన్నారు.పేరుకే సంక్షేమం అని జరిగిందేమిటని ఎంపీ ప్రశ్నించారు.ఒక చేత్తో పెట్టడం మరో చేత్తో ఏదోవిధంగా లాక్కోవడమే చేశారన్నారు. అలాగే ఏ విధంగా టాక్సులు పెంచారోనని, ప్రజలు ఇబ్బందులు పడుతున్నా వాటిని పట్టించుకోని ఏకైక ప్రభుత్వం వైసిపి ప్రభుత్వ మన్నారు.గడచిన ఐదు సంవత్సరాల లో తెలుగుదేశం పార్టీ ప్రజల పక్షాన నిలబడి పోరాడిందని ఈ సందర్భంగా గుర్తు చేశారు.తాను ఎన్నికల క్యాంపెయిన్‌లో జిల్లాలో ప్రతీ గ్రామంలోని ప్రజలవద్దకు వెళ్ళిన తరుణంలో తమ బాధలను ప్రజలు ఏకరవు పెట్టారన్నారు. గతంలో తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం చేసిన అభివృద్ధే తప్ప 2019 ఎన్నికల నాటి నుండి గ్రామాలలో అభివృద్ధి ఏమీ చేయలేదని ఆయన విమర్శించారు. జిల్లాను అభివృద్ధి పథంలో నడిపించే బాధ్యత తాను తీసుకుంటానని అన్నారు.ఎన్డీఏ కూటమి 165 ఎంఎల్ఏ స్థానాలు, 21ఎంపి స్థానాలలో విజయం సాధించిందన్నారు.అలాగే తన పుట్టిన రోజునే చంద్రబాబు తాను ఎంపి అభ్యర్థిగా ప్రకటించారని, జిల్లాలో ఏడు అసెంబ్లీ అభ్యర్థుల ను గెలిపించి అసెంబ్లీకి తీసుకు వస్తానని హామీ గా చెప్పానన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం, జనసేన పార్టీ నాయకులు మాజీ మున్సిపల్ చైర్మన్లు చిక్కాల గణేష్, యాళ్ళ సతీష్, మున్సిపల్ ప్రతిపక్ష నేత ఏడిద శ్రీను,తిక్కిరెడ్డి నేతాజీ, నల్లా స్వామి,నల్లా శ్రీధర్,బొర్రా చిట్టిబాబు,ఆశెట్టి అదిబాబు, దున్నాల దుర్గ, మాకిరెడ్డి పూర్ణిమ్మ, వలవల శివరావు తదితరులు పాల్గొన్నారు.

## ధనుంజయరెడ్డి లాంటి అధికారులు జగన్ చుట్టూ చేరి చెడగొట్టారు
### -మాజీ ఎమ్మెల్యే జక్కంపూడి రాజా



**ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా బ్యూరో జూన్ 5 (ప్రభాతవార్త):** ధనుంజయ రెడ్డి లాంటి చెత్త అధికారులు జగన్ చుట్టూ చేరి చెడగొట్టారని తూర్పు గోదావరి జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రాజానగరం మాజీ ఎమ్మెల్యే జక్కంపూడి రాజా సంచలన వ్యాఖ్యలు చేశారు.పాత్రికేయుల సమావేశంలో మాట్లాడుతూ ప్రజల తీర్పును ఎలా అర్థం చేసుకోవాలో తెలియడం లేదని సాధ్యం కానీ హామీలు ఇచ్చినా ప్రజలు వాటిని నమ్మారని రాజా ఆవేదన వ్యక్తం చేశారు. కుటుంబ సభ్యులకు సమయం ఇవ్వకుండా ప్రజల కోసం పని చేశానని ఎన్నో స్వచ్ఛంద సేవా కార్యక్రమాలు చేసి ప్రజల సమస్యల్ని తన సమస్యగా భావించికాదు వాటి పరిష్కారానికి అహర్నిశలు కృషి చేస్తానన్నారు.ఎమ్మెల్యేలను కూడా జగన్ ని కలిసే పరిస్థితి ఉండేది కాదని, నియోజకవర్గంలో సమస్యలపై జగన్ కు తెలిపేందుకు అర్థరాత్రి వరకు నిలబడి వేచి చూసిన ప్రయోజనం ఉండేది కాదని ఆవేదనతో తెలిపారు. ఈవీఎంల ట్యాంపరింగ్ జరిగిందనే అనుమానం కూడా మాకు ఉందని రాజా తెలిపారు.

## ఎన్ఎంఎంఎస్ పరీక్షా ఫలితాలలో సత్తా చాటిన ఎపి మోడల్ స్కూల్ విద్యార్థులు





**శంఖవరం జూన్ 5 ప్రభాతవార్త**
నేషనల్ మీన్స్ కమ్ మెరిట్ స్కాలర్ షిప్ టెస్ట్ (ఎన్ఎంఎంఎస్) 2024 లో శంఖవరం ఎపి మోడల్ స్కూల్ కు చెందిన విధ్యార్థులు సత్తా చాటారు. ఎపి మోడల్ స్కూల్ కు నుండి హాజరైన విధ్యార్థుల్లో నలుగురు విద్యార్థులు ఎ స్వాతి, వై అపర్ణ దేవి, ఎన్ దేవి, ఇ దేవకి ఎంపికైనట్లు ప్రిన్సిపాల్ కె కృష్ణవేణి తెలిపారు. విధ్యార్థుల కృషి, అంకితభావం ఫలించాయని, అందువల్లే అద్భుతమైన విజయాన్ని అందుకున్నారని ఎంఈఓ ఎస్వీ రమణ అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో 8వ తరగతి చదువుతున్న విద్యార్థినీ విద్యార్థులకు ప్రతీ ఏడాది జాతీయ స్థాయిలో నిర్వహించే పరీక్షలో ఉత్తీర్ణత సాధించిన విధ్యార్థులకు 4ఏళ్ళ పాటు వారి చదువుకు అయ్యే ఖర్చు వారే పొందేలా విద్యార్థులలో ప్రతిభ కనబరిచే వారిని ఎంపిక చేసి, ప్రతీ ఏడాది 12 వేల రూపాయల ఉపకార వేతనం అందిస్తుందని, ఈ పరీక్షలో విద్యార్థులకు తగిన మార్గదర్శకత్వం అందించిన ఉపాధ్యాయులను ఎంఇఓ2 గోవిందుఅభినందించారు.

## జనసైనికుల్లో జోష్..
### అంబరాన్నంటిన సంబరాలు
#### జనసేన ఇన్చార్జి తుమ్మలపల్లికి సన్మానం





**జగ్గంపేట/గండేపల్లి జూన్ 5 (ప్రభాతవార్త):**
రాష్ట్రంలో కూటమి పార్టీ ఘన విజయం సాధించిన సందర్భంగా జగ్గంపేట నియోజకవర్గంలోని జనసేనపార్టీ నాయకులు, జనసైనికులు నియోజకవర్గ ఇన్చార్జి తుమ్మలపల్లి రమేష్ ను ఘనంగా సన్మానించి కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. జగ్గంపేట నియోజకవర్గ టిడిపి అభ్యర్థి జ్యోతుల నెహ్రూ ను ఎమ్మెల్యేగా అత్యధిక మెజారిటీతో గెలిపించడంతో పాటు కాకినాడ పార్లమెంటు జనసేనపార్టీ అభ్యర్థి తంగేళ్ల ఉదయ శ్రీనివాస్ ను ఎంపి గా రెండు లక్షల 19 పైచిలుకు మెజారిటీ సాధించడానికి కీలక పాత్ర పోషించిన తుమ్మలపల్లి రమేష్ ని కలిసి సాలువతో సత్కరించి అభినందించి తమ ఆనందాన్ని పంచుకున్నారు.దీంతో నియోజకవర్గంలో పండుగ వాతావరణం నెలకొంది.

## వైసిపిని ప్రతిపక్ష హోదాకు దూరం చేసిన సర్పంచ్‌లు..
### రాష్ట్ర పంచాయతీరాజ్ ఛాంబర్ కార్యదర్శి బాలరాజు..



**అంబాజీపేట,జూన్ 5, ప్రభాతవార్త..**
ఇటీవల జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీని ప్రతిపక్ష హోదాకు దూరం చేసిన ఘనత గ్రామ సర్పంచ్ ల దేనిని రాష్ట్ర పంచాయతీరాజ్ ఛాంబర్ కార్యదర్శి, పుల్లేటికుర్రు గ్రామ సర్పంచి జల్లి బాలరాజు తెలిపారు. ఈ మేరకు సర్పంచి బాలరాజు పత్రికా ప్రకటన బుధవారం విడుదల చేశారు. వైసీపీ ప్రభుత్వం నవరత్నాల పేరుతో సంక్షేమ పథకాలను గ్రామ సచివాలయ, వాలంటరీ వ్యవస్థల ద్వారా పంపిణీ చేయిస్తూ గ్రామ సర్పంచులతోపాటు వైసీపీ కార్యకర్తలను దూరం పెట్టడంతో వైసిపి ప్రభుత్వంపై వ్యతిరేకత పెరిగిందన్నారు. ప్రజల చేత ఎన్నుకోబడిన గ్రామ సర్పంచులను అగౌరవ పరుస్తూ, పంచాయతీరాజ్ వ్యవస్థను నిర్వీర్యం చేయడంతో రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 12918 మంది గ్రామ సర్పంచ్ లు వైసిపి ప్రభుత్వంపై ప్రతీకారం తీర్చుకున్నారని బాలరాజు తెలిపారు. 95 శాతం గ్రామీణ అభివృద్ధిని కుంటుపర్చి సర్పంచులను ఉత్సవ విగ్రహాలుగా మార్చిన వైసీపీ ప్రభుత్వానికి తగిన శాస్తి జరిగిందని, ఎన్డీఏ కూటమి టిడిపి,జనసేన, బిజెపి ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థులను గెలిపించడంలో గ్రామ సర్పంచులు కీలక పాత్ర పోషించారన్నారు. ఎన్డీఏ కూటమి నూతన ప్రభుత్వంలో పలువురు గ్రామ సర్పంచులు ఎమ్మెల్యేలుగా గెలుపొందారన్నారు. గ్రామాభివృద్ధితోనే దేశం అభివృద్ధి చెందుతుందని, గ్రామ సర్పంచ్ లతో మమేకమయ్యే నూతన ప్రభుత్వంలో గ్రామ పరిపాలన పరుగులు పెడుతుందని సర్పంచి బాలరాజు ఆశాభావం వ్యక్తం చేశారు.

## కూటమి విజయం రికార్డు పై హర్షం వ్యక్తం చేసిన వాసిరెడ్డి



**కాకినాడ రూరల్,జూన్ 5:** రాష్ట్రం లో సార్వత్రిక ఎన్నికల ఫలితాలలో కూటమి ప్రభుత్వం సాధించిన రికార్డు , ప్రజలు ఇచ్చిన తీర్పు పట్ల తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వాసిరెడ్డి ఏసుదాసు హర్షం వ్యక్తం చేశారు. బుధవారం ఉదయం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో వాసిరెడ్డి మాట్లాడుతూ గత ఎన్నికలలో ఒక్క ఛాన్స్ అంటూ అధికారం చేపట్టి న వైసీపీ పార్టీ ని ప్రజలు పాతాళం లోనికి తొక్కారని ,శ్రీరాముని పాలన వంటి చంద్రబాబు పాలన ప్రజలు కోరుకుంటున్నారని అన్నారు.2024 సార్వత్రిక ఎన్నికల ప్రచారంలో భాగంగా పార్టీ ఆదేశాల మేరకు 45 నియోజకవర్గాల్లో ప్రచారం చేయడం జరిగిందని తాను ప్రచారం చేసిన ప్రతి చోట అభ్యర్థులు భారీ మెజార్టీ సాధించడం చాలా సంతోషంగా ఉందన్నారు. అభివృద్ధి సంక్షేమం లక్ష్యంగా చేసుకుని కూటమి ప్రభుత్వం పరిపాలన సాగిస్తుందని , ప్రజల యొక్క మౌలిక సదుపాయాలు రూపకల్పనకు తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు ప్రత్యేక ప్రణాళికలు రూపొందించి రాష్ట్రాన్ని అభివృద్ధి పదం వైపు నడిపిస్తారని స్పష్టం చేశారు. ఈ సమావేశం లో బావిశెట్టి ప్రసాద్, గొల్లపల్లి లక్ష్మణరావు, వాసిరెడ్డి వీరకుమార్, ఆడపా ప్రకాష్ నాయుడు, కొండపల్లి నాగబాబు, సిద్ధి నూకరాజు, శేషగిరి, కోమర్తి కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు

## గొల్లప్రోలు సొసైటీ పాలకవర్గం రాజీనామా



**గొల్లప్రోలు,జూన్5,ప్రభాతవార్త**
గొల్లప్రోలు సొసైటీ పాలకవర్గం (త్రిసభ్య కమిటీ) పదవులకు రాజీనామా చేసారు.జూన్ 30వ తేదీ వరకు సొసైటీ పాలకవర్గం పదవీ కాలాన్ని ప్రభుత్వం పొడిగించినప్పటికీ ఎన్నికలలో వైసీపీ ప్రభుత్వం పరాజయం పొందడంతో నైతిక బాధ్యత వహిస్తూ తమ పదవులకు రాజీనామా చేసినట్లు సొసైటీ అధ్యక్షుడు జ్యోతుల భీముడు,సభ్యులు రామిశెట్టి సత్తిబాబు,ఎన్నేటి బాబురావులు తెలిపారు.తమ రాజీనామా లేఖను ఆమోదం కొరకు బుధవారం డిప్యూటీ రిజిస్ట్రార్, కో-ఆపరేటివ్ సొసైటీ కాకినాడ వారికి పంపినట్లు త్రిసభ్య కమిటీ సభ్యులు తెలిపారు.

## శ్రీవాగ్దేవి పాఠశాలలో ప్లాస్టిక్ నివారణ దినోత్సవ వేడుకలు



**అమలాపురంరూరల్ ప్రభాతావార్త జూన్ 5** అమలాపురం వడ్డిగూడెం శ్రీవాగ్దేవి స్కూల్లో ప్లాస్టిక్ నివారణ దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులతో "ప్లాస్టిక్ వాడకం-అనర్థాలు" అనే అంశం పై చర్చాగోష్ఠి నిర్వహించారు..ప్రిన్సిపాల్ శ్రీరామచంద్రమూర్తి మాట్లాడుతూ పర్యావరణ సమతౌల్య పరిరక్షణకు ప్రతి ఒక్కరూ ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించి, వాటిస్థానే బయోడిగ్రేడబుల్ వస్తువుల వాడకం అనివార్యమని అన్నారు అనునిత్యం ప్లాస్టిక్ సంచుల వాడకం ద్వారా కొన్ని వేల టన్నుల ప్లాస్టిక్ వ్యర్థాలు నదుల్లో, సముద్రాల్లో, భూమిపై, భూమి పొరల్లో పేరుకుపోయి కొన్ని వందల సంవత్సరాల వరకూ అది విచ్ఛిన్నం కాకుండా ఉండడం వల్ల తీవ్రమైన కాలుష్యానికి, భూతాపం పెరగడాన్కి, భూగర్భజలాల క్షీణతకు కారణమవుతున్నాయని అన్నారు..అనంతరం అందరూ ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించేదిశగా తప్పక తమ వంతు కృషిచేస్తామని పర్యావరణాన్ని పరిరక్షిస్తామని ప్రతిజ్ఞ చేశారు.

## పర్యావరణ పరిరక్షణకు మొక్కలు నాటాలి
### సిడిపిఓ పద్మావతి నెల్లిపూడిలో పర్యావరణ దినోత్సవం



**శంకవరం జూన్ 5 ప్రభాత వార్త** పర్యావరణ పరిరక్షణకై ప్రతి ఒక్కరు విరివిగా మొక్కలు నాటాలని శంఖవరం ఐసిడిఎస్ సిడిపిఓ టి డి ఆర్ పద్మావతి పేర్కొన్నారు మండలంలోని నెల్లిపూడి లో గల అంగన్వాడీ కేంద్రం రెండు లో ప్రపంచ పర్యావరణ దినోత్సవం పురస్కరించుకొని అంగన్వాడీ కేంద్రంలో విరివిగా మొక్కలు నాటారు. ఈ సందర్భంగా పద్మావతి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటి సంరక్షణకు కృషి చేయాలి అన్నారు. ప్రకృతి వనరులు సంరక్షణకు కృషి చేయాలని, నిత్యజీవితంలో ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించాలని కోరారు. చెట్లు ఉంటేనే మానవాళి మనుగడ చెట్లతోనే ప్రాణవాయువు వర్షాలు చేకూరుతాయని భావితరాల భవిష్యత్తుకు మొక్కలు నాటాలని ఆమె కోరారు. ప్రకృతి రక్షణతోనే జీవరాశుల మనుగడ ఆధారపడి ఉందని రాబోయే తరంలో ప్రజలు ఆరోగ్యంగా ఉండేందుకు అవసరమైన నీరు స్వచ్ఛమైన గాలి అందించాలంటే ప్రతి ఒక్కరూ నేటి నుండే మొక్కలను పెంచాలని ఆమె సూచించారు అనంతరం విద్యార్థులకు గ్రాడ్యుయేషన్ సెలబ్రేషన్స్ నిర్వహించారు ఈ కార్యక్రమంలో సెక్టార్ సూపర్వైజర్ బీవీ రజిని అంగన్వాడి సిబ్బంది పాల్గొన్నారు

Print and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at 11-37, Morampudi, Rajamahendravaram-533 103. Phone : 2469407, 2469408. RNI No.64863/96, Editor : Damerla Sai Baba, Responsible for s election of News-under the PRB Act. Regd.: No.H/SD/337/09-11 Air Surcharge: Delhi : 40Ps

# వారసత్వ కట్టడాలు భవిష్యత్ తరాలకు..

**బహుళ అంతస్థుల భవనాలు కట్టి అభివృద్ధిలో మేమే ముందున్నామంటున్నారు. అదే వారసత్వ కట్టడాల విషయానికి వస్తే సరైన రక్షణ లేక శిథిలావ్యవస్థకు చేరుకుంటున్నాయి. మీరా అయ్యర్‌కు అది నచ్చలేదు. బీటలు వారుతున్న పురాతన సంపదను కాపాడి, భవిష్యత్ తరాలకు అందివ్వాలనే ఉద్దేశంతో 17 ఏళ్లుగా శ్రమిస్తోంది. ఆ ప్రయాణం తెలుసుకుందాం..**


మీరా అయ్యర్

స్వాతంత్రోద్యమ సమయంలో గాంధీజీ దేశపర్యటనలో భాగంగా వచ్చి విశ్రాంతి తీసుకున్న భవనం మన తాతలు కట్టించిందే, మనకు మైలు దూరంలో ఉన్న ఆస్పత్రి ప్లేగు వ్యాధి సమయంలో ఎన్ని చావులను చూసిందో.. అంటూ పెద్దవాళ్లు చెప్పిన కథలను వింటూ పెరిగాను నేను. కానీ ఇప్పుడవన్నీ శిథిలావస్థకు చేరుకున్నాయి. అభివృద్ధి పేరుతో వాటిని కూల్చి వాటి స్థానంలో వేరే భవనాలు నిర్మించడానికి ప్రయత్నాలు చేస్తున్నారు. అలా చేస్తే మన తర్వాతి తరాలకు చరిత్ర తెలిసే అవకాశం ఉండదు. అందుకే వాటిని రక్షించాలి అనుకున్నా. దేవనహళ్లి కోట సందర్శనతో నా ప్రయాణం ప్రారంభమైంది. ఆ కోటకు వెళ్లినప్పుడు అక్కడ దాని చరిత్రకు సంబంధించిన ఆధారాలేవీ లేవు సరికాదా. అసాంఘిక కార్యాకలాపాలకు అడ్డాగా మారింది. దీనికి పూర్వవైభవాన్ని తేవాలనుకున్నా. పర్యటకుల సందర్శనకు అనుకూలంగా మార్చాలనుకున్నా. ముందుగా కోటకు సంబంధించిన వివరాలు, ప్రస్తుత పరిస్థితిని వివరిస్తూ ఆర్టికల్స్ రాశాను. కానీ ఎవరూ పట్టించుకోలేదు. అప్పుడే ఇంటాచ్ (ఇండియన్ నేషనల్ ట్రస్ట్ ఫర్ ఆర్ట్స్ అండ్ కల్చరల్ హెరిటేజ్) గురించి తెలుసుకున్నా. పురాతన కట్టడాలు, కళలు, సంస్కృతి, సంప్రదాయలను రక్షించే స్వచ్ఛంద సంస్థ ఇది. ఇందులో వాలంటీర్‌గా చేరాను.

బెంగళూరు వారసత్వ సంపద అనగానే మైసూర్ ఒక్కటే అందరికీ గుర్తొచ్చేది. కానీ దక్షిణ భాగంలో ఉన్న పురాతన దేవాలయాలు, పాఠశాలలు, చర్చ్‌లు, కోటలు తెలిసిన వాళ్లు చాలా అరుదు. అందుకే వీటిపైనే దృష్టిసారించాం. ఇప్పటిదాకా 9 పాఠశాలలు, మూడు దేవాలయాలు, చర్చ్‌లకు పూర్వవైభవం కల్పించా. వీటితోపాటు బంగళాలు, గెస్ట్‌హౌస్‌లు, ఆశ్రమాలు కూడాను.

ఇందంతా అంత సులభంగా జరగలేదు. కొన్నిసార్లు ప్రభుత్వ అధికారులే అడ్డుపడి పని చేయనిచ్చేవారు కాదు. తర్వాత నా సేవలను గుర్తించి పురావస్తుశాఖతో కలిసి పనిచేసే అవకాశం కల్పించారు. వారసత్వ సంపదను కాపాడటంలో యునెస్కోకు చాలానే నివేదికలు సమర్పించాం. హోయసల దేవాలయ పునఃనిర్మాణంలో ఆర్కియోలాజికల్ సర్వే ఆఫ్ ఇండియాతో కలిసి పనిచేయడం మరచిపోలేను. వారసత్వం ఒక ఆస్తి, అభివృద్ధికి ఆటంకం కానదన్న సందేశాన్ని ప్రజలు, ప్రభుత్వానికి చేరవేయడమే నా లక్ష్యం.

# సామాన్యులకు సిపిఆర్‌పై అవగాహన

**డాక్టర్ని దేవుడితో సమానంగా భావిస్తాం. కానీ ఈ దేవుడు కూడా ఆసుపత్రికి వెళ్తేనే కదా దర్శనమిచ్చేది! మృత్యువుతో పోరాడుతున్న ఓ బిడ్డని రోడ్డుమీదే పడుకోబెట్టి సిపిఆర్ చేసి, ప్రాణదానం చేశారు డాక్టర్ నన్నపనేని రవళి. ఈ గొప్పతనం నాదికాదు, సిపిఆర్‌దే. సామాన్యులకూ దీనిపై అవగాహన రావాలంటారీ గుంటూరు డాక్టరమ్మ.**


రవళి

ఆరేళ్ల పసివాడు. అనుకోకుండా విద్యుత్ వైర్లని తాకి ప్రమాదానికి గురయ్యాడు. వాళ్ల అమ్మానాన్నలు ఆసుపత్రికి తీసుకెళ్తుండగా పరిస్థితి తెలుసుకుని అత్యవసరంగా పిపిఆర్ ఇచ్చా. ఆ బాబు ఇప్పుడు కోలుకున్నారు. సిపిఆర్ అంటే కార్డియో పల్మనరీ రిససిటేషన్. ఏదైనా కారణంతో హార్ట్‌ఎటాక్‌కి గురైనప్పుడు ఆసుపత్రికి తీసుకెళ్లి, తగిన చికిత్స అందించేలోపు చేసే అత్యవసర వైద్య సేవ ఇది. రోగిపాలిట సంజీవని. దీన్ని ఎంత వేగంగా చేస్తే, రోగి అంత త్వరగా కోలుకొంటాడు. సాధారనంగా 70 శాతం హార్ట్‌ఎటాక్‌లు ఇంట్లో ఉన్నప్పుడే సంభవిస్తాయి. అలాంటి సమయంలో ఆత్మీయులని ఆసుపత్రికి తీసుకెళ్లేలోపు అందించాల్సిన ఈ వైద్య సేవపై మనందరికీ అవగాహన ఉండాలి కదా? ఒక వేళ కరెంట్ సాక్ కొట్టి హార్ట్ ఎటాక్ వచ్చిందనుకోండి. ముందు విద్యుదాఘాతానికి కారణమైన ఆ వస్తువు నుంచి వేరుచేయాలి. అలా చేసేటప్పుడు విద్యుత్ ప్రవహించని చెక్కలాంటి వస్తువులని మాత్రమే వాడాలి. పల్స్ చెక్ చేయాలి. ఆ తర్వాత ఛాతీపై ఒత్తిడి తీసుకురావడాన్ని కంప్రెషన్స్ అంటాం. ఒత్తిడి తీసుకొస్తూ, మధ్యమధ్యలో శ్వాస అందించాలి. ఇవన్నీ మాకెలా తెలుస్తాయి? అనుకోవచ్చు. ఈ మధ్యకాలంలో సామాన్యులకు కూడా ఈ సిపిఆర్‌పై అవగాహన తెస్తూ అనేక సంస్థలు శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నాయి. వాటికి హాజరైతే మన ఆత్మీయులని బతికించుకొనే ఛాన్సెస్ ఎక్కువ ఉన్నాయి. వాస్తవానికి నేను గైనకాలజిస్టని. గర్భిణులకూ బిపి వంటి కారణాలతో హార్ట్‌ఎటాక్ వచ్చే అవకాశం ఉంది. ముప్పై నుంచి నలభైమందికి ఈ సిపిఆర్ సేవల్ని అందించా. అలా వారికి సిపిఆర్ చేసినప్పుడల్లా, ఈ విషయంలో సామాన్యులకూ అవగాహన రావానలి చాలాసార్లు అనుకున్నా. ఈ బాబుకి సిపిఆర్ ఇస్తున్న సమయంలో మా అమ్మ అనుకోకుండా ఒక వీడియో తీసి. తరవాత దానిని డిలీట్ చేశారు. ఈ విషయం నాతో చెబితే నాలో ఆలోచన వచ్చింది. ఈ వీడియోని పోస్ట్ చేశా. క్షణాల్లో వైరల్ అయ్యింది. నిజానికి నేను మహిళలకు అవసరం అయిన సమాచారం. నెలసరులు, వాక్సినేషన్లు, థైరాయిడ్ వంటి వాటిపై అవగాహన కల్పిస్తూ ఇన్‌స్టాలో పోస్ట్ చేస్తుంటా. వాటికీ మంచి స్పందనే వస్తోంది. భవిష్యత్తులో సిపిఆర్‌పైనా శిక్షణ ఇవ్వాలని అనుకుంటున్నా.









# అతిగా తింటున్నరా..

**తిండి మనిషిని బతికిస్తుంది. కానీ ఏది పడితే అది తింటే అదే చిన్న చిన్న మన ప్రాణాల్ని తీసేస్తుందని హెచ్చరిస్తున్నారు నిపుణులు. మరి ఆ ఆహారం ఏంటి? అధ్యయనాలు ఏం చెబుతున్నాయో తెలుసుకుందామా..**



ఆరోగ్యంగా ఉండటానికి రోజూ సమతులాహారం తీసుకోవాలి. అప్పుడే ఎలాంటి అనారోగ్యాలు దరిచేరవు. కానీ ఈ మధ్యకాలంలో అందరూ రుచుల పేరుతో అల్ట్రా ప్రాసెస్డ్ ఫుడ్స్‌నే ఎక్కువ ఇష్టపడుతున్నారు. వీటిని తినడం వల్ల అనేక దీర్ఘకాలిక అనారోగ్యాలు వస్తున్నాయని ఇటీవల బ్రిటిష్ మెడికల్ జర్నల్ 30 ఏళ్లపాటు జరిపిన పరిశోధనల్లో వెల్లడైంది. అయితే వీటిని ఎక్కువ రోజులు నిలువ చేయడానికీ, రుచిని పెంచడానికీ ఉపయోగించే మసాలాలు, కృత్రియ రంగులు, ఫ్రక్టోజ్ సిరప్‌లు, టెస్టింగ్‌సాల్ట్, హైడ్రోజినేటెడ్ ఫ్యాట్స్‌ను ఎక్కువగా వాడుతున్నారు. దీంతో దీర్ఘకాలిక అనారోగ్యాల బారిన పడుతున్న వాళ్ల సంఖ్య పెరుగుతోంది. అంతేకాదు, ఈ ఆహార పదార్థాల్లో మన శరీరానికి అవసరమయ్యే విటమిన్లు, పీచుపదార్థాలు లేకపోవడంతో రోగనిరోధక శక్తి తగ్గుతుంది. ఓ అద్యయనం ప్రకారం వారానికి రెండు లేదా అంతకంటే ఎక్కువసార్లు ఇన్‌స్టంట్ నూడుల్స్ తిన్నవారిలో టైప్-2 డయాబెటిస్, రక్తపోటు, ఊబకాయం మరింత పెరిగే అవకాశం ఉంది. గుండె పోటు వచ్చే అవకాశం 28 శాతం ఎక్కువగా ఉన్నట్లు గుర్తించారు. అందుకే చాక్లెట్లు, ఐస్‌క్రీమ్, బేకరీ ఐటమ్స్ వంటి వాటికి వీలైనంత దూరంగా ఉండాలి. వీటితో పాటు ఫ్రోజెన్ చికెన్, మటన్, సీఫుడ్‌కి దూరంగా ఉండాలి.పూర్తిగా మానేస్తే మంచిది.


# ముువ్వలు మురిపిస్తున్నాయి..






**అందాన్ని రెట్టింపు చేసే ఆభరణాలంటే ఇష్టపడని**

అందాన్ని రెట్టింపు చేసే ఆభరణాలంటే ఇష్టపడని ఆడవాళ్లుంటారా? అందులోనూ ఈ తరం అమ్మాయిలు ఫ్యాషన్ ప్రియులు. రాళ్లూ, రత్నాలు, బంగారు చెక్కుళ్లతో తీర్చిదిద్దిన హారాలూ, నెక్లెస్‌లూ.. ఇలా బీరువాలో ఎన్నున్నా కొత్తదనం కోసం వెతుకుతూనే ఉంటారు. అదీ.. నగలపై ప్రేమంటే ! ఈ విషయం తెలిసే డిజైనర్లు కూడా మహిళల్ని మెప్పించే డిజైన్ల కోసం ఎప్పటికప్పుడు కొత్త ప్రయోగాలెన్నో చేస్తుంటారు. పాతవాటికే మెరుగులద్ది నవ్యతను తెచ్చిపెడుతుంటారు. అలాంటివే ఈ పసిడి పూసల నగలు. ఒకప్పుడు అమ్మ, అమ్మమ్మల్ని మెప్పించిన ఇవి ఇప్పుడు ఈతరం అమ్మాయిల్ని మురిపించడానికి వచ్చేశాయి. అయితే, కాస్త పరిమాణం తగ్గి మువ్వల్లా మారి.. జ్యూయెలరీలో చేరి సంపదడి చేస్తున్నాయి. కాసుల పేరుతో జతకడుతున్నాయి. హారాల్లో ఒదిగిపోతున్నాయి. ఈ పసిడి పూసలు.. కుందన్లు, రాళ్లూ వంటివాటితో చేసిన పెండెంట్లకు తోడై.. మెడలో వేసుకుంటే మెరిసిపోతున్నాయి. ధగధగలాడుతూ ధరించినవారికి లక్ష్మీకళను, నిండుదనాన్ని తెచ్చిపెడుతున్నాయి. మీరూ వీటినోసారి చూసేనత మనసు పారేసుకోకుండా ఉండలేరు మరి.









## చెలి చిట్కా

★ వెన్న కాచేటప్పుడు తాజా బంగళా దుంపముక్క కొంచెం కర్వేపాకు వేస్తే నెయ్యి సువాసనాభరితంగా ఉంటుంది.

★ పచ్చికొబ్బరి చిప్పలు లోపలకొద్దిగా నిమ్మరసం పూస్తూ వారం రోజుల లరకు నిల్వవుంటాయి.

# చికిత్స తప్పని సరి


ఎన్.బి.సుధాకర్‌రెడ్డి
సైకాలజిస్టు

**ప్రశ్న**: నా వయస్సు 35 సంవత్సరాలు. ఒక బాబు, ఒక పాప ఉన్నారు. నేను ఎంబిఎ చదివి ఒక కంపెనీలో మేనేజర్‌గా పనిచేస్తున్నాను. మావారు మరొక కంపెనీలో సాఫ్‌వేర్ ఇంజనీరుగా ఉన్నారు. మాకు ఎలాంటి సమస్యలు లేవు. అయినా నా మనసు ఎప్పుడూ కల్లోలంగా ఉంటుంది. నిరాశ, నిస్పృహలు వెంటాడుతుంటాయి. రుతుక్రమంలో తేడాలు వస్తుంటాయి. ప్రీమెన్‌స్ట్రువల్ సిండ్రోమ్ (పిఎంఎస్) సమస్య ఉంది. పీరియడ్స్ సమయంలో విపరీతమైన కడుపు నొప్పి వస్తుంది. తరచుగా నడుమునొప్పి, మూత్రవిసర్జన అధిక రక్తస్రావల, మలబద్ధకం సమస్యలు ఉన్నాయి. గత కొంత కాలంగా శృంగారపరమైన కోర్కెలు తగ్గిపోయాయి. మానసిక ఆందోళన ఎక్కువగా ఉంటుంది. అప్పుడప్పుడు గుండెదడ, చేతులు, కాళ్ళు చెమటపట్టడం జరుగుతుంది. నిద్ర సమస్యలు కూడ ఉన్నాయి. పడుకున్న చాలా సేపటికి వరకు నిద్ర పట్టదు. నిద్ర పట్టానా కలత నిద్ర ఎక్కువగా ఉంటుంది. ఇటీవల కొద్ది బరువు పెరిగాను. అన్నింటి కారణంగా నేను భర్త, పిల్లలతో వద్దకు వెలితే అన్ని పరీక్షించి హార్మోన్ల పరీక్ష చేయించమన్నారు. అలాగే ఒకసారి సైకాలజిస్టును సంప్రదించమన్నారు ఇంతకూ నా సమస్య ఏమై ఉంటుంది, నివారణ తెలపండి.



- ఒక సోదరి, తిరుపతి

**జవాబు:** అమ్మా మీ శారీరక మానసిక పరిస్థితులను బట్టి మీలో హార్మోన్ల లోపం ఉన్నట్టు భావించాలి. డాక్టరు సలహా మేరకు ముందు హార్మోన్ల పరీక్షలు చేయించండి. మీ లక్షణాలను బట్టి మీలో ఈస్ట్రోజన్ ఉత్పత్తి తక్కువగా ఉండవచ్చు. సహజంగా మానసిక సమస్యలకు హార్మోన్ల అసమతుల్యత ప్రధాన కారణంగా ఉంటుంది. మనసు శరీరం మీద హార్మోన్ల ప్రభావం కీలకంగా ఉంటుంది. హార్మోన్లు రసాయనిక చర్యలకు దోహదపడుతాయి. శరీర ఉష్ణోగ్రత, గుండెవేగం, జీవక్రియ, ఆకలి, నిద్ర, లైంగిక సామర్థ్యం, పునరుత్పత్తి లాంటి పలు అంశాలను హార్మోన్లు నియంత్రిస్తుంటాయి. అయితే దీర్ఘకాలిక మానసిక ఒత్తిడి, జీవనశైలిలో లోపాలు ఆహార లేమి, నిద్రలేమి, ఇతర సమస్యల వల్ల హార్మోన్ల ఉత్పత్తిలో హెచ్చుతగ్గులు ఏర్పడుతాయి. దీనివల్ల శారీరక, మానసిక సమస్యలు తలెత్తుతాయి. కాబట్టి డాక్టరు సలహా మేరకు ఎండోక్రినాలజిస్టును కలసి హార్మోన్ల పరీక్షలు చేయించుకుని చికిత్స తీసుకోండి. అలాగే కౌన్సెలింగ్ చేయించుకుని చికిత్స తీసుకోండి. అలాగే కౌన్సెలింగ్ చేయించుకుంటే మంచిది. అయితే హార్మోన్ల సమస్యకు చికిత్స తప్పనిసరని గుర్తించండి.

వ్యధ

# ఈ వంట ఆడపిల్లలకు మాత్రమే !

ఏ ఊర్లో అయినా ఆడవాళ్లు మానరతమే తినే ప్రత్యేకమైన వంట ఉంటుందా? తమిళనాడులోని తిరునల్వేలిలో అటువంటి వంటకం ఉంది. పేరు ఉళుందాన్ కలి. అమ్మాయి రజస్వల అయ్యే వయసు నుంచి ఈ వంటకాన్ని తల్లులు ప్రత్యేకంగా వండుతారు. పుట్టింటి నుంచిఇచ్చే సారెలో ఈ వంటకం ఉండాల్సిదే. ఎందుకు ఈ వంటకం అంత ప్రత్యేకం అంటే..




ఈ వంటకాన్ని మినుములు, తాటిబెల్లం, నెయ్యితో తయారుచేస్తారు. ఇనుము పుష్కలంగా ఉండే ఈ వంటకం ఆడవాళ్లకు ఎన్నో ఆరోగ్యకరమైన ప్రయోజనాలు అందిస్తుందని అక్కడి వారి నమ్మకం. శరీరంలోని ఉష్ణాన్ని తగ్గించే గుణాలు ఈ తీపి వంటలో మెండుగా ఉంటాయని ఈ సమయంలో వండుతారు. ఈ వంటకం ఎముకలను బలోపేతం చేసిర హార్మోన్ల అసమతుల్యతను రాకుండా చేస్తుంది. అందుకే అకనకడి ఆడవాళ్లు నెలసరి సమయంలో నొప్పి నివారణిగా కూడా ఈ బియ్యాన్ని దోరగా వేయించి చల్లార్చి మెత్తగా పొడిగా చేయాలి. పావుకప్పు తాటి బెల్లాన్ని నీటిలో కరిగించి అయిదు నిమిషాలు ఉడికించి, ముందుగా చేసి ఉంచిన మినప్పప్పు పొడిని నెమ్మదిగా వేస్తూ గరిటతో తిప్పి ముద్దుగా చేస్తారు. ఇందులో పావుకప్పు నీటిని కలిపి మరోసారి పొయ్యిపై ఉంచి చిన్నమంటపై ఉడికిస్తూ చెంచా నువ్వుల నూనె, నెయ్యి వేస్తారు. బాగా ఉడికేవరకు గరిటతో కదుపుతూనే ఉంటారు. తల్లీ, బిడ్డలకు మంచిదని గర్భిణులకు, బాలింతలకు ప్రత్యేకంగా వండుతారు.

# ధ్యానంలో దర్శనం

**భక్తుడు జాగ్రదావస్థలో ఉన్నా, నిద్రావస్తలో ఉన్నా సాయినాథునకు పట్టదు. తన బోధనా కార్యక్రమాన్ని నిర్వహిస్తూనే ఉంటాడు.**

ఒకసారి కాకా సాహెబ్ దీక్షిత్ ప్రాతః కాలంలో తన నియమానుసారం స్నానం అయ్యాక ధ్యానమగ్నుడై ఉండగా విఠలుని దర్శనమైంది. తరువాత సాయిని కలువగా 'విఠలుపాటిల్ వచ్చినాడా? నీవు వానిని చూచితినా? వాడు మిక్కిలి పారుబోతు, వానిని దృఢముగా పట్టుకొనుము. ఏ మాత్రము అజాగ్రత్తగా ఉన్నా తప్పించుకొని పారిపోవును అన్నారు. వెంటనే కాకాకు అర్థం కాలేదు. మధ్యాహ్నం ఫొటోలను అమ్మేవాడు 25, 30 విఠ్ ఫొటోలు అమ్మకానికి తెచ్చాడు అందులో ఒకటి తన ధ్యానములో చూచిన విఠలునిగా ఉన్నది. సాయి మాటలు జ్ఞాపకం వచ్చాయి. వెంటనే విఠలుని పటం ఒకటి కొని తన పూజా మందిరంలో పెట్టుకున్నాడు. ఇది సాయి ధ్యాన స్థితిని ఎలా సద్వినియోగ పరుస్తాడో ఈ సంఘటన తెలుపుతుంది. ఇక సాయి మహా సమాధి అనంతరం కూడా భక్తుని ధ్యానంలో అనేక సందేశాలు, సూచనలు ఇవ్వటం జరుగుతున్న చరిత్ర. ఈ సందేశాలు, సూచనలు ధ్యానమగ్నుడైన ఆ భక్తునికే అని అనుకోరాదు. పాండ్యా సాయి మహా సమాధి అనంతరం కూడా భక్తుని ధ్యానంలో అనేక సందేశాలు, సూచనలు ఇవ్వటం జరుగుతున్న చరిత్ర. ఈ సందేశాలు, సూచనలు ధ్యానమగ్నుడైన ఆ భక్తునికే అని అనుకోరాదు. పాండ్యా సాయి మహా సమాధి తరువాత భక్తుడైనాడు. భక్తుడు ఎప్పుడు అయ్యాడన్నది ప్రాధాన్యం కాదు సాయికి. భక్తునిలో నీతి నిజాయితీలు ఉన్నవానలేదా అనే చూస్తాడు. పాండ్యా ఒకసారి షిరిడీ వచ్చాడు. మధ్యాహ్న ఆరతి జరుగుతోంది అది 21 మే, 1952. ఆ ఆరతి సమయంలో పాండ్యా కనులు మూసుకున్నాడు. తీవ్రమైన ధ్యానంలోకి వెళ్ళాడు. ఆ ధ్యానంలో సాయి తన కుడి చేతిని కొంచెం పైకి ఎత్తాడు. అప్పుడు పాండ్యాకు ఒక కాంతి వలయం కనిపించింది. ఆ కాంతి వలయంలో శ్రీరామ, హనుమాన్, కృష్ణ, దత్త మూర్తులు దర్శన మిచ్చారు. తనివితీరా పాండ్యా దర్శించుకున్నాడు. ఇక కనులు తెరచాడు. దృశ్యం మాయమైంది. పాండ్యాకు ఏమీ అర్థం కాలేదు. డొంగ్రే అనే భక్తునికి తనకు కలిగిన అనుభవాన్ని చెప్పాడు. డొంగ్రే సాయి బాబాయే శ్రీరామునిగా, హనుమాన్‌గా, కృష్ణునిగా, దత్తమూర్తిగా దర్శనమిచ్చారని తెలిపాడు. పాండ్యా సంతోషించాడు సాయి కరుణకు. మనకు కూడా సాయి శ్రీరామునిగా, హనుమాన్‌గా, కృష్ణునిగా, దత్తునిగా ధ్యానంలో కాకున్న ఎప్పుడైనా దర్శన మిచ్చుగాక!



ఆధ్యాత్మికం

- యం.పి.సాయినాథ్

# భారత్‌తో బలమైన బంధం

## మోడీకి దేశాధినేతల శుభాకాంక్షలు!



**న్యూఢిల్లీ, జూన్ 5:** సార్వత్రిక ఎన్నికల్లో విజయం సాధించిన ఎన్డీయే కూటమి, ప్రధాని మోడీకి ప్రపంచ వ్యాప్తంగా పలువురు దేశాధినేతలు శుభాకాంక్షలు తెలిజేశారు. భారత ప్రజల శ్రేయస్సుకు ఆయన కృషి చేస్తారని విశ్వాసం వ్యక్తం చేశారు. మోడీ నేతృత్వంలోని భారత్‌తో సత్సంబంధాలు కొనసాగిస్తామని హామీ ఇచ్చారు. సార్వత్రి ఎన్నికల్లో బిజెపి 240 స్థానాల్లో గెలిచింది. దేశంలోకెల్లా ఏకైక అతిపెద్ద పార్టీగా అవతరించింది కాంగ్రెస్ 99 చోట్ల విజయం సాధించింది. ఆ పార్టీ నేతృత్వంలోని ఎన్డీయే కూటమి ప్రభుత్వం ఏర్పాటుకు కావాల్సిన 272 సీట్లను సాధించింది. ఈ నేపథ్యంలో టిడిపి, జెడియు సహా ఇతర మిత్రపక్షాలతో కలిసి కేంద్రంలో బిజెపి మళ్లీ అధికార పగ్గాలు చేపట్టేందుకు సిద్ధమైంది. ఈ సందర్భంగా పలువురు నేతలు అభినందనలు తెలియజేశారు.

మాల్దీవుల అధ్యక్షుడు మహమ్మద్ ముయిజ్జు '2024 భారత సార్వత్రిక ఎన్నికల్లో వరుసగా మూడోసారి విజయం సాధించిన ప్రధానమంత్రి మోడీ, బిజెపి, ఎన్డీయే కూటమికి అభినందనలు. భారత్, మాల్దీవుల ప్రజల శ్రేయస్సు, ప్రయోజనాల కోసం కలిసి పనిచేసేందుకు మేం సిద్ధంగా ఉన్నాం' అని అన్నారు.

ఇటలీ అధ్యక్షురాలు జార్జియా మెలోనీ, 'ఎన్నికల విజయంపై మోడీకి అభినందనలు. ప్రజాశ్రేయస్సు కోసం పాటుపడుతున్న మీకు శుభాకాంక్షలు. ఇటలీ, భారత్ బంధాన్ని బలోపేతం చేయడానికి కృషి చేస్తాం. ఇరు దేశాలు, ప్రజల శ్రేయస్సు కోసం సహకారంతో ముందుకెళ్తాం' అని అన్నారు.

శ్రీలంక అధ్యక్షుడు రణిల్ విక్రమ్‌సింఘే బిజెపి నేతృత్వంలోని ఎన్డీయే కూటమికి నా హృదయపూర్వక శుభాకాంక్షలు. ప్రధానమంత్రి మోడీ నాయకత్వంలో సాధించిన పురోగతి, శ్రేయస్సుపై ప్రజలు విశ్వాసముంచారు. పొరుగు దేశంగా భారత్‌తో బంధాన్ని మరింత బలోపేతం చేసుకునేందుకు శ్రీలంక ఎదురు చూస్తోంది' అన్నారు.

మారిషస్ ప్రధాని ప్రవింద్ కుమార్ 'మూడోసారి చరిత్రాత్మక విజయం సాధించినందుకు ప్రధాని మోడీ అభినందనలు. మీ నాయకత్వంలో అతి పెద్ద ప్రజాస్వామ్యం అద్భుతమైన పురోగతిని సాధిస్తూనే ఉంటుంది. మారిషస్-భారత ప్రత్యేక సంబంధాలు చిరకాలం కొనసాగాలి' అన్నారు.

నేపాల్ ప్రధాని ప్రచండ లోక్‌సభ ఎన్నికల్లో బిజెపి, ఎన్డీయే వరుసగా మూడోసారి విజయం సాధించినందుకు ప్రధాని నరేంద్రమోడీకి అభినందనలు. భారత ప్రజల ఉత్సాహభరితమైన భాగస్వామ్యంతో ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య కసరత్తు విజయవంతంగా పూర్తయినందుకు సంతోషిస్తున్నాం' అన్నారు.

భూటాన్ ప్రధాని షెరింగ్‌తోబ్గే చరిత్రాత్మకంగా వరుసగా మూడోసారి విజయం సాధించిన నా మిత్రుడు ప్రధాని నరేంద్రమోడీ, ఎన్డీయేకి శుభాకాంక్షలు. ఉన్నత శిఖారాలకు ఎదుగుతున్న భారత్‌తో కలసి పనిచేసేందుకు ఆసిక్తగా ఎదురు చూస్తున్నాం' అని అన్నారు.

**మోడీ హ్యాట్రిక్‌పై విదేశీ మీడియా ప్రశంసలు**

భారత్‌లో సార్వత్రిక ఎన్నికలపై ఈసారి అంతర్జాతీయ మీడియా ప్రధానంగా దృష్టి సారించిన విషయం తెలిసిందే. వేగంగా ఆర్థిక వృద్ధి, అనేక అంశాలపై అంతర్జాతీయ వేదికలపై తన గళాన్ని బలంగా వినిపించడం, సంక్షోభాల వేళ వేగంగా స్పందించడం వంటి చర్యలతో భారత్ చురుకుగా వ్యవహరిస్తోంది. ఈ క్రమంలోనే ఇక్కడి ఎన్నికల సరళిని ఆసక్తిగా పరిశీలించిన అంతర్జాతీయ మీడియా ఫలితాలపై స్పందించింది. లోక్‌సభ ఎన్నికల్లో బిజెపి స్పష్టమైన సాధించనప్పటికీ, ప్రధాని మోడీ మూడోసారి అధికారాన్ని కొనసాగించేందుకు సిద్ధంగా ఉన్నారంటూ అమెరికా మీడియా సంస్థ ది వాల్‌స్ట్రీట్ జర్నల్ కథనం పేర్కొంది. మోడీ ప్రభంజనానికి బ్రేకులు పడ్డాయని న్యూయార్క్ టైమ్స్ అభిప్రాయపడింది. సార్వత్రిక ఎన్నికల ఫలితాలు మోడీని, ఆయన పార్టీని షాక్‌కు గురిచేశాయని సిఎన్ఎన్ పేర్కొంది. ఈ ఎన్నికల్లో తిరుగులేని మెజారిటీని సాధించలేకపోయారని తన కథనంలో విశ్లేషించింది. వాషింగ్టన్ పోస్టుకూడా ఈ తరహాలోనే స్పందించింది. లోక్‌సభ ఎన్నికల్లో మోడీ మెజారిటీ కోల్పోయారని బ్రిటన్ మీడియా సంస్థ 'ది గార్డియన్' అభిప్రాయపడింది. అధికారాన్ని నిలబెట్టుకోవాలంటే భాగస్వామ్య పక్షాలతో సంప్రదింపులు చేపట్టాల్సి ఉంటుందని తెలిపింది. తాజా ఎన్నికలు ప్రధానమంత్రి నరేంద్రమోడీకి ఆశ్చర్యకరమైన ఫలితాలను మిగిల్చియని జర్మన్ పత్రి 'డిడబ్ల్యూ' పేర్కొంది. ఈ ఎన్నికల్లో బిజెపి స్పష్టమైన మెజారిటీ సాధించలేకపోయిందని పేర్కొంది.

మోడీకి మిత్రపక్షాల అవసరం వచ్చిందంటూ రాయిటర్స్ వార్తా సంస్థ పేర్కొంది. లోక్‌సభ ఎన్నికల్లో అతిపెద్ద పార్టీగా అవతరించినప్పటికీ సంకీర్ణ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయాలంటే ప్రాంతీయ పార్టీలతో కలిసి నడవాల్సి ఉంటుందని పాకిస్థాన్ పత్రిక 'డాన్' పేర్కొంది. లోక్‌సభ ఎన్నికల్లో మెజారిటీ మార్కున్‌ను దాటలేకపోయినప్పటికీ మూడోసారి అధికారంలో కొనసాగడానికి మోడీ సిద్ధమయ్యారని జియో టివి అభిప్రాయపడింది.



బుధవారం గవర్నర్ రఘుబర్‌దాస్‌కు రాజీనామా పత్రం సమర్పిస్తున్న నవీన్ పట్నాయక్

# సిఎం పదవికి నవీన్ పట్నాయక్ రాజీనామా

## ప్రభుత్వం ఏర్పాటుకు బిజెపి కసరత్తు

### తెరపైకి కేంద్రమంత్రి, బిజెపి సీనియర్ల పేర్లు

**భువనేశ్వర్, జూన్ 5:** కళింగ రాజ్యాన్ని 25 ఏళ్లపాటు ఏకచ్ఛత్రాధిపత్యంతోఏలిన రాష్ట్రంలో ఇపుడు రారాజుకు ఓటమి తప్పలేదు. బిజు జనతాదళ్ అధ్యక్షుడుగా నవీన్ పట్నాయక్ ఒడిశాలో 25 ఏళ్లపాటు ప్రభుత్వం నడిపించారు. తొలిసారి ఓటమిఎదురయిన ఆయన ముఖ్యమంత్రి పదవికి బుధవారం రాజీనామా చేసారు. గవర్నర్ రఘుబర్‌దాస్‌కు రాజీనామా లేఖనుఅందించారు. వెంటనే రాజీనామా ఆమోదిస్తున్నట్లు గవర్నర్ తెలిపారు. కొత్తప్రభుత్వం ఏర్పాటయ్యేంతవరకూ సిఎంగా కొనసాగమని గవర్నర్ కోరారు. ఒడిశా అసెంబ్లీతోపాటు లోక్‌సభ ఎన్నికల్లో బిజెపి మెజార్టీ స్థానాలు గెలుచుకుంది. మొత్తం 147 స్థానాలకుగాను బిజెపి 78 స్థానాల్లోగెలిచి మెజార్టీ మార్కును సాధించింది. బిజెడి 51, కాంగ్రెస్ 14, ఇతరులు నాలుగుచోట్ల విజయం సాధించారు. దీనితో రాష్ట్రంలో ప్రభుత్వం ఏర్పాటుచేసేందుకు బిజెపి సిద్ధమయింది. అటుమొత్తం 21 లోక్‌సభ స్థానాల్లో బిజెపి 20 స్థానాల్లో విజయదుందుభి మోగించింది. బిజుజనతాదళ్ ఒక్కస్థానం కూడా గెలవలేకపోయింది. కాంగ్రెస్‌మాత్రం ఒకస్థానం దక్కించుకుంది. పాతికేళ్ల తర్వాత ఒడిశా తెరపైకి కొత్త వ్యక్తిరానుండటంపై రాష్ట్ర రాజకీయాల్లో ఆసక్తి నెలకొంది. బిజెపి తరపున కేంద్ర మంత్రి ధర్మేంద్రప్రధాన్, జోయల్ ఓరం, బిజెపి అధికార ప్రతినిధి సంబిత్‌పాత్రా, బిజెపి జాతీయ ఉపాధ్యక్షుడు బైజయంత్ పాండా ముఖ్యమంత్రి అభ్యర్థుల రేసులో ముందున్నారు.

అయితే వీరంతా కూడా లోక్‌సభ స్థానాల్లో విజయం సాధించడంతో ఒడిశా సీఎంగా కాషాయం పార్టీ కొత్తవారిని పరిచయం చేసే అవకాశం ఉండవచ్చన్న భావన వ్యక్తం అవుతోంది. ఇపుడు నవీన్ పట్నాయక్‌కు ప్రత్యామ్నాయంగా ఎవరినితీసుకువస్తుందనే అంశంపై ఉత్కంఠ కొనసాగుతోంది.



# ఇండియా కూటమి సమావేశానికి ఉద్ధవ్ థాకరే దూరం

**ముంబై, జూన్ 5:** కేంద్రంలో ప్రభుత్వం ఏర్పాటు చేసే అవకాశాలపై చర్చించేందుకు ఇండియా కూటమి బుధవారం ఢిల్లీలో ఏర్పాటు చేసిన కూటమి నేతల సమావేశానికి మహారాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి, శివసేనచీఫ్ ఉద్ధవ్ థాకరే హాజరు కావడంలేదు. తొలుత ఇండియాకూటమి సమావే శానికి హాజరుకావాలని థాకరే అనుకున్నప్పటికీ చివరినిమిషంలో నిర్ణయం మార్చుకున్నట్లు తెలుస్తోంది. అయితే ఆయన తర ఫున సీనియర్ నేత సంజయ్‌రౌత్ సారథ్యంలోని ముగ్గురు సభ్యుల ప్రతినిధుల బృందం హాజరవుతుందని పార్టీ వర్గాల సమాచారం. ఇండియా కూటమి సమావేశానికి ఉద్ధవ్ దూరంగా ఉండటానికి కారణం ఏమిటనేది ఇంతవరకూ తెలియనప్పటికీ, భవిష్యత్తులో కూటమి ఏర్పాటు చేసే సమా వేశాలకు ఉద్ధవ్ తప్పనిసరిగా హాజరవుతారంటూ ఈపార్టీ వర్గాలుతెలిపాయి. అత్యవసరమైతే మాత్రం ఉద్ధవ్ వెంటనే ఢిల్లీకి వెళతారని కూడా ఆ వర్గాలు వివరణ ఇచ్చాయి.

# ఒకే విమానంలో నితీష్, తేజస్వి



**న్యూఢిల్లీ, జూన్5:** కేంద్రంలో కొత్త ప్రభుత్వం ఏర్పాటుపై హస్తినలో చర్చలు ఊపందుకుంటున్న తరుణంలో బీహార్ ముఖ్యమంత్రి, జనతాదళ్ యునైటెడ్ నేత నితీష్‌కుమార్, రాష్ట్రీయ జనతాదళ్ నేత తేజస్వియాదవ్ కలిసి ఒకే విమానంలో ప్రయాణించారు. ఉదయం 10.30 గంటలకు ఇద్దరూ విస్తారా విమానంలో ఢిల్లీకి బయలుదేరడం అందరిని ఆశ్చర్యంలో ముంచెత్తింది. నితీశ్‌కుమార్ సారథ్యంలోని జెడియూ ఎన్డీయేలో భాగస్వామిగా ఉండగా, ఇండియా కూటమిలో ఆర్జేడీ భాగస్వామిగా ఉంది. ఢిల్లీలో బుధవారం జరిగే ఎన్డీయే సమావేశంలో నితీష్, ఇండియా కూటమి సమావేశంలో తేజస్వి పాల్గొనే అవకాశంఉంది. ఇలాంటి కీలక తరుణంలో ఈ ఇద్దరు నేతలు కలిసి ఒకే విమానంలో ప్రయాణించడంతో మళ్లీ ఊహాగానాలు మొదలయ్యాయి. కొద్దినెలల క్రితం వరకు బీహార్‌లో జెడియు, ఆర్జేడీ కూటమి ప్రభుత్వం నడిచింది. నితీష్‌కు డిప్యూటీగా తేజస్వి పనిచేశారు. ఆ తర్వాత నితీష్ యూటర్న్ తీసుకుని బిజెపితో చేతులు కలిపి తిరిగి సిఎంగా పాలన కొనసాగించారు. ఈసారి ఎన్డీయేను ఎట్టి పరిస్థితుల్లోనూ విడిచిపెట్టే ప్రసక్తే లేదని నితీష్ పలు వేదికలపై సైతం గట్టిగానే చెప్పారు.

తాజా లోక్‌సభ ఎన్నికల్లో బిజెపితో పొత్తుతో పోటీ చేసిన జెడియూ 12 సీట్లు కూడా కైవసం చేసుకుంది. అయితే ఎన్నికల ఫలితాలకు ముందు తేజస్వి చేసిన వ్యాఖ్యలు మళ్లీ నితీష్ పార్టీ మారే అవకాశాలున్నాయనే సంకేతాలనిచ్చారు. ఎన్నికల ఫలితాలు వెలువడిన తర్వాత నితీష్ చాలా పెద్ద నిర్ణయమే తీసుకోనున్నారంటూ తేజస్వి వ్యాఖ్యానించడంతో రాష్ట్రంలో తిరిగి రెండు పార్టీలు కలిసే అవకాశాలున్నాయనే సంకేతాలు వెళ్లాయి. ఈ క్రమంలో కేంద్రంలో కొత్త ప్రభుత్వం ఏర్పాటుపై ఎన్డీయే, ఇండియా కూటమి కీలక సమావేశాల కోసం ఇరువురూ ఢిల్లీకి బయలుదేరడం, ఒకే విమానంలో జర్నీ చేయడం మరోసారి ఆసక్తికరమైన చర్చకు తెర లేపింది. ఇండియా కూటమి సైతం కేంద్రంలో ప్రభుత్వం ఏర్పాటు చేసే అవకాశాలపై దృష్టి సారించిన నేపథ్యంలో ఏ నిమిషంలో ఏమి జరుగుతుందనే ఆసక్తి సైతం నెలకొంది. నితీష్, తేజస్వి ఒకే విమానంలో కలిసి జర్నీ చేయడంపై జెడియూ నేత త్యాగి వెంటనే స్పందించారు. ఇద్దరూ ఒకే విమానంలో ప్రయాణించడం యాదృచ్ఛికం.

జెడియూ వెనక్కి వెళ్లే ప్రసక్తి లేదు. మేము ఎన్డీయేతోఉన్నాం, ఎన్డీయేతోనే ఉంటాం. దీనిపై మేము ఆశాభావంతోనే ఉన్నాం అని చెప్పారు. నితీష్‌కుమార్‌తో కలిసి ఒకే విమానంలో ప్రయాణించడం, ఇండియా కూటమి కేంద్రంలో ప్రభుత్వం ఏర్పాటు చేసే అవకాశాలపై తేజస్విని మీడియా ప్రశ్నించినట్లు ఆయన ఆసక్తికరమైన సమాధానం ఇచ్చారు. నితీష్, నేనూ ఒకరినొకరు అభినందించుకున్నాం. ఆ తర్వాత ఏం జరుగుతుందనే దానిపై ఓపిక పట్టండి. జరిగేది చూస్తుండండి అని సమాధానమిచ్చారు.

## ఎస్కేఎం శాసనసభా పక్ష నేతగా

# ప్రేమ్‌సింగ్ తమాంగ్ ఎన్నిక ఏకగ్రీవం

### సిక్కిం 11వ ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారానికి ఏర్పాట్లు



**గ్యాంగ్‌టక్, జూన్ 5:** మెజార్టీ స్థానాలతో సిక్కిం క్రాంతికారి మోర్చా ప్రభుత్వం ఏర్పాటుకు సిద్ధం అవుతున్న సంగతి తెలిసిందే. గెలిచిన 31 మంది ఎమ్మెల్యేలతో నిర్వహించిన సమావేశంలో ప్రేమ్‌సింగ్ తమాంగ్‌ను తమ శాసనసపభా పక్ష నేతగా ఎమ్మెల్యేలంతా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సిఎం అధికారిక నివాసంలోజరిగిన ఈ సమావేశానికి 31 మంది కొత్తగా ఎన్నికయిన ఎమ్మెల్యేంతా హాజరయ్యారు. ఎస్కేఎం సెక్రటరీ జనరల్ అరుణ్ ఉప్రేతి శాసనసభా పక్ష నేతగా తమాంగ్ పేరును ప్రతిపాదించారు. సంఘా ఎమ్మెల్యే సోనమ్ లామా కూడా తమాంగ్ పేరును బలపరిచారు.

ఎస్ఎల్పీనేతగా తమాంగ్ ఎన్నికయిన అనంతరం ఎమ్మెల్యేంతా ఆయన్ను అభినందించారు. 32 స్థానాలున్న సిక్కిం అసెంబ్లీలో 31 స్థానాలు గెలుచుకుని ఎస్కేఎం అతిపెద్ద పార్టీగా అవతరించింది. ప్రతిపక్షంలోని ఎస్డీఎఫ్ కేవలం ఒకే ఒక్కస్థానం గెలుచుకుంది. ప్రేమ్‌సింగ్ తమాంగ్ నేతృత్వంలో తాము రాష్ట్ర అభివృద్ధికి పాటుపడతామని గెలిచిన ఎమ్మెల్యే లంతా సమావేశంలో వెల్లడించారు. సమావేశం వివరాలను తమాంగ్ తన సోషల్‌మీడియా ఖాతాలో పొందుపరిచారు. ఎన్నికైన ఎమ్మెల్యే లతో మొదటి సమావేశం నా నివాసం మింటోక్ గాంగ్‌లోజరిగిందని, ఎమ్మెల్యేలు తనపై ఎంతో నమ్మకంతో తనను నేతగా ఎన్నుకున్నారని చెపుతూ వారందరికీ ఆయన కృతజ్ఞతలు తెలిపారు. సిక్కిం 11వ ముఖ్యమంత్రిగా ప్రమాణం చేయనున్నట్లు తెలిపారు.

# జైలునుంచి ఎన్నికైన ఇద్దరు ఎంపీలు



**న్యూఢిల్లీ, జూన్ 5:** ఉగ్రవాదం అభియోగాలపై ప్రస్తుతం జైలుఏలో ఉన్న ఇద్దరు నాయకులు పార్లమెంటు ఎన్నికల్లో పోటీచేసి గెలిచారు. 18వ లోక్‌సభకు వీరిద్దరు ఎన్నిక కావడం ఇపుడు తీవ్రచర్చకు దారితీసింది. చట్టాలుసైతం వీరు సమావేశాల్లో పాల్గొనేందుకు అనుమతిస్తోంది. పార్లమెంటుసభ్యులుగా వీరు రాజ్యాంగ బద్ధంగా ప్రమాణ స్వీకారం కూడా చేయవచ్చని సూచిస్తోంది. మంగళవారం ప్రకటించిన లోక్‌సభ ఫలితాల్లో విప్లవధోరణులున్న సిక్కు ప్రభోదకుడు అమృత్‌పాల్‌సింగ్ పంజాబ్‌లోని ఖదూర్‌సాబ్ స్థానంనుంచి గెలిచారు. అలాగే ఉగ్రవాదులకోసం నిధులు సమీకరించి అందచేసారన్న ఆరోపణలపై షేక్ అబ్దుల్ రషీద్‌ను ఎన్ఐఎ అరెస్టుచేసి జైలుకు పంపించారు. రషీద్‌ను ఎక్కువగా ఇంజనీర్ రషీద్‌గా పిలుస్తారు. జమ్ముకాశ్మీర్‌లోని బారాముల్లా స్థానంనుంచి ఆయన ఎన్నికయ్యారు. 2019 ఆగస్టు తొమ్మిదవ తేదీనుంచి రషీద్ తీహార్‌జైలులో ఉన్నారు. ఉగ్రవాదులకు నిధుల సాయం ఆరోపణలపై ఆయన్ను అరెస్టుచేసారు. అలాగే సిక్కునేత అమృత్‌పాల్‌సింగ్‌ను కూడా జాతీయభద్రతా చట్టం కింద అరెస్టుచేసి అస్సాంలోని దిబ్రూఘర్ జైలులో ఉంచారు. ఇపుడు ఈజైలులో ఉన్న ఇద్దరు కొత్తగా ఎన్నికల్లో ఎంపిలుగా గెలిచారు. వారు ప్రమాణ స్వీకారానికి చట్టం అనుమతిస్తుందా అన్నప్రశ్నలు లేచాయి. లోక్‌సభ మాజీ సెక్రటరీ జనరల్ పిడిటి ఆచారి మాట్లాడుతూ రాజ్యాంగబద్ధంగా ఎన్నికైన ప్రజాప్రతినిధిగా ప్రమాణస్వీకారం ఆయనకున్న హక్కు అని అన్నారు. అయితే

### వీరి ప్రమాణస్వీకారం ఎలా?

ప్రస్తుతం జైలులో ఉన్నందున సంబంధిత అధికారులనుంచి ముందుగా వారు అనుమతులు తీసుకోవాల్సి ఉందని ఆయన అన్నారు. ప్రమాణ స్వీకార వేడుకకు భద్రతతో వచ్చి ప్రమాణ స్వీకారంచేయవచ్చన్నారు. ఆ తర్వాత మళ్లీ వారు జైలుకు వెళ్లాల్సి ఉంటుందని ఆయన వివరించారు. రాజ్యాంగంలోని 101వ అధికరణం(4) ప్రకారం చూస్తే స్పీకర్ అనుమతితో సభ్యులు హాజరు కాకపోవచ్చని కూడా స్పష్టంచేస్తోందన్నారు.

ప్రమాణస్వీకారంచేసిన తర్వాత వారు సభలకు హాజరుకాలేకపోతున్నట్లు కారణాలు చెపుతూ స్పీకర్‌కు లేఖరాయాల్సి ఉంటుంది. స్పీకర్ వారి విజ్ఞప్తులను హౌస్‌కమిటీకి పంపించి సిఫారసులు కోరతారు. కమిటీ నిర్ధారిస్తే సభలో ఓటింగ్‌పెట్టి మెజార్టీ ప్రకారం స్పీకర్ నిర్ణయాన్ని ప్రకటిస్తారు. అయితే ఇంజనీర్ రషీద్ కానీ అమృత్‌పాల్‌సింగ్‌కానీ కనీసం రెండేళ్ల శిక్షకు గురయితే వారి స్థానాలను కోల్పోతారు. 2013 సుప్రీం కోర్టు తీర్పు ఆధారంగా రెండేళ్ల జైలుశిక్ష పడితే వారు చట్టసభల్లో సభ్యులుగా అనర్హులవుతారు. అలాగే ప్రజాప్రాతినిధ్య చట్టంలో ఉన్న సెక్షన్ 8(4) ను కూడా రద్దుచేసారు. ఎంపి ఎమ్మెల్యేలకు మూడునెలలు గడువును సుప్రీంకోర్టు రద్దుచేసింది.

# బిజెపి ఎక్కువస్థానాలు సాధించకపోవడం నాదేబాధ్యత

### డిప్యూటి సిఎం బాధ్యతలనుంచి తప్పించండి: ఫడ్నవిస్ విజ్ఞప్తి

**ముంబయి, జూన్ 5:** మహారాష్ట్ర లోక్‌సభ ఎన్నికల్లో పార్టీమెజార్టీ స్థానాలు గెలుచుకోలేకపోవడానికి నైతికబాధ్యత వహిస్తూ డిప్యూటి సిఎం పదవికి రాజీనామా చేయాలని బిజెపి సీనియర్‌నేత దేవేంద్ర ఫడ్నవిస్ నిర్ణయించుకున్నారు. ఈమేరకు పార్టీ అధిష్టానాన్ని తనను డిప్యూటి సీఎంనుంచి తప్పించాలని కోరారు. మహారాష్ట్రలో పార్టీకి జరిగిన నష్టానికి తాను పూర్తి బాధ్యత వహిస్తున్నానని, హైకమాండ్ తనను మంత్రిత్వబాధ్యతలనుంచి రిలీవ్‌చేయాలని కోరుతున్నట్లు ఫడ్నవిస్ వెల్లడించారు. ఎన్నికల ఫలితాలనురైతాంగసమస్యలే ప్రభావితంచేసాయని ఆయనభావించారు. 2020/21 నుంచి కూడా జాతీయ స్థాయిలోనిరసనలు వ్యక్తం అయ్యాయని, రైతుల నిరసన పార్టీ ఓటు బ్యాంకును దెబ్బతీసిందని ఫడ్నవిస్ అన్నారు. రాజ్యాంగాన్ని మారుస్తున్నట్లు విపక్షాలు తప్పుడు ప్రచారంచేసాయని, బిజెపికి 400 స్థానాలు వస్తే రాజ్యాంగం రద్దుచేసే కుట్రచేస్తోందని కాంగ్రెస్ విషప్రచారంచేసిందని ఇదికూడా కొంత ఎన్నికలపై ప్రభావంచూపించిందన్నారు. ఇక మరాఠా ఉద్యమం, ముస్లింల ఓటుబ్యాంకు పార్టీ ఓటమికి ముఖ్యకారణాలుగా నిలిచినట్లు ఆయన పేర్కొన్నారు. 2019 ఎన్నికల్లో ఉద్ధవ్‌థాకరే ఆధ్వర్యంలోని అవిభాజ్య శివసేన తోకలిసి మొత్తం25 స్థానాల్లో 23స్థానాలను గెలిచింది. శివసేన 23 స్థానాల్లో పోటీచేసి 18 స్థానాలు గెలిచింది. ఆనాడు ఫడ్నవిస్ ముఖ్యమంత్రిగా కొనసాగారు.

ఈసారి చీలిక ఎన్సీపీ, శివసేనలు ఫడ్నవిస్‌ను ఎంవిఎ ప్రభుత్వాన్ని గద్దెదించేందుకు ఉపకరించాయే కానీ ఎన్నికల్లోప్రభావం చూపించలేదు. కేవలం తొమ్మిది స్థానాలు మాత్రమే షిండే శివసేన,అజిత్‌వర్గం శివసేనలు గెలుచుకున్నాయి. 19స్థానాల్లో పోటీచేస్తే అజిత్ కేవలం ఎనిమిది స్థానాల్లో మాత్రమే గెలిచారు. అదే శరద్‌పవార్ ఎన్సీపీ థాకరే శివసేన 12 స్థానాల్లో పోటీచేస్తే ఎనిమిది, 21స్థానాల్లో పోటీచేసిన ఎన్సీపీ తొమ్మిది, కాంగ్రెస్ 15 స్థానాల్లో పోటీచేస్తే13 గెలిచాయి. మొత్తం మహారాష్ట్రలోని 48 స్థానాల్లో ఎన్సీపీ,సేన, కాంగ్రెస్‌లకు కలిపి వచ్చిన 30స్థానాలు ఎన్డీయే కూటమి మెజార్టీని దెబ్బతీసాయి. ఇండియా బ్లాక్‌కు బిజెపి ఆధిపత్యంకట్టడిచేసే వీలుకలిగింది.

# కచ్ తీరంలో 130 కోట్ల డ్రగ్స్ పట్టివేత



**అహ్మదాబాద్, జూన్ 5:** గుజరాత్‌లోని కచ్ తీరంలో యాంటి టెర్రరిస్టు స్క్వాడ్ నిర్వహించిన ఆకస్మిక దాడుల్లో 130 కోట్ల విలువైన కొకైన్‌ను స్వాధీనంచేసుకున్నారు. గాంధీగ్రామ్ పట్టణ సమీపంలోని మిథిరోహర్ గ్రామంలో ఎటిఎస్ బృందం ఈ భారీ డ్రగ్స్‌ను గుర్తించింది. ఈ తీరంలో ఎవరికీ చెందనివిగా 13 ప్యాకెట్లు ఉన్నట్లు గుర్తించారు. వీటి విలువ అంతర్జాతీయ మార్కెట్‌లో 130 కోట్లరూపాయలుగా ఉంటుంది. ఇందుకు సంబంధించి ప్రాథమిక దర్యాప్తు ప్రారంభించారు. స్మగ్లర్లు బహుశా ఈప్రాంతంలో ఈ డ్రగ్స్‌ను దాచిపెట్టి ఉంచినట్లు చెపుతున్నారు. కచ్ ఈస్ట్ డివిజన్ ఎస్‌పి సాగర్ బాగ్మార్ మాట్లాడుతూ అధికారుల కంటపడకుండా ఉండేందుకు దాచిపెట్టిఉండవచ్చని గుజరాత్‌లో ఇదొక భారీ డ్రగ్స్ మొత్తం పట్టుకున్నామని అన్నారు. ఎటిఎస్, ఎస్ఒజి సంయుక్త ఆపరేషన్‌లో మొత్తం 13 ప్యాకెట్ల కొకైన్‌ను స్వాధీనంచేసుకున్నామన్నారు. నిషేధిత మత్తుపదార్థం గత ఏడాది ఇదే ప్రాంతంలో కూడా పట్టుకున్నారు. గత ఏడాది సెప్టెంబరులో మిథిరోహర్‌గ్రామంలోనే భారీ మొత్తం స్వాధీనం చేసుకున్నట్లు ఎస్పి తెలిపారు. గత ఏడాది సెప్టెంబరులో కచ్ ఈస్ట్ పోలీసులు80 ప్యాకెట్లను స్వాధీనంచేసుకున్నారు. ఒక్కొక్క ప్యాకెట్ ఒక కిలో ఉంటుందని, అంతర్జాతీయ మార్కెట్‌లో వీటి విలువ 800 కోట్లవరకూ ఉంటుందని పోలీసులు తెలిపారు.

# హిమాలయాల్లో ప్రమాదం ..ట్రెక్కింగ్ చేస్తూ నలుగురి మృతి!



**వారణాసి, జూన్ 5:** హిమాలయ పర్వతాలోని సహస్రతల్ ప్రాంతంలోవాతావరణం అనుకూలించకపోవడంతో నలుగురు ట్రెక్కర్లు మృతి చెందారు. మరో 18 మంది మంచులో చిక్కుకుపోయారు. అధికారులు తెలిపిన వివరాల ప్రకారం.. ముగ్గురు స్థానిక గైడ్‌లతో పాటు కర్ణాటకకు చెందిన 18 మంది ట్రెక్కర్లు, హిమాలయాల్లో 4,100- 4,400 మీటర్ల ఎత్తులో ఉన్న సహస్రత్ ఆల్పైన్ సరస్సువద్ద బుధవారం ట్రెక్కింగ్ చేస్తుండగా మంచులో చిక్కుకుపోయారు. వీరిలో నలుగురు మరణించగా మరో 18 మంది జాడ తెలియరాలేదని అధికారులు తెలిపారు. హిమాలయన్ వ్యూ ట్రెక్కింగ్ ఏజెన్సీ 'మనేరి' ద్వారా 22 మంది సభ్యుల ట్రెక్కింగ్ బృందం మే 29న ఉత్తరకాశీ నుంచి 35 కి.మీ. దూరంలో ఉన్న ట్రెక్కింగ్ పాయింట్‌కు చేరుకుందని ఉత్తరకాశీ జిల్లా మేజిస్ట్రేట్ మెహర్బన్ సింగ్ బిష్త్ తెలిపారు. జూన్ 7 నాటికి బృందం తిరిగి రావాల్సిఉందని, కానీ చివరి బేస్ క్యాంప్ నుంచి సహస్రతల్‌కు చేరుకునేసరికి వాతావరణం సరిగా లేకపోవడంతో వారు దారి తప్పారని బిష్త్ చెప్పారు. అనంతరం బృందంలోని నలుగురు సభ్యులు మరణించారని, ఇతరులు చిక్కుకుపోయారని ట్రెక్కింగ్ ఏజెన్సీ నిర్ధారించింది. వారు ఎక్కడ ఉన్నారో తెలుసుకోవడానికి ఏరియల్ రెస్క్యూ ఆపరేషన్లు చేపట్టామని జిల్లా మేజిస్ట్రేట్ తెలిపారు. చిక్కుకుపోయిన వారిని రక్షించాలని, మరణించిన వారి మృతదేహాలను గుర్తించాలని భారత వైమానికదళాన్ని అభ్యర్థించామన్నారు. అటవీశాఖకు చెందిన 10మంది సభ్యుల రెస్క్యూ టీమ్, ఎస్‌డీఆర్ఎఫ్ బృందం బుధవారం ఉత్తరకాశీ నుంచి బయలుదేరాయని పేర్కొన్నారు. ఉత్తరకాశీ జిల్లా ఆసుపత్రి, భట్వాడీ ప్రాథమిక ఆరోగ్యకేంద్రాలను అప్రమత్తం చేశామని, 14 మంది రక్షణ సిబ్బంది, ఒక వైద్యుడి ఘటనా స్థలానికి పంపామని అధికారులు తెలిపారు. క్షతగాత్రులు వెంటనే తరలించామని హెలికాప్టర్, అంబులెన్స్‌లను సిద్ధం చేశామన్నారు.

# ఒక్కస్థానం కూడా గెలవలేకపోయిన బిఎస్పీ



**న్యూఢిల్లీ, జూన్ 5:** సార్వత్రిక ఎన్నికల్లో ఈసారి పోటీచేసిన బహుజన్‌సమాజ్ పార్టీకి ఒక్కస్థానం కూడా లభించలేదు. గత లోక్‌సభ ఎన్నికల్లో బిఎస్‌పి 10 స్థానాలను ఉత్తరప్రదేశ్‌లో గెలుచుకుంది.ఆనాడు సమాజ్‌వాది పార్టీతో పొత్తులవల్ల గెలిచింది. ఈసారి పోటీచేసిన స్థానాల్లో ఒక్కస్థానం కూడా గెలుచుకోలేకపోయింది. ఎన్నికల సంఘం ప్రకటించిన జాబితాలప్రకారం బిఎస్‌పి ఓటుషేర్ సింగిల్ డిజిట్‌కు పడిపోయింది ఉత్తరప్రదేశ్‌లో తొమ్మిదిశాతానికి చేరుకుంది. రాష్ట్రంలోని 17 రిజర్వుడు స్థానాల్లోకూడా తన సత్తా చూపించలేకపోయింది. వీటిలో ఎస్‌పి ఎనిమిది కాంగ్రెస్ ఒకస్థానంలో గెలిచాయి. బిజెపి ఎస్సీ రిజర్వుడు స్థానాల్లోకూడా గణనీయంగా తగ్గింది. 2019లో 15స్థానాలు గెలిచిన బిజెపి ఈసారి ఏడు స్థానాలతోనే సరిపెట్టుకుంది. 2024 ఎన్నికల్లో పార్టీ ఘోరంగా పరాజయం పాలయింది. 2019 ఎన్నికల్లో 19శాతం ఓటుషేర్‌ను సాధించి పదిసీట్లను లోక్‌సభకు సాధించుకోగలిగిన పార్టీ ఇపుడు అసలు ఒక్కస్థానం కూడా గెలవలేకపోయింది. 2012నుంచి పరిశీలిస్తే ప్రతి ఎన్నికలోను బిఎస్‌పి ఓటుషేర్ తగ్గుతూ వస్తోంది. 2007 అసెంబ్లీ ఎన్నికల్లో బిఎస్‌పి 403 స్థానాలకుగాను 206 స్థానాల్లో గెలిచింది. 31శాతం ఓట్లు సాధించింది. 2012 అసెంబ్లీఎన్నికల్లో బిఎస్పీ 80 స్థానాలకు పడిపోయింది. ఓట్లశాతం కూడా 26కు క్షీణించింది. అలాగే 2017లో పార్టీ 19 స్థానాలకు పరిమితం అయింది. ఇక 2009 లోక్‌సభ ఎన్నికల్లో మాయా వతి కొన్ని సీట్లు గెలుచుకోగలిగింది. 20 లోక్‌సభ స్థానాలు గెలిచింది. 27శాతం ఓట్లు సాధించింది. 2019లో పదిసీట్లు ఎస్పీ మద్దతుతో గెలిచింది. పార్టీ వచ్చినప్పటినుంచి కూడాబిఎస్పీ గణనీయంగా పడిపోతూ వచ్చింది. పార్టీకి ఇక భవిష్యత్తు ఉండదని రాజకీయ నిపుణులు చెపుతున్నారు. ముస్లిం మెజార్టీ జనాభా ఉన్న స్థానాల్లో అదే సామాజికవర్గానికి చెందిన అభ్యర్థులకు టికెట్లుఇచ్చినా కూడా వారు గెలవకపోవడంపై మాయావతి తీవ్ర అసహనానికి గురయ్యారు.




# 'మనమే' డిఫరెంట్ మ్యూజికల్, కమర్షియల్ ఎంటర్ టైనర్

డైనమిక్ హీరో శర్వానంద్ తన ల్యాండ్‌మార్క్ 35వ మూవీ 'మనమే'తో హోల్సమ్ ఎంటర్‌టైన్మెంట్‌ని అందించడానికి రెడీగా వున్నారు. ఈ చిత్రంలో కృతిశెట్టి హీరోయిన్‌గా నటిస్తున్నారు. ట్యాలెంటెడ్ డైరెక్టర్ శ్రీరామ్‌ఆదిత్య దర్శకత్వంలో, పీపుల్ మీడియా ఫ్యాక్టరీ బ్యానర్‌పై రామ్‌సే స్టూడియోస్ ప్రొడక్షన్‌లో నిర్మాత టిజి విశ్వప్రసాద్ గ్రాండ్‌గా నిర్మిస్తున్నారు. ఇప్పటికే విడుదలైన పాటలు, టీజర్, ఇతర ప్రమోషనల్ కంటెంట్ ట్రెమండస్ రెస్పాన్స్‌తో హ్యూజ్ బజ్‌ని క్రియేట్ చేశాయి. 'మనమే' జూన్ 7న థియేటర్లలో గ్రాండ్‌గా విడుదల కానుంది. ఈ నేపథ్యంలో మ్యూజిక్ డైరెక్టర్ హేశం అబ్దుల్ వహాబ్ మూవీ విశేషాలని విలేకరుల సమావేశంలో పంచుకున్నారు.

**హాయ్ నాన్న తర్వాత మళ్లీ పేరెంట్స్ చైల్డ్ నేపథ్యంలో 'మనమే' వస్తుంది కదా.. కథపరంగా ఈ రెండు చిత్రాలు ఎలాంటి డిఫరెన్స్ వుంటుంది?**

హాయ్ నాన్న, మనమే కంప్లీట్ డిఫరెంట్ ఫిల్మ్స్. రెండు వేరు వేరు కథలు. ఈ రెండు సినిమాలకి ఎక్కడా కంపేరిజన్ లేదు. మనమే చాలా డిఫరెంట్ ఎమోషన్స్ వున్న కథ. కథ గురించి ఇప్పుడు ఎక్కువ రివిల్ చేయకూడదు. 'మనమే' ప్రోపర్ కమర్షియల్ ఫిల్మ్. ఇంత డిఫరెంట్ ఫిల్మ్‌ని చేయడం ఇదే మొదటిసారి.

**16 పాటలు వున్నాయని డైరెక్టర్ చెప్పారు. ఇందులో మ్యూజిక్‌కి వున్న ప్రాముఖ్యత గురించి చెప్పండి?**

స్కోరింగ్ మొదలుపెట్టినప్పుడు ఇన్ని పాటలు వస్తాయని మేము ఊహించ లేదు. డైరెక్టర్ శ్రీరామ్‌ఆదిత్య చాలా స్మార్ట్. ఆయన సినిమాని అద్భుతంగా మలిచి మంచి మ్యూజిక్ చేసే అవకాశాన్ని ఇచ్చారు. ఫస్ట్ హాఫ్ కంపోజ్ చేసినప్పుడే దాదాపు పది పాటలు వరకూ వచ్చాయి. సెకండ్ హాఫ్‌కి మరో ఆరు పాటలు అవసరం అవుతాయని భావించాం. సినిమా కోసం 16 పాటలు చేయడం నాకు ఇదే తొలిసారి. 11 ప్రోపర్ సాంగ్ ట్రాక్స్. మరో ఐదు డిప్, బిట్ సాంగ్స్‌గా వస్తాయి.


-మ్యూజిక్ డైరెక్టర్ హేశం అబ్దుల్ వహాబ్

**మీ కెరీర్‌లో చాలా వరకూ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్స్ చేయడం ఎలా అనిపించింది?**

ఇలాంటి మంచి ప్రాజెక్ట్స్‌తో రావడం గాడ్ బ్లెస్సింగ్స్‌గా భావిస్తాను. ఖుషి, హాయ్ నాన్న మ్యూజిక్‌ని ఆడియన్స్ గొప్పగా రిసీవ్ చేసుకున్నారు. ఇప్పుడు మనమే వస్తుంది. మనమేలో నా కంప్లీట్ మ్యూజిక్ నాలెడ్జ్‌ని ఎక్స్‌ప్రెషన్ చేయడానికి అవకాశం దక్కింది. చాలా ఇష్టంగా ఈ ప్రాజెక్ట్ చేశాను. నా ప్రీవియస్ ప్రాజెక్ట్స్ కంటే చాలా వర్క్ చేశాను. సినిమాపై చాలా నమ్మకంగా ఉన్నాము.

**మీరు ప్రతి సినిమాకి ఏదో కొత్తగా ప్రయత్నిస్తారు. మనమేలో ఎలాంటి కొత్తదనం వుంటుంది?**

మనమేలో అడిషనల్‌గా నంబర్ ఆఫ్‌సాంగ్స్ వచ్చాయి. సీన్స్, మాంటజస్‌ని సాంగ్స్ ద్వారా బ్యూటీఫుల్‌గా చెప్పడం జరిగింది. శ్రీరామ్ నాకు చాలా ఇన్స్‌స్పైర్ చేశారు. మనమే మ్యూజికల్ ఫిల్మ్. ఇన్ని పాటలు చేయడం నాకు ఒక ఎక్స్ రిమెంట్‌లా అనిపించింది. ఇది ప్రేక్షకులకు నచ్చుతుందనే నమ్మకం వుంది. కథకు అనుగుణంగా పాటలు వస్తాయి. సాంగ్స్ నెరేటివ్‌ని ఇంకా వండర్‌ఫుల్‌గా ముందుకు తీసుకెళ్తాయి.

**16 పాటల్లో మీకు ఇష్టమైన సాంగ్ ఏంటీ?**

పర్సనల్‌గా నాకు అన్ని ట్రాక్స్ ఇష్టమే. కొన్నిపాటలు మనసుకి చాలా దగ్గరగా వుంటాయి. మనమే చాలా యంగేజింగ్‌గా వుంటుంది. గ్రేట్, న్యూ ఎక్స్‌పీరియన్స్. సినిమా కోసం నేను ఆసక్తిగా ఎదురుచూస్తున్నాను. సినిమా చూసే వుంటారు. శర్వానంద్ పెర్ఫార్మెన్స్ మనమే. శర్వానంద్, కృతిశెట్టి, విక్రమ్ ఆదిత్య అద్భుతంగా నటించారు. ఇందులో ఇంకొన్ని బ్యూటీఫుల్ క్యారెక్టర్స్ వున్నాయి. ఈ పాత్రలన్నీ ప్రేక్షకులకు గుర్తిండిపోతాయి.

**బ్యాక్ గ్రౌండ్ స్కోర్ ఎలా వుంటుంది?** బ్యాక్‌గ్రౌండ్ స్కోర్‌మనమేలో గ్రేట్ మ్యూజికల్ ఎక్స్‌పీరియన్స్. దాదాపు రెండు నెలలు స్కోర్‌కోసం పనిచేశాం. మనమే కంప్లీట్ డిఫరెంట్ ఎక్స్‌పీరియన్స్. సాంగ్స్, బ్యాక్ గ్రౌండ్ మ్యూజిక్ ఆడియన్స్‌ని సీట్లో అతుక్కునేలా చేస్తాయి.

**పీపుల్ మీడియా ఫ్యాక్టరీ నిర్మాతల గురించి?** చాలా పాషనేట్ ప్రొడ్యూసర్స్. విశ్వప్రసాద్ చాలా సపోర్ట్ చేశారు. మ్యూజిక్‌ని చాలా గ్రాండ్‌గాచేశాం. ఎక్కడా కాంప్రమైజ్ కాకుండా సినిమాని చాలా లావిష్‌గా నిర్మించారు. **మీరు డిఫరెంట్ ఇండస్ట్రీస్‌లో పని చేస్తారు కదా.. తెలుగు ఇండస్ట్రీ ఎలా అనిపిస్తుంది?**

ప్రతి టెక్నీషియన్ తెలుగు ఫిల్మ్ ఇండస్ట్రీ వన్ ఆఫ్‌ది బెస్ట్ ఇండస్ట్రీ. ఈ పరిశ్రమలో భాగం కావడం ఆనందంగా వుంది.

# బలగం బ్యూటీకి మెగా ఆఫర్



గంగోత్రి సినిమాతో మంచి గుర్తింపు తెచ్చుకుంది. ఆ సినిమాలో హీరోయిన్ చిన్నప్పటి రోల్‌లో నటించింది. ఆ తర్వాత పవర్‌స్టార్ పవన్ కళ్యాణ్ హీరోగా నటించిన బాలు సినిమాలోనూ కనిపించింది. ఇక ఈ అమ్మడు హీరోయిన్‌గా మారి సినిమాలు చేస్తుంది. ఇప్పుడు. ముసుదా సినిమాతో హీరోయిన్‌గా మారింది కావ్యకళ్యాణ్‌రామ్. ఈ సినిమాలో ఆమె నటించిన అంతగా గుర్తింపు రాలేదు. ఆ తర్వాత బలగం సినిమాలో చేసింది. చైల్డ్ ఆర్టిస్ట్‌గా చాలా సినిమాల్లో నటించి మెప్పించిన వారు ఇప్పుడు హీరోలుగా, హీరోయిన్స్‌గా రాణిస్తున్నారు. ఇక

ప్రస్తుతం టాలీవుడ్‌లో హీరోయిన్‌గా రాణిస్తున్న చైల్డ్ ఆర్టిస్ట్ కావ్యకళ్యాణ్ రామ్. ఈ చిన్నది చాలా సినిమాల్లో చైల్డ్ ఆర్టిస్ట్‌గా నటించి మెప్పించింది. ముఖ్యంగా గంగోత్రి సినిమాతో మంచి గుర్తింపు తెచ్చుకుంది. ఆ సినిమాలో హీరోయిన్ చిన్నప్పటి రోల్‌లో నటించింది. ఆ తర్వాత పవన్ స్టార్ పవన్ కళ్యాణ్ హీరోగా నటించిన బాలు సినిమాలోనూ కనిపించింది. ఇక ఈ అమ్మడు హీరోయిన్‌గా మారి సినిమాలు చేస్తుంది ఇప్పుడు. ముసుదా సినిమాతో హీరోయిన్‌గా మారింది కావ్యకళ్యాణ్‌రామ్. ఈ సినిమాలో ఆమె నటించిన అంతగా గుర్తింపు రాలేదు.ఆ తర్వాత బలగం సినిమాలో చేసింది. నటుడు వేణు దర్శకత్వంలో తెరకెక్కిన బలగం సినిమా సూపర్ హిట్‌గా నిలిచింది. ఈ సినిమాలో కావ్య తన నటనతో ప్రేక్షకులను మెప్పించింది. ఈ సినిమాలో తెలంగాణ యాసలో మాట్లాడుతూ మెప్పించింది ఈ చిన్నది. బలగం సినిమా తర్వాత కావ్యక్రేజ్ మారి పోయింది. ఈ అమ్మడిని బలగం బ్యూటీ అని పిలవడం మొదలు పెట్టారు. బలగం సినిమా తర్వాత ఉస్తాద్ అనే సినిమాలో నటించిన కావ్య. ఈ సినిమా ఆశించిన స్థాయిలో ఆకట్టుకోలేకపోయింది. ఇదిలా ఉంటే ఇప్పుడు ఈ చిన్న దానికి ఓ బంపర్ ఆఫర్ వచ్చిందని తెలుస్తోంది. ఈ బబ్లీ బ్యూటీ మెగా హీరోతో జతకట్టనుందని తెలుస్తోంది. సాయిధరమ్ వరుసగా సినిమాలు చేస్తూ దూసుకుపోతున్నాడు. తేజ్ చివరిసారిగా బ్రో సినిమాతో ప్రేక్షకుల ముందుకు వచ్చాడు. ఈ సినిమా అంతగా ఆకట్టుకోలేకపోయింది. ఇక ఇప్పుడు గాంజాశంకర్ అనే సినిమా చేస్తున్నాడు. ఈ సినిమా తర్వాత రోహిత్ అనే నూతన దర్శకుడితో తేజ్ సినిమా చేస్తున్నాడు. ఈ సినిమాకు సంబరాల ఏటి గట్టు అనే టైటిల్‌ను పరిశీలిస్తున్నారు. ఈ సినిమాలో కావ్యకళ్యాణ్‌రామ్ హీరోయిన్‌గా నటిస్తుందని తెలుస్తోంది. ఇది నిజంగా బలగం బ్యూటీకి బంపర్ ఆఫర్ అనే చెప్పాలి. త్వరలోనే ఈ సినిమా నుంచి క్రేజీ అప్డేట్ వచ్చే అవకాశం కనిపిస్తుంది. ఇక సోషల్ మీడియా యాక్టివ్‌గా వుండే కావ్య రెగ్యులర్‌గా ఫొటోలు షేర్ చేస్తూ అభిమానులను ఆకట్టుకుంటుంది.

# రీసెంట్ భారీ హిట్ 'ఆనిమల్'

బాలీవుడ్ సినిమా దగ్గర మంచి క్రేజ్, స్టార్డం ఉన్న స్టార్డం ఉన్న స్టార్ హీరోస్‌లో రీసెంట్ భారీ హిట్ చిత్రం 'ఆనిమల్' హీరో రణబీర్ కపూర్ కూడా ఒకరు. మరి ఆ సినిమాతో రీసౌండింగ్ హిట్‌ని తాను అందుకోగా ఈ చిత్రం తర్వాత భారీ చిత్రం 'రామాయణం' చేస్తున్నాడు. అయితే ఈ మధ్యలో బాలీవుడ్‌లో సినిమాల పరిస్థితి మళ్లీ డీలాపడ్డ సంగతి తెలిసిందే. కొత్త రిలీజ్‌లు లేక వాళ్లు కూడా రీ రిలీజ్‌లని ప్లాన్ చేయగా అలా రణబీర్ నటించిన క్లాసిక్ అండర్ రేటెడ్ హిట్ చిత్రం 'రాక్ స్టార్ కూడా ఒకటి. మరి ఈ సినిమాని రీసెంట్‌గా 175 స్క్రీన్స్ మేర రిలీజ్ చేయగా దీనికి 2 కోట్లకి పైగా నెట్ వసూళ్లు వచ్చినట్టుగా తెలుస్తుంది. దీనితో అప్పుడు మిస్ అయిన వారు ఈ సినిమాని మళ్లీ థియేటర్స్‌లో బాగానే చూసారని చెప్పాలి. మరి ఈ చిత్రాన్ని ఇంతియాజ్ అలీ దర్శకత్వం వహించగా ఏ ఆర్ రెహమాన్ ఒక సెన్సేషనల్ చార్ట్ బస్టర్ ఆల్బమ్‌ని అందించారు.



# 'బుక్కా పకీర్' టీజర్‌కు సూపర్ రెస్పాన్స్



యుక్తా ఆర్ట్స్ పతాకంపై అనిల్, నందిని, హీరో హీరోయిన్లుగా అనిల్ వాటుపల్లి స్వీయ దర్శకత్వంలో నిర్మిస్తున్న యాక్షన్ ఎంటర్టైనర్ 'బుక్క పకీర్.' పోస్ట్ ప్రొడక్షన్ కార్యక్రమాలు పూర్తి చేసుకున్న ఈ చిత్రం జులై నెలలో ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ సందర్భంగా చిత్రయనిట్ ఇటీవలే టీజర్‌ను విడుదల చేసింది. ఈ టీజర్‌కు ప్రేక్షకుల నుంచి విశేష స్పందన లభించింది. ఈ సందర్భంగా చిత్ర దర్శక నిర్మాత అనిల్ వాటుపల్లి మాట్లాడుతూ ఇదొక డిఫరెంట్ యాక్షన్ ఎంటర్టైనర్. ప్రేక్షకులను కడుపుబ్బా నవ్విస్తుంది. అన్ని హంగులతో జులై నెలలో ప్రేక్షకుల ముందుకు తీసుకురానున్నాము' అన్నారు. అనిల్, నందిని, త్రివేణి, స్వాతి, చిత్రంశ్రీను, వెంకీరామచంద్ర, రాజేంద్ర, లోబో తదితరులు నటించిన చిత్రానికి కెమెరా: ఎమ్ ఎస్. కిరణ్‌కుమార్ పబ్లిసిటీ డిజైనర్ : వెంకట్, ఎడిట్ : జిఎస్ స్టూడియోస్, మ్యూజిక్ : లలిత్ కిరణ్, పి.

# 'పేషన్' సెకండ్ షెడ్యూల్ షురూ..

సుధీష్ వెంకట్, అకింతసాహ, శ్రేయాసిషా హీరో హీరోయిన్లుగా నటిస్తున్న సినిమా 'పేషన్'. డిజైనింగ్ కాలేజీ నేపథ్యంలో సాగే ప్రేమ కథా చిత్రమిది. ఈ సినిమాను బిఎల్ ఎన్ సినిమా, రెడ్ యాంట్ క్రియేషన్స్ బ్యానర్స్‌పై డాక్టర్ అరుణ్‌కుమార్ మొండితోక, నరసింహయేలె, ఉమేష్‌చిక్కు నిర్మిస్తున్నారు. 'పేషన్' చిత్రంతో ప్రముఖ ఫ్యాషన్ డిజైనర్ అరవింద్‌జోషువా దర్శకుడిగా తెలుగు తెరకు పరిచయమవుతున్నారు. ఆయన స్టార్ డైరెక్టర్స్ శేఖర్‌కమ్ముల, మదన్, మోహనకృష్ణ ఇంద్రగంటి వారి వద్ద పనిచేశారు. ప్రస్తుతం 'పేషన్' మూవీ రెగ్యులర్ చిత్రీకరణ ఉంది. హైదరాబాద్‌లోని కొన్ని ఫ్యాషన్ కాలేజీలలో 20 రోజుల పాటు తొలిషెడ్యూల్ చిత్రీకరణ జరిపారు. రెండో షెడ్యూల్‌కు మూవీ టీమ్ రెడీ అవుతోంది. ఈ సందర్భంగా, దర్శకుడు అరవింద్ జోషువా మాట్లాడుతూ హైదరాబాద్‌లోని కొన్ని ఫ్యాషన్ కాలేజీలలో 20 రోజుల పాటు సినిమాలోని కొన్ని ప్రధాన సన్నివేశాలని చిత్రించాం. ఇప్పుడు రెండవ షెడ్యూల్‌కి సిద్ధమవుతున్నాం. ఫ్యాషన్ ప్రపంచానికి సంబంధించి ఇంతకు మందు ఎపుడూ రానటువంటి ఒక సమగ్రమైన సాంకేతిక పరిజ్ఞానంతో ఈ సినిమాను తెరకెక్కిస్తున్నాం. ఈ తరహాలో వస్తున్న మొట్టమొదటి భారతీయ సినిమా 'పేషన్' అని చెప్పు కోవచ్చు. ప్రేమ, ఆకర్షణకి సంబంధించి యువతలో ఉన్న అనేకమైన ప్రశ్నలకి ఈ సినిమా సమాధానం అవుతుంది అన్నారు. నటీనటులు - సుధీష్‌వెంకట్, అంకితసాహు, శ్రేయాసిషా తదితరులు టెక్నికల్ టీమ్: ఆర్ట్ డైరెక్టర్ - గాంధీనడికుడికర్, సినిమాటోగ్రఫీ - ఎడిటర్ -నాగశ్వరర్‌రెడ్డి, పీఆర్‌వో - జీఎస్ కే మీడియా (సురేష్ - శ్రీనివాస్), బ్యానర్ - బిఎల్ఎన్ సినిమా, రెడ్ యాంట్ క్రియేషన్స్, నిర్మాతలు - డాక్టర్ అరుణ్ కుమార్ మొండితోక, నరసింహయేలె, ఉమేష్ చిక్కు,0 రచన, దర్శకత్వం - అరవింద్ జోషువా తదితరులు.



# కోలీవుడ్ స్టార్‌తో పూజా హెగ్డేకు మూవీ ఛాన్స్



నటుడు సూర్య ప్రస్తుతం కథానాయకుడిగా నటిస్తున్న చిత్రాలన్నీ భారీ బడ్జెట్‌తో రూపొందుతున్నవే. అందులో కంగువ చిత్రం ఒకటి. పీరియాడికల్ కథాంశంతో రూపొందుతున్న ఈ చిత్రాన్ని పూర్తి చేసిన సూర్య ప్రస్తుతం కార్తీక్ సుబ్బరాజు దర్శకత్వంలో నటించడానికి సిద్ధమవుతున్నారు. ఈ చిత్రాన్ని 2డీ ఎంటర్ టైన్‌మెంట్ సంస్థ, స్టోన్ బెంచ్ సంస్థ కలిసి నిర్మిస్తున్నారు. కాగా జనరంజకమైన యాక్షన్ ఎంటర్‌టైనర్ కథా చిత్రంగా తెరకెక్కనున్న ఇందులో సూర్య ద్విపాత్రాభినయం చేస్తున్నట్లు సమాచారం. ఇది ఆయన నటిస్తున్న 44 చిత్రం అవుతుంది. దీనికి సంతోష్ నారాయణన్ సంగీతాన్ని అందించనున్నారు. షూటింగ్ ఈ నెలలోనే ప్రారంభం కానుంది. తొలి షెడ్యూల్ అండమాన్‌లో నిర్వహించనున్నట్లు చిత్ర వర్గాలు తెలిపాయి.

కాగా ఇందులో సూర్య నటించే నటి ఎవరన్న సస్పెన్స్ ఇప్పటి వరకు కొనసాగుతూ వచ్చింది. పూజా హెగ్డే ఇందులో కథానాయకిగా నటిస్తున్న సామాజిక మాధ్యమాల్లో ప్రచారం జరిగింది. కాగా ఆ విషయాన్ని చిత్ర యూనిట్ అధికారికంగా ప్రకటించారు. పూజా హెగ్డేకు ఈ చిత్రం చాలా కీలకం కానుంది. ఎందుకంటే 12 ఏళ్ల క్రితం ముగముడి అనే చిత్రం ద్వారా కోలీవుడ్‌కు ఎంట్రీ ఇచ్చారు. ఆ చిత్రం పూర్తిగా నిరాశపరిచింది. కాగా చాలా కాలం తర్వాత ఈ మధ్య విజయ్ సరసన బీస్ట్ చిత్రంలో నటించారు. ఆ చిత్రంపై పూజా హెగ్డే చాలా ఆశలు పెట్టుకున్నారు. అయితే ఆ చిత్రం ఫ్లాప్ కావడంతో ఆమెపై ఐరన్‌లెగ్ అనే ముద్ర పడింది. అదే సమయంలో తెలుగులో కూడా పూజాహెద్దే నటించిన చిత్రాలు ఆడలేదు. ఇంకా చెప్పాలంటే ఆమె చేతుల్లో ఒక్క చిత్రం కూడా లేదు. ఇలాంటి కష్టకాలంలో సూర్య సరసన నటించే అవకాశం రావడం నిజంగా ఆమె లక్కే.

# 'బ్యాడ్ బాయ్స్': రైడ్ ఆర్ డై ఇండియా రిలీజ్

డిడెక్టివులు మైక్‌లోరీ, మార్కస్ బర్నెట్ యొక్క కొత్త మిషన్ ఒకరోజు ముందుగానే భారతదేశానికి వచ్చినందున భారతదేశంలోని అభిమానులకు ఆనందంగా ఉంది. విల్‌స్మిత్, మార్టిన్ లారెన్స్ నటించిన, ప్రముఖ ఫ్రాంచైజీలో నాల్గవ విడత, బ్యాడ్ బాయ్స్: రైడ్ ఆర్ డై, డైనమిక్ ద్వయం వారి జీవితంలో అతి పెద్ద మిషన్‌ను ప్రారంభించడంలో భారీ అంచనాలను పొందింది. భారతదేశం అంతటా భారీస్థాయిలో విడుదలైన ఈచిత్రం 6జూన్, 2024న ఒకరోజు ముందుగా థియేటర్లలోకి వస్తుంది. ఈ యాక్షన్-అడ్వెంచర్‌కు మరింత ఉత్సాహాన్ని ఇస్తుంది. ఆదిల్ అండ్ బిలాల్ దర్శకత్వం వహించిన ఈ చిత్రంలో వెనెస్సా హడ్జెన్స్, అలెగ్జాండర్‌లుడ్విగ్, పావోలాన్యూనెజ్, ఏరిక్‌డేన్, ఇయాన్ గ్రుఫుడ్, జాకబ్‌స్కిపియో, మెలానీలిబర్డ్, తాషాస్మిత్‌తో టిఫనీ హడీష్, జో పాంటీయానో కూడా ఉన్నారు. సోనీ పిక్చర్స్ ఎంటర్‌టైన్‌మెంట్ ఇండియా ప్రత్యేకంగా బ్యాడ్ బాయ్స్: రైడ్‌ఆర్ డై ఇండియన్ సినిమాల్లో 6 జూన్ 2024న ఇంగ్లీష్, హిందీ,తమిళం,తెలుగు, ఐఎమ్ఎక్స్ భాషల్లో కూడా విడుదల చేస్తుంది. బ్యాడ్‌బాయ్స్‌కి దర్శకత్వం వహించడం అనేది ఆదిల్ అండ్ బిలాల్ కల నిజమైంది.



# రిలీజ్‌కి 'కల్కి' రెడీ

ప్రభాస్ చివరిసారిగా ప్రశాంత్‌నీల్ దర్శకత్వం వహించిన సలార్ చిత్రంలో కనిపించారు. ఈ చిత్రం బాక్సాఫీస్ వద్ద భారీ వసూళ్లను రాబట్టడం జరిగింది. నైజాం ప్రాంతంలో సెన్సేషన్ క్రియేట్ చేయడం జరిగింది. ఇప్పుడు పాన్ వరల్డ్ మూవీ అయిన కల్కి చిత్రం జూన్ 27, 2024న వరల్డ్ వైడ్‌గా థియేట్రికల్ రిలీజ్‌కి రెడీ అయి పోయింది. ఈ భారీ బడ్జెట్ మూవీ ఓపెనింగ్స్‌పై ప్రేక్షకుల్లో, అభిమానుల్లో ఆసక్తి నెలకొంది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కొత్త ప్రభుత్వం ఏర్పడింది. తెలుగుదేశం, జనసేన, బీజేపీ కూటమి అధికారంలోకి రావడంతో, కల్కి చిత్రానికి ప్లస్ అయ్యింది అని చెప్పాలి. టికెట్ హైక్స్, మిస్‌నైట్ షోస్, స్పెషల్ షోలతో ఓపెనింగ్స్‌ను భారీగా రాబట్టే అవకాశాలు కనిపిస్తున్నాయి. ప్రొడ్యూసర్ అశ్వనీదత్ కూటమికి ముందు నుండే పూర్తి స్థాయిలో మద్దతు తెలపడం జరిగింది. అయితే గత ప్రభుత్వం పెద్ద చిత్రాల విషయంలో టికెట్ రేట్స్, స్పెషల్ షోలకు ఎక్కువగా అనుమతి ఇవ్వలేదని చెప్పాలి. రాబోయే పెద్ద చిత్రాలలో కల్కి ముందు రిలీజ్ కానుంది. ఈ చిత్రంలో దీపికా పదుకొనే, దిశాపటాని, అమితాబ్ బచ్చన్, కమల్‌హాసన్ తదితరులు కీలకపాత్రల్లో కనిపించనున్నారు. సంతోష్ నారాయణన్ సంగీతం అందించిన ఈ చిత్రంపై ప్రేక్షకుల్లో అభిమానుల్లో భారీ అంచనాలు నెలకొన్నాయి.



# ఈ ప్లేయర్ అంటే పాక్‌కు హడల్






## అప్రమత్తంగా ఉండాలంటూ హెచ్చరిక

## 9న భారత్, పాకిస్థాన్ మధ్య హై ఓల్టేజీ మ్యాచ్

**ఢిల్లీ:** ఈ ప్లేయర్ పేరు చెబితే పాక్‌కు హడలిపోతుంది. ఐసీసీ టీ 20 వరల్డ్ మెరుగైన రికార్డు ఉన్న పాకిస్తాన్‌కు ఈ ప్లేయర్ అంటే వణుకు పుట్టాల్సిందే. టీ 20 వరల్డ్ కప్ 2007, 2022లలో రన్నరప్‌గా కూడా నిలిచిన పాక్ జట్టు తన ప్రత్యర్థి జట్టులోని ఈ ఆటగాడికి భయపడుతోంది. అందువల్లే ప్రస్తుత టీ 20 ప్రపంచ కప్-2024 టోర్నీలో అతడి పట్ల అనుక్షణం అప్రమతంగా ఉండాలంటూ పాక్ జట్టును అప్రమత్తం చేసింది. అతటే టీమిండియా స్టార్ ప్లేయర్ విరాట్ కోహ్లీ. పాకిస్తాన్ టీం ఎప్పుడు ఎలా ఆడుతుందో ఎవరికీ తెలియదు.

ఈ నెల 9వ తేదీన న్యూయార్క్ నసావూ కౌంటీ స్టేడియంలో భారత్, పాక్ జట్ల మధ్య హై ఓల్టేజ్ మ్యాచ్ జరగ నున్న నేపథ్యంలో దాయాది దేశం తమ జట్టుకు కోహ్లీ పట్ల నిరంతరం జాగరూకతతో ఎత్తుకు పై ఎత్తులు వేయాలని సూచించినట్లు సమాచారం.?కాగా కాప్ జట్టు ఫీల్డింగ్ గురించి ఎంత తక్కువగా చెప్పుకుంటే అంత మంచిది. అయితే టీ 20 ప్రపంచ కప్‌లో మాత్రం పాకిస్థాన్ జట్టుకు మెరుగైన రికార్డే ఉంది. ఇంటర్నేషనల్ క్రికెట్ కౌన్సిల్ టీ 20 ప్రపంచ కప్-2007 టోర్నీ ఫైనల్లో టీమిండియా చేతిలో ఓడిన పాకిస్థాన్, తదుపరి 2009లో ఛాంపియన్‌గా నిలిచింది. ఇప్పటి వరకూ 8 టీ 20 ప్రపంచ కప్‌లు జరగ్గా, 2007, 2009, 2010, 2012, 2021, 2022లో సెమీ ఫైనల్స్‌కు చేరింది. 2007, 2022లో రన్నరప్‌గా కూడా నిలిచింది. టీ 20 ప్రపంచ కప్‌లో ఇంత మెరుగైన రికార్డు ఉన్న పాకిస్తాన్ టీమిండియా స్టార్ ప్లేయర్ కోహ్లీ ఆడే తీరును చూసి భయాందోళనలకు గురవుతుంది. కోహ్లీ అంటే చాలు పాకిస్థాన్‌కు ఎక్క లేని భయం. ముఖ్యంగా టీ 20 ప్రంచ కప్‌లలో కోహ్లీ ఆట తీరును చూసి గందగోళం, అయోమాయానికి గురవడం పాక్‌కు సర్వసాధారణమైంది. అందుకు కారణంగా మెగా ఈవెంట్స్‌లో పాక్‌పై కోహ్లీ బ్యాటింగ్ రికార్డులే. టీ 20 వరల్డ్ కప్‌లో మరే ఆటగాడూ సాధించని రీతిలో పాకిస్థాన్‌పై రికార్డు సగటును విరాట్ కలిగి ఉన్నాడు. వరల్డ్ కప్‌లో చిరకాల ప్రత్యర్థిపై 308 పరుగులు చేశాడు. ప్రపంచ కప్‌లో పాకిస్థాన్‌పై 300+ సగటు కలిగి ఉన్న ఏకైక బ్యాటర్ కోహ్లీనే. టీ 20 వరల్డ్ కప్‌లో పాకిస్థాన్‌పై కోహ్లీ నాలుగు 50+ స్కోర్లు సాధించాడు. పాక్‌లో జరిగిన మ్యాచ్‌ల్లో 78 నాటౌట్, 30 నాటౌట్, 55 నాటౌట్, 57, 82 నాటౌట్లతో పరుగులు చేశాడు. గత వరల్డ్ కప్ మెల్‌బోర్న్ వేదికగా పాక్‌తో జరిగిన మ్యాచ్‌లో కోహ్లీ పోరాటాన్ని క్రికెట్ అభిమానులతో పాటు, ముఖ్యంగా పాకిస్థాన్ అంత సులువుగా మరిచిపోలేదు. ఇక ప్రస్తుత ప్రపంచ కప్‌లో కూడా భారత్, పాకిస్థాన్‌లు మరల తలపడనున్నాయి. ఈ నెల 9వ తేదీన జరిగే గ్రూప్ ఎ లీగ్ మ్యాచ్‌లో పాకిస్థాన్‌తో భారత్ ఢీ కొట్ట నుంది.



## ఇండోనేసియా వరల్డ్ ప్రిక్వార్టర్స్‌లో భారత్ జోడీ శుభారంభం

**ఢిల్లీ:** ఇండోనేషియా ఓపెన్ వరల్డ్ టూర్ సూపర్-1000 బ్యాడ్మింటన్ టోర్నీ మహిళల డబుల్స్ విభాగంలో భారత్‌కు చెందిన పుల్లెల గాయత్రి-ట్రెసా జాలీ శుభారంభం చేసింది. జకార్తాలో జరిగిన తొలి రౌండ్‌లో గాయత్రి-ట్రెసా జాలీ ద్వయం 21-15, 21-11తో చైనీస్ తైపీ యు పె చెంగ్-యు సింగ్ సన్ జంటను ఓడించి ప్రిక్వార్టర్ ఫైనల్లోకి దూసుకెళ్లింది. ఇక పురుషుల సింగిల్స్‌లో లక్ష్య సేన్, ప్రియాన్షు రజావత్ ముందంజ వేయగా, భారత్ నంబర్ వన్ హెచ్ఎస్ ప్రణయ్, కిరణ్ జార్జి తొలి రౌండ్‌లోనే ఇంటిదారి పట్టారు లక్ష్య సేన్ 21-12, 21-17తో జపాన్‌కు చెందిన కెంటా సునెయామపై గెలుపొందగా, ప్రియాన్షు 21-17, 21-12తో ప్రణయ్‌ను బోల్తా కొట్టించాడు. కిరణ్ జార్జి 21-11, 10-21, 20-22తో చెనాకు చెందిన హాంగ్ యాంగ్ వెంగ్ చేతిలో పోరాడి చివరకు ఓటమిపాలయ్యాడు. కాగా మిక్స్‌డ్ డబుల్స్ తొలి రౌండ్‌లో భారత్‌కు చెందిన సుమితరెడ్డి-సిక్కిరెడ్డి ద్వయం 18-21, 21-16, 21-17తో అమెరికాకు చెందిన విన్సన్ చియు-జెనీ గాయ్ జోడీని ఓడించి ప్రిక్వార్టర్స్ ఫైనల్లోకి ప్రవేశించింది.



## వరల్డ్ కప్ వేళ పాక్‌కు బిగ్ షాక్

### స్టార్ ప్లేయర్‌కు గాయం

**ఢిల్లీ:** ఐసీసీ టీ 20 వరల్డ్ కప్-2024లో పాకిస్థాన్ తన తొలి మ్యాచ్‌కు సిద్ధమవుతోంది. ఈ మెగా టోర్నీలో భాగంగా ఈ నెల 6వ తేదీన డల్లాస్ వేదికగా యునైటెడ్ స్టేట్స్ ఆఫ్ అమెరికాతో తలపడనుంది. అయితే ఈ మ్యాచ్‌కు ఒక్క రోజు ముందు పాకిస్థాన్‌కు ఊహించని షాక్ తగిలింది. స్టార్ ఆల్ రౌండర్ ఇమాద్ వసీం గాయం కారణంగా అమెరికాతో జరిగే మ్యాచ్‌కు దూరమాయ్యాడు. వసీం ప్రస్తుతం పక్కటెముకల నొప్పితో బాధ పడుతున్నాడు. అతడు కోలుకునేందుకు దాదాపు వారం రోజులు సమయం పట్టనున్నట్లు తెలుస్తోంది. ఈ నెల 9వ తేదీన భారత్‌తో పాక్ మ్యాచ్ ఆడనుంది. ఈ క్రమంలోనే వసీం తమ తొలి మ్యాచ్‌కు తప్పనిసరి పరిస్థితుల్లో దూరం కావాల్సి వచ్చిందని పాకిస్థాన్ కెప్టెన్ బాబర్ ఆజం ధృవీకరించాడు. ఇమాద్ వసీం పక్కటెముకల నొప్పితో ఇబ్బంది పడుతున్నాడని, ఈ నేపథ్యంతో అతడు తమ తొలి మ్యాచ్‌లో పాల్గొనడం లేదని స్పష్టం చేశారు. అయితే ఈ టోర్నీలో మిగిలిన మ్యాచ్‌లకు అతడు అందుబాటులో ఉండే అవకాశాలు ఉన్నాయని ప్రి మ్యాచ్ కాన్ఫరెన్స్‌లో పేర్కొన్నాడు. ఇక పాకిస్తాన్ తుది జట్టులో బాబర్ అజం (కెప్టెన్), మహ్మద్ రిజ్వాన్ (వికెట్ కీపర్), నయిమ్ ఆయుబ్, ఫఖర్ జమాన్, అజం ఖాన్, ఇప్తికర్ అహ్మద్, షాదాబ్ ఖాన్, ఉస్మాన్ ఖాన్, షాహిన్ ఆఫ్రిది, మహ్మద్ అమీర్, నసీమ్ షా ఉన్నారు.



## ఫ్రెంచ్ ఓపెన్ సెమీస్‌లో అమెరికా స్టార్

**ఢిల్లీ:** పట్టుదలతో పోరాడిన అమెరికా టెన్నిస్ యంగ్‌స్టార్ కోకో గాఫ్ వరుసగా మూడో గ్రాండ్ స్లామ్ టోర్నీలో సెమీ ఫైనల్లోకి దూసుకెళ్లింది. పారిస్‌లో జరిగిన మహిళల సింగిల్స్ క్వార్టర్ ఫైనల్లో ప్రపంచ మూడోర్యాంకర్, మూడోసీడ్ కోకో గాఫ్ 4-6, 6-2, 6-3తో తునీషియాకు చెందిన ఎనిమిదో సీడ్ ఆన్స్ జబర్‌పై గెలుపు సాధించింది. ఐదోసారి ఫ్రెంచ్ ఓపెన్‌లో ఆడుతున్న కోకో గాఫ్ తొలిసారి సెమీ ఫైనల్లోకి ప్రవేశించడం విశేషం. 2023 యూఎస్ ఓపెన్‌లో విజేతగా నిలిచిన కోకో ఈ ఏడాది ఆస్ట్రేలియన్ ఓపెన్‌లో సెమీ ఫైనల్లో నిష్క్రమించింది. జబర్‌తో 1 గంటా 57 నిముషాల పాటు జరిగిన మ్యాచ్‌లో కోకో ప్రత్యర్థి సర్వీస్‌ను నాలుగు సార్లు బ్రేక్ చేసి తన సర్వీస్‌ను రెడు సార్లు కోల్పోయింది. 21 విన్నర్స్ కొట్టిన ఆమె నెట్ వద్ద 11 పాయింట్లు గెలిచింది. మరో క్వార్టర్ ఫైనల్లో డిఫెండింగ్ ఛాంపియన్, ప్రపంచ నంబర్ వన్ పోలాండ్‌కు చెందిన ఇగా స్వియాటెక్ 6-0, 6-2తో చెక్ రిపబ్లిక్‌కు చెందిన ఐదో సీడ్ వోంద్రు సోవాపై అలవోకగా గెలిచి సెమీ ఫైనల్లోకి అడుగు పెట్టింది. 62 నిముషాల్లో ముగిసిన ఈ మ్యాచ్ స్వియాటెక్ ప్రత్యర్థి సర్వీస్‌ను ఐదుసార్లు బ్రేక్ చేసింది.



## ప్రపంచ చరిత్ర సృష్టించిన నేపాల్ కెప్టెన్

### అతి పిన్న వయస్కుడిగా రెండు వరల్డ్ రికార్డులు

**ఢిల్లీ:** ఐసీసీ టీ 20 వరల్డ్ కప్-2024 టోర్నీలో నేపాల్ క్రికెట్ టీమ్ కెప్టెన్ ప్రపంచ చరిత్రలో సరికొత్త రికార్డు సృష్టించాడు. డల్లాస్ వేదికగా నెదర్లాండ్స్‌తో జరిగిన టీ 20 వరల్డ్ కప్ మ్యాచ్‌ను నేపాట్ జట్టు ఓటమితో ఆరంభించింది. ఈ లీగ్ మ్యాచ్‌లో 6 వికెట్ల తేడాతో ఓటమిపాలైంది. అయితే ఈ మ్యాచ్‌లో నేపాల్ పరాజయం పాలైనప్పటికీ ఆ జట్టు కెప్టెన్ రోహిత్ కుమార్ పాడెల్ మాత్రం ప్రపంచంలోనే అరుదైన ఘనత సాధించాడు. టీ 20 వరల్డ్ కప్ చరిత్రలో ఓ జట్టుకు నాయకత్వం వహించిన పిన్న వయస్కుడైన కెప్టెన్‌గా రోహిత్ పాడెల్ రికార్డుల కెక్కాడు. 21 ఏళ్ల 276 రోజుల వయస్సులో నేపాల్ జట్టుకు కెప్టెన్‌గా పాడెల్ వ్యవహరించడం విశేషం. అంతే కాకుండా టీ 20 ప్రపంచ కప్ టోర్నీలో ఆడిన అతి పిన్న వయస్కుడైన ప్లేయర్‌గా కూడా పాడెల్ నిలిచాడు. ఇప్పటి వరకూ ఈ రికార్డు 22 ఏళ్ల రషీద్ ఖాన్ పేరిట ఉండేది. తాజా మ్యాచ్‌తో రషీద్ ఖాన్ రికార్డును పాడెల్ బద్దలు కొట్టాడు. అలాగే కెప్టెన్లలో అతి పిన్న వయస్కుడిగా ప్రంపచ రికార్డు కెక్కిన పాడెలకు ముందు వరల్డ్ కప్ జాబితాలో ఈ రికార్డు జింబాబ్వే మాజీ కెప్టెన్ ప్రాస్పర్ ఉత్సయ్ పేరిట ఉండేది. 2007 టీ 20 ప్రపంచ కప్‌లో 21 ఏళ్ల 354 రోజుల వయస్సులో జింబాబ్వే జట్టుకు ప్రాస్పర్ ఉత్సేయ్ సారథ్యం వహించాడు. ప్రస్తుత టీ 20 వరల్డ్ కప్-2024 టోర్నీలో తాజాగా జరిగిన మ్యాచ్‌తో ఉత్సేయ్ ఆల్ టైమ్ రికార్డును పాడెల్ బ్రేక్ చేశాడు.

# వాణిజ్యం

## షాక్ నుంచి ఇన్వెస్టర్లకు రికవరీ..

**ముంబై, జూన్ 5:** సార్వత్రిక ఎన్నికల్లో అనూహ్య ఫలితాలు వెలువడడంతో భారీ నష్టాలు మూటగట్టుకున్న దేశీయ స్టాక్ మార్కెట్లు బుధవారం కోలుకోవడమే కాకుండా భారీ లాభాలను నమోదు చేశాయి. చరిత్రలోనే అతిపెద్ద నష్టంతో షాక్‌లోకి జారుకున్న ఇన్వెస్టర్లకు ఓ విధంగా కోలుకునే అవకాశం లభించింది. బిజెపికి సొంతంగా మెజారిటీ రాకపోయినా, మరోసారి ప్రభుత్వ ఏర్పాటుకు పెద్దగా ఇబ్బంది ఉండకపోవడంతో సూచీలు రాణించాయి. ఈ క్రమంలోనే సెన్సెక్స్ 2500 పాయింట్ల మేర లాభపడి, తిరిగి తన 74వేల మార్కును నిలబెట్టుకుంది. నిఫ్టీ 22,600 పాయింట్ల ఎగువన ముగిసింది. ముఖ్యంగా హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు, ఐసిఐసిఐ బ్యాంకు, రిలయన్స్ వంటి షేర్లు సూచీలకు అండగా నిలిచాయి. సెన్సెక్స్ ఉదయం 73,027.88 పాయింట్ల వద్ద లాభాల్లో ప్రారంభమైంది. కాసేపు ఒడుదుడుకులు ఎదుర్కొన్నప్పటికీ, తర్వాత లాభాల్లోనే కొనసాగింది. కేంద్రంలో మరోసారి అధికారం ఏర్పాటు దిశగా ఎన్డీయే అడుగులు వేస్తుండడంతో సూచీలు భారీ లాభాల్లోకి వెళ్లాయి. ఈ క్రమంలోనే సెన్సెక్స్ ఇంట్రాడేలో 74,534.82 వద్ద గరిష్టాన్ని తాకింది. చివరికి 2,303.19 పాయింట్ల లాభంతో 74,383.24 పాయింట్ల వద్ద ముగిసింది. నిఫ్టీ 778.50 పాయింట్ల లాభంతో 22,663 పాయింట్ల వద్ద నిలిచింది. డాలరుతో మారకంలో రూపాయి విలువ రూ.83.37గా ఉంది. ఇండస్ ఇండ్ బ్యాంకు, టాటాస్టీల్, మహీంద్రా అండ్ మహీంద్రా, బజాజ్ ఫైనాన్స్, కోటాక్ మహీంద్రా బ్యాంకు వంటి షేర్లు ముఖ్యంగా రాణించాయి. అంతర్జాతీయ విపణిలో బ్రెంట్ క్రూడాయిల్ బ్యారెల్ ధర 77.39 డాలర్లకు చేరగా, బంగారం 2350 డాలర్ల వద్ద ట్రేడవుతోంది.



## విమాన సంస్థలకు నష్టాలే: కాపా ఇండియా

**ముంబై, జూన్ 5:** విమానయాన కంపెనీలకు ఈ ఆర్థిక సంవత్సరంలో నష్టాలు తప్పవని కాపా ఇండియా (సెంటర్ ఫర్ ఏవియేషన్ పార్ట్ ఆఫ్ ది ఏవియేషన్) అంచనా వేసింది. విమాన ప్రయాణికుల రద్దీ పెరుగుతున్నప్పటికీ కంపెనీ ఖర్చులు అధిగమవుతుండడంతో 2024-25 ఆర్థిక సంవత్సరంలో సంస్థలు నష్టాలబాటపట్టే అవకాశం ఉన్నట్లు తెలిపింది. కాపా తెలిపిన వివరాల ప్రకారం 2024-25 ఆర్థిక సంవత్సరంలో దేశీయ ప్రయాణికుల రద్దీ 15.4 కోట్ల నుంచి 16.1కోట్లకు పెరుగుతుంది. ఇండియా నుంచి విదేశాలకు వెళ్లేవారి సంఖ్య 7.5 కోట్ల నుంచి 7.8 కోట్లకు పెరుగనుంది. విమాన కంపెనీల ఆదాయానికి మించి ఖర్చులు పెరిగి నష్టాలు అధికమవుతాయి. ఫలితంగా ఈ ఆర్థిక సంవత్సరంలో సంస్థలకు 400-600 మిలియన్ డాలర్ల నష్టాలు రావొచ్చు. ఈ యేడాది ఇప్పటి వరకు ఒక ప్రయాణికుడు కిలోమీటరు ప్రయాణించడానికి చెల్లించే సగటు మొత్తం దాదాపు ఒకశాతమేపెరిగింది. అయితే యేడాది పూర్తయ్యే నాటికి కంపెనీల ఖర్చులు మాత్రం 3.8శాతం పెరుగుతాయని అంచనా. 'ప్రపంచంలోనే భారత విమానయాన మార్కెట్



అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతోంది. దేశీయ ప్రయాణాలకు సంబంధించి ఇండిగో సంస్థ 60శాతం మార్కెట్ వాటాను కలిగి ఉంది. టాటా గ్రూప్ ఆధ్వర్యంలోని ఎయిరిండియా, విస్తారా కలిపి దాదాపు 30శాతం వాటాను కలిగి ఉన్నాయి. మిగతా వాటాను ఆకాశ ఎయిర్, స్పైస్‌జెట్ వంటి సంస్థలు చేజిక్కించుకున్నాయి' అని కాపాఇండియాతెలిపింది.

## అంబానీ, అదానీల సంపద ఆవిరి!

**ముంబై, జూన్ 5:** లోక్‌సభ ఎన్నికల ఫలితాల్లో బిజెపి అంచనాలు తారుమారయ్యాయి. ఫలితంగా దేశీయ స్టాక్ మార్కెట్లు భారీగా క్రాష్ అయ్యాయి. దీంతో భారత్‌కు చెందిన అదానీ ఎంటర్‌ప్రైజెస్ అధినేత గౌతమ్ అదానీ, రిలయన్స్ ఇండస్ట్రీస్ అధినేత ముఖేష్ అంబానీ నికర సంపద భారీగా తగ్గింది. దేశంలో లోక్‌సభ ఎన్నికల ఫలితాల ప్రభావం దేశీయ స్టాక్ మార్కెట్లపైతీవ్ర ప్రతికూల ప్రభావాన్ని చూపించాయి. లోక్‌సభ ఫలితాలకు ముందు విడుదలైన ఎగ్జిట్ పోల్స్ అనుగుణంగా బిజెపి ఆ స్థాయిలో సీట్లు రాణించకపోవడం, అనూహ్యంగా కాంగ్రెస్ పుంజుకోవడంతో స్టాక్ మార్కెట్లు క్రాష్ అయ్యాయి. దీంతో అంబానీ, అదానీ నికర సంపద క్షీణించింది. ముఖేష్ అంబానీ 8.99 బిలియన్ డాలర్ల సంపద క్షీణించింది. ప్రస్తుతం ముఖేష్ అంబానీ సంపద 106 బిలియన్ డాలర్లతో ప్రపంచంలోని అత్యంత సంపన్నుల జాబితాలో 11వ స్థానంలో ఉన్నారు. గౌతమ్ అదానీ నికర



విలువ ఒక్క రోజులో 24.9 బిలియన్ డాలర్లు పడిపోయింది. బ్లూమ్‌బెర్గ్ బిలియనీర్స్ ఇండెక్స్ ప్రకారం బుధవారం నాటికి ఆయన సంపద 97.5 బిలియన్ డాలర్లుగా ఉంది. గౌతమ్ అదానీ ప్రస్తుతం ప్రపంచ సంపన్నుల జాబితాలో 15వ స్థానంలో ఉన్నారు. ముఖేష్ అంబానీ తర్వాత భారత్‌లో రెండవ సంపన్న వ్యక్తిగా నిలిచారు.

## స్పెక్ట్రమ్ వేలం వాయిదా..కొత్త తేదీ ఖరారు

**న్యూఢిల్లీ, జూన్ 5:** స్పెక్ట్రమ్ వేలాన్ని జూన్25కు వాయిదా వేస్తున్నట్లు టెలికం విభాగం (డాట్) ప్రకటించింది. ముందుగా నిర్ణయించిన షెడ్యూల్ ప్రకారం ఈ వేలం జూన్ 6 (గురువారం)న నిర్వహించాల్సి ఉంది. వాయిదాకు గల కారణాలను మాత్రం డాట్ వెల్లడించలేదు. మొబైల్ ఫోన్ సేవల కోసం ఎనిమిది స్పెక్ట్రమ్ బ్యాండ్‌లను రూ.96,317 కోట్ల కనీస ధరతో వేలం వేసేందుకు ప్రభుత్వం సిద్ధమవుతోంది. 800-900-1800-2100-2300-2500-3300 మెగా హెర్ట్జ్, 26 గిగాహెర్ట్జ్ బ్యాండ్‌ల స్పెక్ట్రమ్‌ను వేలంలో విక్రయించనుంది. అందులో ఎలాగైనా గరిష్ట వాటాను సొంతం చేసుకోవాలని టాప్ కంపెనీలు ఇఎండి చెల్లించి, అధిక పాయింట్లు పొందేందుకు సిద్ధమవుతున్నాయి. ఈ ప్రక్రియ కోసం రిలయన్స్ జియో రూ.3వేల కోట్ల మొత్తాన్ని డిపాజిట్ చేయడం ద్వారా అత్యధిక రేడియో తరంగాలకు బిడ్ వేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేసింది. భారతీ ఎయిర్‌టెల్ రూ.1,050 కోట్లు, వొడాఫోన్ ఐడియా రూ.300 కోట్ల ఇఎండిని డిపాజిట్ చేశాయి. సెల్‌ఫోన్లు, రేడియోలు వంటి వైర్‌లెస్ సాధనాలకు సిగ్నల్లు కావాలి. వీటి మధ్య సమాచార మారినపడికి విద్యుదయస్కాంత తరంగాలు అవసరం. వీటినే రేడియో తరంగాలు అని కూడా అంటారు. ఇలంటి విద్యుదయస్కాంత తరంగాల శ్రేణినే స్పెక్ట్రమ్ అంటారు. ఒక సాధనం నుంచి ఇంకో సాధనానికి సమాచారం చేరవేతకు నిర్దిష్ట పౌనఃపున్యాలు ఉంటాయి. రేడియోకు వేరేగా, సెల్‌ఫోన్లకు వేర్వేరు ఫ్రీక్వెన్సీలను కేటాయించారు. ఫ్రీక్వెన్సీని బట్టి స్పెక్ట్రమ్‌ను వివిధ బ్యాండ్‌లుగా వర్గీకరించారు.




## దిగివస్తున్న పసిడి ధరలు..

**ముంబై, జూన్ 5:** వరుసగా మూడో రోజు భారీగా పసిడి ధరలు తగ్గడం భారతీయ కొనుగోలుదారులకు సంతోషాన్ని కలిగిస్తోంది. ఎన్నికల ఫలితాలకు తోడు పసిడి పరుగులకు బ్రేక్ పడడంతో ఆభరణాల కొనుగోలుకు అనేక మంది ఆసక్తి చూపుతున్నారు. 22 క్యారెట్ల 100 గ్రాముల పసిడి ధరలు క్రితం ముగింపుతో పోలిస్తే రూ.2వేలు భారీ తగ్గింపును నమోదు చేశాయి. ఈ క్రమంలో గ్రాము రేటు చెన్నైలో రూ.6,725, ముంబైలో రూ.6,660, ఢిల్లీలో రూ.6,675, కోల్‌కతాలో రూ.6,660, బెంగళూరులో రూ.6,660, కేరళలో రూ.6,660, వడోదరలో రూ.6,665, జైపూర్‌లో రూ.6,675, మంగళూరులో రూ.6,660, నాసిక్‌లో రూ.6,663, బళ్లారిలో రూ.6,660, గురుగావ్‌లో రూ.6,675, నోయిడాలో రూ.6,675గా కొనసాగుతున్నాయి. ఇదే క్రమంలో 24 క్యారెట్ల 100 గ్రాముల గోల్డ్ ధర ఏకంగా రూ.2,200 భారీ క్షీణతను నమోదు చేసింది. దీంతో చెన్నైలో గ్రాముకు రూ.7,336, ముంబైలో రూ.7,265, ఢిల్లీలో రూ.7,280, కోల్‌కతాలో రూ.7,265, బెంగళూరులో రూ.7,265, కేరళలో రూ.7,265, వడోదలో రూ.7,270, జైపూర్‌లో రూ.7,280, మంగళూరులో రూ.7,265, నాసిక్‌లో రూ.7,268, బళ్లారిలో రూ.7,265, గురుగావ్‌లో రూ.7,280, నోయిడాలో రూ.7,280గా ఉన్నాయి. అదేవిధంగా తెలుగు రాష్ట్రాల్లో విజయవాడ, విశాఖపట్నంలలో 22 క్యారెట్ల ఒక గ్రాము బంగారం ధర రూ.6,660గా ఉండగా, 24 క్యారెట్ల బంగారం ధర రూ.7,265గా ఉంది. తాజా వెండి ధరలను పరిశీలిస్తే, కేజీకి బుధవారం రూ.2,300 తగ్గి రూ.96,200 వద్ద కొనసాగింది.



## ఇక్సిగో ఐపిఒ

**న్యూఢిల్లీ, జూన్ 5:** ఇక్సిగో పూరిట ఆన్‌లైన్ ట్రావెల్ బుకింగ్ వేదికను నిర్వహిస్తున్న లీ ట్రావెన్యూస్ టెక్నాలజీ లిమిటెడ్ ఐపిఒ జూన్ 10న ప్రారంభమై 12న ముగియనుంది. దీని ధరల శ్రేణిని కంపెనీ రూ.88-93గా నిర్ణయించింది. గరిష్ట ధర వద్ద రూ.740 కోట్లు సమీకరించనుంది. గురుగావ్ కేంద్రంగా పనిచేస్తున్న ఇక్సిగో తాజా ఐపిఒలో రూ.120 కోట్లు విలువ చేసే కొత్త షేర్లను విక్రయిస్తోంది. మరో 6.66 కోట్ల షేర్లను ఆఫర్ ఫర్ సేల్ కింద అందుబాటులో ఉంచుతోంది. సమీకరించిన నిధుల నుంచి రూ.45 కోట్లు నిర్వహణ మూలధన అవసరాల కోసం కేటాయించనుంది. డేటా సైన్స్, క్లౌడ్, కృత్రిమ మేధ వంటి అత్యాధునిక సాంకేతికతలను సమకూర్చుకోవడానికి రూ.26 కోట్లు వాడుకోనుంది. మరికొన్ని నిధులను కొనుగోళ్లు, సాధారణ కార్పొరేట్ అవసరాలకు ఉపయోగించుకోనుంది. ఐపిఒలోఉంచిన షేర్లలో 75శాతం అర్హత గల సంస్థాగత కొనుగోలుదారులు, 15శాతం సంస్థాగతేతర ఇన్వెస్టర్లు, 10శాతం రిటైల్ ఇన్వెస్టర్ల కు కేటాయించారు. రిటైల్ ఇన్వెస్టర్లు కనీసం 161 షేర్లను కొనుగోలు చేయాల్సి ఉంటుంది. లీ ట్రావెన్యూస్ టెక్నాలజీని ఆలోక్ బాజ్‌పాయ్, రజనీశ్ కుమార్ 2007లో ఏర్పాటు చేశా రు. దేశంలో ప్రముఖ ఆన్‌లైన్ ట్రావెల్ అగ్రిగేటర్‌గా కొనసాగు తోంది. రైలు, బస్సు, విమానటిక్కెట్లు సహా హోటల్ బుకింగ్ లకు ఇన్సిగో ప్రధాన వేదికగాఉంది. కంపెనీఆదాయం 2023 మార్చితో ముగిసిన ఆర్థిక సంవత్సరంలో రూ.517 కోట్లుగా నమోదైంది. లాభం రూ.23.4 కోట్లుగా నివేదించింది.




Printed and Published by GireeshSanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *DamerlaSai Baba, *responsible for selection of news under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps.